RNI No. APTEL/2003/12253

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

Vol : 19 Issue No. 6(2) Monthly June 2022 ISSN No. : 2456-4702 Rs. : 15/-



కె.జి. సత్యమూర్తి (శివసాగర్)



మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

Vol. 19 - Issue. 6 (2) - June 2022 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-

EDITORIAL BOARD

Chief Editor

Dr. PITTA SANTHI

M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu), Ph.D.,

C/o. Dr. Busi Venkataswamy

Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
Associate Professor, Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., Ph.D.
HOD, Dept. of Telugu,
Hyderabad Central University, Hyderabad, Telangana.

ASSOCIATE EDITORS

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Associate Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
HOD, Dept. of Telugu
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Prof. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Narayanapuram.

15. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
Govt. Arts College, Rajahmundry.

16. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Potti Sriramulu University, Bommuru.

17. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

18. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

19. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

20. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

21. **Dr. M. Prasad,** M.A., M.A. (San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

22. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

LEGALADVISER

Dr. A. GURAVAIAH, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

DTP & PRINTING

TENALI PRAKASH, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

BHAVAVEENA
Vol. 19, Issue. 6(2), June 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

శివసాగర్

శివసాగర్ అసలు పేరు కంభం జ్ఞాన సత్యమూర్తి. నక్సలైట్ ఉద్యమకారుడు. ప్రముఖ దళిత విప్లవ రచయిత. అసలు పేరుతో కాకుండా కలం పేరుతో శివసాగర్ పేరుతో విప్లవ కవితలు రాసేవారు.

రెండు వందల ఏభై ఏళ్ళ క్రితం బస్తర్ అడవుల్లో శివసాగర్ పూర్వీకులు ఉండేవారని ఆత్మకథలో వివరించారు. బ్రిటీష్ ప్రభుత్వం అడవుల్లో వున్న ఆదివాసీలను సైతం విడవకుండా కఠిన నిబంధనలతో బంధించాలని చూశారు. నాటినుండి ప్రారంభమైంది సంఘర్షణలు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా మైదాన వాసీలు అడవి బిడ్డల్ని భూములకోసం హింసించేవాళ్ళు. అడవి సంపదను అడవి బిడ్డలు ఉపయోగించుకోనివ్వకుండా మైదాన ప్రాంత వాసులు దారి మళ్ళిస్తున్నారు. వందల ఏళ్ళ పరాయి పాలన మీద తిరుగుబాటు చేసేవాళ్ళ సాంప్రదాయ ఆయుధాలే. మైదానవాసికి రక్షణనిచ్చాయి. ఆ ఆయుధాలే భిర్సాముడా, రాంజీగోండు, కొమరంభీమ్‌లను తయారు చేసింది. అలా తరవబడిన ఒక కుటుంబమే అదే బస్తర్ కేంద్రంగా వేలాదిమందితో కలిసి ప్రజా ప్రత్యామ్నాయ పోరాటాలు చేస్తాయని అలా తరవబడిన మూడవ తరమే శివసాగర్ కుటుంబం వెంకటస్వామి, అచ్చమ్మ పూర్వీకులు. ఆ తరంలో మిషనరీల మూలంగా అక్షరాలు దిద్దుకున్న వాడే సుప్రసన్నరావు. సుప్రసన్నరావు మాజీ సైనిక ఉద్యోగిగా పనిచేసి తర్వాత ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడ్డారు. వీరికి ముగ్గురు సంతానం. అందులో మొదటివాడు కంభం జ్ఞానసత్యమూర్తి (శివసాగర్), మంజులభాయి, విలియం కేరీ.

కృష్ణా జిల్లా శంకరంపాడులో శివసాగర్ బాల్యం విద్యాభ్యాం ప్రారంభమైంది. గుంటూరు ఎ.సి కాలేజిలో, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదువుకున్నారు. విద్యార్థి దశలోనే అన్యాయాలను ఎదిరిస్తూ పోరాడుతూ ఉద్యమదారి పట్టారు. కవిగా, కళాకారుడిగా, ఒక కార్యకర్తగా, కవిగా నాయకుడిగా, సాయుధ పోరాట వ్యవహర్తగా పనిచేశారు. శివసాగర్ ఆదర్శాల కోసం తుపాకి పట్టుకోలేదు. అది ఒక చారిత్రక అవసరంగా భావించాడు. శివసాగర్, కొండపల్లి సీతారామయ్య వీరిరువురు మొదట సిపిఐ ఎం.ఎల్ సెంట్రల్ ఆర్గనైజింగ్ కమిటీ తర్వాత పీపుల్స్‌వార్ పార్టీ స్థాపించారు.

ఒకవైపు ఉద్యమాలు చేస్తూ మరొకవైపు కవిగా గెరిల్లా విప్లవ గీతాలు, జనం ఊపిరితో, పదివసంతాలు, ఉద్యమం, నెలబాలుడు, నెలవంక, జనఘోష, సాగరహోరు, అంబేడ్కర్ సూర్యుడు మొదలగు రచనలు చేశారు. వీరి రచనలపై అనేకమంది పరిశోధనలు చేసి పి.హెచ్‌డి పట్టా పొందారు. శివసాగర్ కవిత్వం అర్థం కావాలంటే ఆకాలంలో జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలు, గ్రేట్ డిబెట్, శాంటియాగో, అలెండీ, ఓల్గా ఘనీభవిచెను తూర్పు పవనం వీచెనోయ్ వంటి వాటి నేపథ్యం తెలిస్తే మాత్రమే అర్థమౌతాయని చేరా గారు వ్యాఖ్యానించారు.

ఎనిమిది దశాబ్దాల నిండైన జీవితం ఐదు దశాబ్దాల పరిపూర్ణ సాహిత్య జీవితం శివసాగర్ తన కుటుంబ జీవితాన్ని వదలి పూర్తిస్థాయిలో విప్లవ కార్యకర్తగా మారిపోయారు. తనకంటూ ఏ ఆస్థిని కూడా మిగుల్చుకోకుండా పోరాడిన నిరాడంబర స్వభావి. ఎనిమిది పదుల వయసులో కూడా ఉద్యమాల్లో పాల్గొంటూ 2012 సంవత్సరం ఏప్రిల్ 16న తుదిశ్వాస విడిచారు.

- సంపాదకవర్గం

Contents (విషయ సూచిక)

1.	తెలంగాణ ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యం	- కట్రావత్ స్వామి	5
2.	ఉత్తర తెలంగాణ కుల వృత్తి కథలు - స్త్రీ పాత్రల వైవిధ్యం	- కే. వసుధ	9
3.	కాలువ మల్లయ్య, బోయజంగయ్య నవలలు	- నందుల సుజన	15
4.	తెలుగు సాహిత్యాన్ని ప్రభావితం చేసిన ఆధునిక కవులు	- రెడ్డి సతీష్	20
5.	గురజాడ కవిత - నవ్యత	- బొమ్మిడి వేంకట కృష్ణమాచార్యులు	25
6.	ఆధునిక కవిత్వం - బహుజనుల వృత్తి జీవితం	- ఎం. మలెంకొండయ్య	29
7.	తెలంగాణ యక్షగానాల్లో కరుణరసము	- కె. సురేష్	34
8.	తెలుగు వచన కవిత్వంలో హాస్యం / వ్యంగ్యం	- కె. ఉషారాణి	39
9.	దుర్గమ్మ కూతురు కథ - పరిశీలన	- నరకబోయిన రాము	44
10.	శివసాగర్ కవిత్వం - అధిక్షేప ఆనవాళ్ళు	- డా॥. నేతల లలిత	48
11.	"తెలుగు సినీ సాహితీ విశారదుడు - దాశరథి"	- మురళీ బాసా & - సాయికృష్ణ రంగ	51
12.	శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాశాల - పాలెం సుబ్బయ్య సేవలు	- సుభ్యా	54
13.	The Architectural Designs of Mosques in Delhi Sultans.	- Dr. Surepalli Venkataratnam	57
14.	Digital Citizenship for 21st Century Children	- Ashutosh Prabhakar & - Dr. Ravindra Kumar	64
15.	In defense of the Rights of Animals and Birds....	- Siva Nagaiah Bolleddu & - Yash Raj	77
16.	Terrain analysis of Gutty fort	- Dr. Meesala Ramakrishna & - Dr. Bedavati Laishram	80
17.	History of our National Flag	- Dr. V. Kalaiyarasi	87
18.	Biriyani The Flavours of Flesh - A Polemics on Gender ..	- Durga K	88
19.	System of Tribal Marriage with Special Reference to ...	- J. Paul Titus & - Dr. A. Rajendran	97
20.	Drama in the Chapel : A Study with special reference to....	- Jaishree Shanker	106
21.	Analysing the status of women with regards to	- Jesintha Devaraj	116
22.	A Study on Coir and Production in the Economic...	- M. Madhesh - Dr. S. Parvathi	121
23.	Rama Bhakthi Rasa and Tyagaraja	- R. Nandhini & - Dr. V. Janaka Maya Devi	127
23.	History of Sri Kola Vil Raman Temple with Reference ...	- Dr. A. Karkuzhali - P. Ranjani	133
24.	Agricultural Land Acquisition and its impacts on the ...	- Rajesh Kumar Karna	143
25.	Telangana Jatara's : A Historical Study	- Dr. S. Ramesh	151
26.	Language Acquisition Through Reading	- B. Rohini	157
27.	Gender and Childhood : A Critical Study of Malayalam...	- Noorunnida. M	160

BHAVAVEENA
Vol. 19, Issue. 6(2), June 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలంగాణ ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యం

- కట్రావత్ స్వామి, పరిశోధక విద్యార్థి తెలుగు విభాగం.

భారతదేశంలో పోలిసై నిజాం రాజ్యంలో విద్యావ్యాప్తి, సాంస్కృతిక ప్రగతి, ఆర్థికాభివృద్ధి చాల తక్కువ. అయితే 19,20 శతాబ్దాలలో భారతదేశంలో ఆవిష్కృతమైన నూతన పరిణామాలు, సామాజిక, రాజకీయ చైతన్య వాయువులు నిజాం రాజ్యంలో కూడ కొంచెం కొంచెం వీచాయి. 1883లో నిజాం చాందా రైల్వేలైను వేయించాలని భావించగా దానివల్ల ఉపయోగం లేదని ఈ ప్రణాళిక అమలుకు ముందు విచారణ సంఘం ఏర్పాటు అవసరమని డా॥అఘోరనాథ్ చటోపాద్యాయ, ముల్లా అబ్దుల్ ఖయూం వంటి మేధావులు విజ్ఞప్తి చేశారు. నిరంకుశుడైన నిజాం ఈ వినతి తిరుగుబాటుగా భావించి వారిని ఉద్యోగాల నుంచి తొలగించాడు. ఈ మేధావుల విజ్ఞప్తిని ప్రప్రథమ ప్రజాభిప్రాయ ప్రకటనగా భావించవచ్చు.

1885లో భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన దాని కార్య కలాపాలు హైదరాబాద్ రికార్డు, ది హిందు, పయనీర్ వంటి జాతీయ పత్రికల్లో ప్రచురించడం, అవి నాజాంను రాజ్యపాలనను నిశితంగా విమర్శించడం ప్రజాభిప్రాయ ప్రాదుర్భానానికి తోడ్పాడ్డాయి. 1892లో హైదరాబాదు, ఆర్య సమాజశాఖ ఏర్పాటు, కొమర్రాజు లక్ష్మణరావు నిరంతర కృషి ఫలితంగా 1901లో హైదరాబాదులో ఏర్పడిన ప్రప్రథమ తెలుగు గ్రంథాలయం శ్రీ కృష్ణ దేవరాయ భాష నిలయం. విజ్ఞాన చంద్రికా మండలి వల్ల నిజాంపాలనలోని తెలుగువారికి, వారి భాష సంస్కృతుల పట్ల అవగాహన, అభిమానం, అభిరుచి, అలవడ్డాయి. నీలగిరి పత్రిక తెలుగు పత్రిక, సంఘ సంస్కరణకు రాజకీయ పరిజ్ఞానానికి కృషి కల్పాయి. 1918లో హైదరాబాదు కాంగ్రెస్ కమిటి ఏర్పాటులో రాజకీయాల చైతన్యం ఊపందుకుంది. 1921 నవంబరు 11,12 తేదీలలో నిజాం రాజ్య సాంఘిక సంస్కరణల సమావేశం హైదరాబాదులో జరిగింది. ఈ సమావేశాలలో తెలుగుభాషకు జరిగిన అవమాన ప్రతిఫలంగా 'ఆంధ్రజన సంఘం' ఏర్పాటైంది. 1922 ఫిబ్రవరి 14న ఈ సంఘం ప్రథమ సమావేశం కొండా వెంకట రంగారెడ్డి అధ్యక్షతన హైదరాబాదులో జరిగింది. ఆంధ్రజన సంఘం పేరును నిజాం రాజ్య ఆంధ్ర జన సంఘంగా మార్చారు. తెలంగాణా ప్రజల సర్వతోముఖ వికాసానికి ఈ సభ ఎన్నో చర్యలు చేపట్టింది.

1930 నాటికి ఆంధ్ర జనసంఘం తెలంగాణలో ఒక గొప్ప వ్యవస్థగా రూపొంది, మెదక్ జిల్లా జోగీపేట సమావేశంలో ఆంధ్రమహాసభగా పేరు మార్చుకుంది. ఆంధ్ర మహిళా సభ కూడ ఏర్పాటై 1942 వరకు రెండు సభలు ఒకేసారి జరిగే సంప్రదాయం కొనసాగింది. జాగీరు భూములతో రైతుల హక్కుల పరిరక్షణ, స్త్రీ విద్య, పరదారద్దు, ప్రాధమిక విద్యాకేంద్రాల ఏర్పాటు, తెలుగును బోధనా భాషగా చయడం, స్థానిక సంఘాలకు ఎన్నికలు, సహకార సంఘాల ఏర్పాటు, మొదలైన ఎన్నో సాంఘిక, సాంస్కృతిక ప్రగతీశీల కార్యక్రమాలను ఆంధ్ర మహాసభ నిర్వహించింది. 1944లో భువనగిరి సభల ద్వారా ఆంధ్ర మహాసభలో కమ్యునిస్టుల ప్రాబల్యం పెరిగింది. తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది ఏర్పడింది.

తెలంగాణ సాయుధ పోరాటం రైతుల తిరుగుబాటు, అనంతరం దీనిని కమ్యునిస్టులు ప్రోత్సహించారు. ఇది హైదరాబాదు రాష్ట్రంలో 1946 నుండి 1951 వరకు జరిగింది. మొదట నల్గొండలో మొదలైన ఈ పోరాటం అనతికాలంలోనే వరంగల్, బీదర్ జిల్లాలకు వ్యాపించింది. చిన్నకారు రైతులు, కూలీలు, స్థానిక భూస్వాములైన

జాగీర్దారులు, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా పోరాడారు. అనంతరం వారికి అండదండలు అందిస్తున్న నిజాం ఉస్మాన్ అలీఖాన్‌ను ఎదిరించారు. ఈ పోరాట ముఖ్య లక్షణం ఫ్యూడల్ భూస్వామ్య దోపిడి, దిట్టి (బిగార్) విధానం, నిర్భంద చాకిరీ, అక్రమ నిర్భంద వసూళ్ళు, నిర్భంద దాన్య సేకరణ రద్దు, తద్వారా రుణ విముక్తి సాగుచేసుకుఏందుకు భూమి. ఈ పోరాటంలో ప్రభాకర రావు, దొడ్డి కొమురయ్య, కొమరం భీం, పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, చాకలి ఐల్లమ్మ, చంద్ర రాజేశ్వరరావు, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలా బాయి వంటివారు, నాయకత్వం వహించి నడిపించి ఉద్యమ తీవ్ర రక్తపాతం దాల్చటంతో భారత ప్రభుత్వం సైన్యాన్ని పంపి అణచివేసింది. 1951 అక్టోబర్‌లో సాయుధ పోరాట విరమణ ప్రకటన జరిగింది.

1921లో ఆంధ్ర జనసంఘం ఏర్పాటయింది. క్రమంగా తెలంగాణ అంతటా విస్తరించింది. ఈ సంస్థ మొదట సాంస్కృతిక కార్యక్రమాలకే పరిమితమయింది. 1930లో జరిగిన ప్రథమాంధ్ర మహాసభలో వెట్టిచాకిరిని నిర్మూలించాలని, రైతులకు కొన్ని సౌకర్యాలను కల్పించాలని తీర్మానించింది. 1937 నుండి ఆంధ్రమహాసభ కార్య కలాపాలు రాజకీయ స్వభావాన్ని పొందుతూ వచ్చాయి. 1940 నాటికే కమ్యూనిస్టులు గ్రామాల్లో రాజకీయ ఆందోళనలు ప్రారంభించారు. నిజాంకు వ్యతిరేకంగా, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తున్నారు. 1944 నాటికే దేశ్‌ముఖ్‌లకు, జాగీర్దారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా బలమైన రైతు ఉద్యమాన్ని నిర్మించారు. 1944 నాటికే భూమి సమస్య స్పష్టంగా రైతు ఉద్యమంగా ముందుకు వచ్చింది.

ప్రజల్లో మతతత్వం రెచ్చగొట్టి ఈ పోరాటాన్ని నీరు గార్చాలన్న తలంపుతో ఖాసింరజ్వీ నాయకత్వాన నైజాం గూండాలైన రజాకార్లు గ్రామాలపై దాడులకు దిగారు. గ్రామాలను లూఠీలు చేయడం, స్త్రీలను హింసించడం లాంటి అనేక అకృత్యాలకు రజాకార్లు పాల్పడ్డారు. సాయుధ రాజాకార్లను, పోలీసులను, మిలటరీని ఎదుర్కోవడానికి ప్రజలు నాటుతుపాకులు కత్తులు బల్లాలు చేపట్టాల్సి వచ్చింది. గ్రామీణ ప్రజలంతా ఉప్పెనలా లేచారు. భూస్వాముల పెత్తనం అంతరించింది. మూడువేల గ్రామాల్లో గ్రామరాజ్యాలు ఏర్పడ్డాయి. లక్షల ఎకరాల భూమిని ప్రజలు పంచుకున్నారు. ఈ దశలో భారతయూనియన్ సైన్యాలు తెలంగాణలో ప్రవేశించాయి. నిజాం నవాబు లొంగిపోయాడు. సంస్థానం యూనియన్ మిలటరీకి స్వాధీనమయింది. యూనియన్ మిలటరీ మద్ధతుతో జీమందార్లు, జాగీర్దార్లు, భూస్వాములు తిరిగి గ్రామాలకు వచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంస్థానాన్ని విముక్తం చేసింది గనుక పోరాటాన్ని నిలిపివేయాలని, ప్రజలను లొంగదీసుకునే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ పోరాటాన్ని 1951 అక్టోబర్‌లో కమ్యూనిస్టు పార్టీ విరమింపజేసింది.

తెలంగాణ పోరాటం 1946లో సాయుధ పోరాటంగా మారింది. తరువాత గెరిల్లా పోరాటంగా అభివృద్ధి చెందింది. 1946లో దొడ్డికొమురయ్య మరణం వరకు పోరాటాన్ని తొలిదశగానూ, 1946 కొమురయ్య మరణంతో మొదలై యూనియన్ సైన్యాల ప్రవేశం వరకు గల పోరాటాన్ని రెండవ దశగాను, యూనియన్ సైన్యాల ప్రవేశం నుంచి పోరాట విరమణ వరకు జరిగిన పోరాటాన్ని మూడవదశగా పరిగణించవచ్చు. వాటిని క్రమంగా పోరాట పూర్వకాలపు కథలు, పోరాట కాలపు కథలు, పోరాట విరమణ కథలుగా పేర్కొనవచ్చు.

1946 నుండి 1951 వరకు భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటుగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం భారతదేశ చరిత్రలో అపూర్వమైన, మహోజ్జ్వలమైన ప్రజాపోరాటం. సువిశాల భూభాగంలో, వందలమైళ్ళ పరిధిలో వేలగ్రామాల్లో లక్షలాది మంది ఈ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ దీర్ఘకాల పోరాటం అవిశ్రాంతంగా సాగింది. ఆ పోరాట కాలంలో ప్రజలు అనేక విజయాలను

చవిచూశారు. భూస్వాములను గ్రామాలనుంచి తరిమి కొట్టారు. మూడువేల గ్రామాల్లో గ్రామరాజ్యాలు స్థాపించుకుని, పదిలక్షల ఎకరాల భూమిని పంచుకున్నారు. రైతుకూలీలు ఏకమై భూస్వాములకు, నైజాం పోలీసులకు, రజాకార్లకు, యూనియన్ మిలిటరీకి వ్యతిరేకంగా సాయుధులై పోరాడారు. ఈ పోరాటం వివరాల్లోకి వెళ్ళేముందు పోరాటానికి ముందున్న పరిస్థితులను, పోరాటానికి దారితీసిన సంఘటనలను, తెలంగాణ ప్రజల చైతన్యక్రమాన్ని పరిశీలిద్దాం.

అప్పట్లో నిజాంరాజు బ్రిటీష్ సామ్రాజ్యవాదుల తొత్తుగా నిరంకుశంగా పరిపాలిస్తుండే వాడు. ఆయన క్రింద జాగిర్దారులు, దేశ్‌ముఖ్‌లు, దేశ్‌పాండేలు, పటేల్-పట్వారీలు మొదలైన వారు భూస్వాములుగా వుండేవారు. వారిలో కొందరి వద్ద లక్షల ఎకరాలు, మరికొందరి వద్ద వేల ఎకరాల భూమి వుండేది. దొరల వ్యవసాయం చేయించడానికి సేరిదారులుండే వారు. పాలేర్లు, చౌకకూలీలు, నామమాత్రపు జీతగాళ్ళు, వెట్టివాళ్ళతో సేరిదారులు దౌర్జన్యంగా పనిచేయించే వాళ్ళు. బలప్రయోగం, దౌర్జన్యం, చేయగలవాళ్ళనే భూస్వాములు సేరిదార్లుగా నియమించుకునేవారు. ప్రజలను అదుపులో ఉంచుకోవడానికి దొరలు కిరాయి గుండాలను పోషించేవారు. దొరలకు మద్దతుగా నిలిచి స్థానికాధికారులు కూడా ప్రజలను పీడించేవారు. గ్రామీణ దారిద్ర్యాన్ని అనుభవించేవారిలో ఎక్కువభాగం పేద రైతులే. పేద రైతుల భూమికి తగిన నీటి వనరులు వుండేవి కావు. ఒకప్పుడు పశువులు కూడా వుండేవికావు. విత్తనాలు, ఎరువులు దొరికేవికావు. వేసిన పంట చేతికి వచ్చేంతవరకు నమ్మకముండేది కాదు. ఇంకోవైపు పటేల్ పట్వారీలు, ప్రభుత్వాధికారులు విచ్చలవిడిగా వ్యవహరిస్తూ రైతులనుంచి శిస్తులు వసూలు చేసేవారు. లెవీ ధాన్యం బాకీ తీర్చలేక భూమిని పోగొట్టుకున్నరైతులు కూలీలుగా మారడమో, వలసపోవడమో చేసెడివారు.

తెలంగాణలోని హైదరాబాద్ సంస్థానంలో నిజాం ప్రభువు దయాదాక్షిణ్యాలతో వతన్లు సంపాదించుకొని, తరతరాల ఫ్యూడల్ దోపిడిని వారసత్వంగా ఒంట బట్టించుకొని, అడ్డూ అదుపులేకుండా భూస్వాములు వ్యవహరించారు. ఈ కాలంలో ప్రజలధన, మాన, ప్రాణాల్ని హరిస్తూ భూముల్ని, తరతరాలకు తరగని ఆస్తులను కూడగట్టుకున్నారు. ఖాసీం రజ్వీలాంటి రజాకార్లకు అండగా నిలుస్తూ పబ్బం గడుపుకున్నారు. దొరలుగా, దేశ్‌ముఖ్‌లుగా, జమీందార్లుగా చెలామణి అవుతూ, పటేల్, పట్వారీ వంటి గ్రామాధికార్లపై ఆధిపత్యం చెలాయిస్తూ అన్ని అధికారాలతో సామాన్య ప్రజానీకాన్ని తమ చెప్పుచేతల్లో పెట్టుకున్నారు. వెట్టి పనివాళ్ళు, దాసదాసీలు, సేరిదార్లు సకల సపర్యలు చేస్తుంటే రాజభోగాలు అనుభవించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో వీరి అధికారానికి కొంతవరకు గండిపడ్డప్పటికీ స్వాతంత్ర్యానంతరం గ్రామాల్లో ప్రజాస్వామికంగా ఉన్నత పదవులు చేపట్టారు. వీరి దౌష్ట్యం, ఆరాచకం, దోపిడి మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్న తరుణంలో గ్రామాల్లో విస్తరించిన నక్సలైట్ విప్లవోద్యమాలు భూస్వామ్య వ్యవస్థని కూకటి వ్రేళ్ళతో పెకలించి వేశాయి. దీంతో సామాన్య ప్రజానీకం గ్రామాల్లో ఊపిరి పీల్చుకుంది.

1964లో ప్రారంభమై 1967లో నక్సలైటు ఉద్యమంలో ప్రాచుర్యం పొందిన మార్క్సిస్టు, లెనినిస్టు, మావోలతో పని చేసే ఉద్యమాలు దేశ వ్యాప్తంగా పెల్లుబికాయి. నక్సలైటు ఉద్యమానికి నాయకుడైన చారు మజుందార్ 1975 నాటికి భారతదేశంలో సాయుధ పోరాటం ద్వారా విప్లవ ప్రభుత్వం ఏర్పడుతుందని భావించాడు. బీహార్‌లో భీర్‌భూమ్, ఆంధ్రప్రదేశ్‌లో మొదలైన ప్రాంతాల్లో 1975 నాటికి భారతదేశం సాయుధ పోరాటంలో విముక్తమై విప్లవ ప్రభుత్వం ఏర్పడుతుందో భావించిన పోరాటాలు. 1969, 70లో కొండపల్లి సీతారామయ్య, సత్యమూర్తివంటి నాయకులు, నక్సల్‌బరి శ్రీకాకుల పోరాటాల నుండి గుణపాఠాలు తీసుకున్నారు.

1975 నాటికి దేశంలో విప్లవ ప్రభుత్వం ఏర్పడదు అని, విప్లవ ప్రభుత్వం ఏర్పడటానికి దీర్ఘకాలిక సాయుధ పోరాటం అవసరమని భావించారు. కనుక విస్తృతంగా ప్రజాశ్రేణుల్లో చేరి ఉద్యమాలు నిర్వహించాలనీ, తద్వారా చైతన్యం పెంచాలని కార్యకర్తలను ఎదిరించాలని భావించారు. దాంతో దీర్ఘకాలికంగా ఉద్యమాలను నిర్వహించాలని ప్రజాసమస్యలను తీసుకొని ఉద్యమాలు చేస్తూ ప్రజాసంఘాలను ఏర్పరచాలని ఒక నిర్ణయానికి వచ్చారు. అది కొంతమేరకు ఆచరణలోకి రాకముందే ఎమర్జన్సీ విధించబడింది. పలువురు అరెస్టు అయ్యారు. ఎమర్జెన్సీ తర్వాత విద్యార్థుల ఆశలతో ప్రజల్లోకి చొచ్చుకుపోయే కార్యక్రమాలు తీసుకున్నారు.

దీర్ఘకాలిక సాయుధ, గెరిల్లా పోరాటాలకు ప్రభుత్వ బలగాలు బలహీనంగా ఉండే గ్రామీణ లోతట్టు అటవీ ప్రాంతాన్ని వ్యూహాత్మకంగా ఉద్యమ ప్రాంతాలగా అభివృద్ధి చేయాలని భావించారు. తెలంగాణ సాయుధ పోరాటం జరిగిన ప్రాంతాల్లో ప్రజలు కదలడానికి వెనుకంజ వేశారు. కొత్త ప్రాంతాల్లో కార్యక్రమాలు ప్రారంభించారు. అలా కరీంనగర్, ఆదిలాబాదు, నిజామాబాదు జిల్లాల్లో, కొత్త ప్రాంతాల్లో ప్రజలను ఆ సమస్యలపై కదిలించారు.

'జగిత్యాల జైత్రయాత్ర' పేరులో ఈ కదలిక సుప్రసిద్ధమైనది. కరీంనగర్, ఆదిలాబాద్ రైతాంగ పోరాటాలు అనే ప్రాచుర్యంలోకి వచ్చాయి. అదే క్రమంలో దండకారణ్యం గెరిల్లా జోమ్ అనే విస్తృత ప్రాంత అవగాహన ముందుకు వచ్చింది. ఇలా 1977 నుండి ఉత్తర తెలంగాణ ప్రాంతంలో మొదలైన ప్రజల పోరాటాలు నక్సలైట్, మావోయిస్టు పోరాటాలుగా ప్రసిద్ధి చెందాయి. ఆ క్రమంలో ప్రజల్లోకి చొచ్చుకుపోయిన విప్లవ కార్యకర్తలు అనేక ప్రజాసమస్యలను పట్టించుకున్నారు.

ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకించిన వారు కొంతకాలం వేచి చూశారు. నాలుగు ఐదేళ్ళకే ఆంధ్రప్రాంత పెత్తనం అన్ని రంగాల్లో విస్తరించింది. తెలంగాణ ఉద్యోగాలను ఆంధ్రప్రాంతం వారు ఆక్రమించడం పెరిగింది. తెలుగుమీడియం చదువులు ప్రారంభమై తెలంగాణలో విద్యాభివృద్ధి జరిగి విద్యార్థులు యువకులుగా ఉద్యోగాల కోసం ఎదురుచూసే సరికి నిరుద్యోగం ఎదురైంది. 1959లో ఏర్పడ్డ జిల్లా పరిషత్‌లు గ్రామగ్రామాన స్కూళ్ళను ఏర్పాటు చేశాయి. 1959 నుండి 1964 వరకు గ్రామీణ ప్రాంతాలలో ఉపాధ్యాయ ఉద్యోగాలు లభించాయి. 1965 నుంచి తిరిగి నిరుద్యోగ సమస్య పెరగడం ప్రారంభించింది. మరొకవైపు ప్రభుత్వ అన్ని శాఖలలో సెక్రటేరియట్‌లో, డైరెక్టరేట్లల్లో నూటికి డెబ్భైశాతం ఆంధ్రఆంతీయులు నిండిపోయారు. వారు అనేక విధాలుగా తమ బంధుమిత్రులను అనేక రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి తెలంగాణలోకి వలసలను విస్తరించారు.

ఇలా సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, అణచివేత, దోపిడీ చూసి తెలంగాణ ప్రజల హృదయం ఆకలి కడుపులో రగిలిపోయింది. రాష్ట్రం ఏర్పడిన పన్నెండేళ్ళకే తిరిగి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఉద్యమించారు. ముందే చెప్పినట్లుగా 1968-71 దాకా ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగింది. ప్రజలలో చైతన్యాన్ని పెంచింది. దీనిలో రాజకీయ నాయకులు ప్రవేశించి తమకు అనుకూలంగా ఓట్లుగా మార్చుకొని ఎన్ని కయ్యారు. 1971లో కాసు బ్రహ్మానందరెడ్డిని తొలగించి పి.వి.నరసింహారావుగారిని ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ ఎన్నుకొంది. శ్రీకాకుళంలో జరిగిన నక్సలైటు ఉద్యమం ముందుకు తెచ్చిన భూమి పంపిణి ఎంతోకొంత పరిష్కరించాలని పి.వి.నరసింహారావు భూస్వామి అయినప్పటికి భూసంస్కరణలను ప్రవేశ పెట్టాడు. ఆంధ్రప్రాంత భూస్వాములు దీనిని వ్యతిరేకించారు. ఈ వ్యతిరేకతను 'జైఆంధ్ర' ఉద్యమ రూపంలో ముందుకు తెచ్చారు. దాంతో ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పరిపాలన విధించబడింది. గవర్నరు సలహాదారుగా వున్న హెచ్.సి.సరీన్ కాలంలో 1973లో ఐదు లక్షల ఉద్యోగాల కల్పన పథకం ముందుకు తెచ్చారు. అలా ఎంతోమందికి ఉద్యోగాలు దొరికాయి. ★

BHAVAVEENA
Vol. 19, Issue. 6(2), June 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఉత్తర తెలంగాణ కుల వృత్తి కథలు - స్త్రీ పాత్రల వైవిధ్యం

- కే. కవిత, యస్.ఎ. తెలుగు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ఎర్రాపహాడ్, కామారెడ్డి.

ఇతివృత్తమందలి పాత్రలలో రచయిత తాను సృష్టించ బోయే పాత్రలకు ఆకృతిని, నిర్మాణాన్ని ఇచ్చే విధానాన్ని 'పాత్ర' అంటారు. దీన్నే పాత్ర సృష్టి, పాత్ర పోషణ అంటారు. రచయిత భావాలను, రచనా శిల్పాన్ని తెలుసు కోవడానికి రచయిత చిత్రించిన పాత్రలను పరిశీలించ వలసి వుంది. రచనలో 'కథా గమనమందలి వివిధ సన్నివేశములలో ఆయా పాత్రముల మనఃప్రవృత్తులలో గలుగు క్రమోన్మీలమును పూర్వాపర సందర్భముగా ప్రవచించి నిరూపించుట పాత్ర పోషణ'. అని పేర్కొన్నారు. 'రచయిత కథల్లో విశేషాంశాన్ని పాత్రల ద్వారా వ్యక్తం చేయిస్తాడు. పాత్రలను కథకు అనుగుణంగా మల చటంలో రచయిత ప్రతిభ వ్యక్తమవుతుంది. పాత్రలను కథలో ప్రవేశ పెట్టే క్రమంలో రచయిత రెండు రకాలయిన విధానాలు అవలంభిస్తాడు. ఒకటి ప్రత్యక్షంగా కథకుడే కథ చెప్పుకుంటూ ఒక్కో పాత్రని ప్రవేశ పెట్టటం. రెండోది పరోక్షంగా సంఘటనలకనుగుణంగా ఒక్కో పాత్ర ప్రవేశించటం. అనేది సాధారణంగా కథా రచయితలు చేసేది.

పాత్ర చిత్రణ అంటే 'ఒక పాత్ర యొక్క జీవితంలో ఒక హఠాత్పరివర్తనమును సంక్షిప్తంగాను, నాటకీయం గాను చక్కగా చెప్పడం'. అని జేమ్స్‌విన్ అభిప్రాయం. James W.Linn: Lectures on the short story.

ఒక రచనలో తన స్వాభావిక లక్షణాలను మాటల్లో గాని చేతల్లోగాని వ్యక్తం చేసే వ్యక్తిని పాత్ర అంటాం. ఒక్కొక్క పాత్ర కథ మొదటి నుండి నిష్క్రమించేదాక స్వభావంలోగాని, దృక్పథంలోగానీ ఏ విధమైన మార్పు లేకుండా స్థిరంగా ఉండవచ్చు లేదా వికాసక్రమంలోగానీ, తీవ్ర సంక్షోభ ఫలితంగా గాని హఠాత్పరిణామం చెంద వచ్చు. కథను నడిపించేది, కథా వస్తువును భరించేది, కథాంశాన్ని సూచించేది పాత్రలే. 'కథలో సంఘర్షణతో సంబంధంలేని సంఘటన ఉండదు. అలాగే సంఘటనతో సంబంధం లేని పాత్ర ఉండదు. కాబట్టి సంఘర్షణ, సంఘటన, పాత్ర ఒక అవిభాజ్యమైన త్రయం. ఈ మూడు ఒకదాన్నొకటి ప్రభావితం చేసుకుంటూ కథను ముందుకు నడుపుతాయి.

రచయిత తన ఉద్దేశ్యాలను తన పాత్రల ద్వారా ఇతర విధానాలను చిత్రించాలి. కాని తనంతట తాను రంగస్థలంమీదికి వచ్చి సుదీర్ఘమైన ఉపన్యాసాలద్వారా వాటిని వెలిబుచ్చకూడదని రాను రాను రచయిత గుర్తిస్తున్నారు. ఇతివృత్తంలోని సంఘటనమీద వ్యక్తిత్వం ప్రస్ఫుటమవుతుంది. ప్రతి రచయిత సమాజంలోని ఒక వ్యక్తి, కనుక ఆ వ్యక్తి మనోదృక్పథాలపై సమాజ ప్రభావం తప్పనిసరిగా ఉంటుంది. అయితే "సమాజాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవాలంటే రచయిత కాలంతోపాటు నడవ గలిగి వుండాలి. అప్పుడే రచన పాత విలువల నుంచి విముక్తమై కొత్తగా వికసించగలుగుతుంది. కాలం ఒడిలో పుట్టి పెరిగి భావనలనూ, ఆలోచనలనూ రచయిత ఎంతవరకూ తనవిగా చేసుకున్నాడనే దానిమీద కూడా రచయితగా అతని విజయం ఆధారపడి వుంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని బహుజన కథలు వచ్చాయి వస్తున్నాయి.

నర్సవ్వ - (నేరెళ్ళ శ్రీనివాస్‌గౌడ్ -'పేదోళ్ళ బతుకులు) :

'పేదోళ్ళ బతుకులు' కథలో నర్సవ్వ పాత్ర స్త్రీ అబల కాదు సబల అని నిరూపిస్తుంది. నర్సవ్వ బతుకు జీవన కోసం బీడీలు చెయ్యడం నేర్చుకొని సొంతంగా బీడీలు చేస్తుంది. నాలుగేండ్లయినంత నర్సవ్వకు పి.యఫ్.కట్ చేసాడు టేకదారు. ఆమె బీడి కార్మికురాలని ఐడెంటిటీ

కార్డు అపాయింటుమెంటు లేటరు ఇస్తాడు. బుచ్చన్న నర్సవ్వలు పద్నాలుగేండ్లు రక్తం కలికలికాంగ కట్టపడితే రెండు గుంటల భూమి కొన్నారు. మరో పద్నాలుగేండ్లు కట్టపడ్డ ఇల్లు కట్టుకోవడానికి ఖర్చు అయ్యే రూపాయాలు జమకావని ఒకగుడిసె వేసుకుంటే సరిపోతుందని అనుకుంటుండగా కేంద్ర ప్రభుత్వం ఒక సంవత్సరం నుండి పి.యఫ్. ఉన్న బీడి కార్మికులకు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం నలుభయి వేల రూపాయాలు పూర్తి సబ్సిడీతో ఆర్థిక సహయం చేస్తుంది ప్రకటన వెలువడింది.

అందుకు బీడికార్మికులు ముందుగా ఐదువేల రూపాయలు డి.డి. తీసి హౌసింగ్ బోర్డు ఆఫీలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అప్పటి నుండి బుచ్చన్న నర్సవ్వలు ఐదువేలు అప్పుకోసం పక్కపోంటి ఊర్లల్ల తెలిసినోల్లను అడిగిండ్రు. సూటాల మార్గాన అడిగిండ్రు ఎక్కడ అప్పు దొరకుత లేదు. ఇల్లు గట్టుకునే భాగ్యం లేదని సాలిచ్చు కుండ్రు ధరఖాస్తు పెట్టుకొన్నోల్లాందరికి ఇండ్లు మంజూరైనాయి ఎంత మోసం, ఎంత మోసం మనలాంటి పేదోళ్ళను ప్రభుత్వం మోసం జేత్తుంది'' అన్నది నర్సవ్వ. నర్సవ్వ కిరాయికి ఉన్నఇంట్లో నర్సవ్వతో పాటు మరో ఐదారుగురు కూచొని బీడీలు జిత్తుండు. ''ఇండ్లు మంజూరు చేసేటప్పుడు నూడద్ద ఎవలకు ఇండ్లు న్నాయో లేవోనని'' అన్నది బుచ్చమ్మ. గాసామ్మవ్వకు ఇల్లు లేదా... గా లచ్చుంబాయికి ఇల్లు లేదా... వాల్లకు ఇండ్లు లేనట్టుగా ఈ వాల్ల ఆడబిడ్డకు ఇల్లు లేదు.. పట్వారి ఎట్ల రాసిచ్చిండు ''కుక్కకు బొక్కేత్తే కోరుక్కుంట ఉంటుంది. వాల్లడి వాల్లకు ముట్ట జెప్తుయిపోయే అన్నది బుచ్చమ్మ.

''మన చేతిలో చిల్లిగవ్వ లేకపాయె మనమే కాదు చాలామంది పైసలు లేక డి.డి. తీయలేదు'' అన్నది రామేశ్వరి. ''మనచేతిలో పైసల్లేవు నిజమే...కాని అంత మన చేతిలోనే ఉంది. మనం ఓటే సెనాం. గెలిపించినాం మనకనుకూలంగానే పథకాలే... మనకను కూలంగా రాకుంటే పోరాటం చెయ్యాలే..'' ''చేతులు ఆడించు కుంటు లగంచి అన్నది నర్సవ్వ. పోరాట మంటే...? అడిగింది రాజేశ్వరి.పోరాటమంటే ఎమ్మేల్యే మీదికి, పాపీల మీదికి మంత్రుల మీదికి, అధికారుల మీదికి కోట్లాట జేయ్యాలే. లొల్లి లొల్లి జెయ్యాలె. మనకోసమే ప్రవేశ పెట్టిన ఆ పథకం మనకు రాకుండా మన పేరు చెప్పి ఉన్నాల్లే ఎత్తుకపోతే దొంగలు దొంగలు ఊర్లు వందు కున్నట్లు కాదా....? మనం మనం సప్పుడు జేక ఊకుంటే మనం ఎప్పటి గిట్టునే ఉఏటం. వాళ్ళు మంత్రం కోట్లకు పడగలెత్తుతారు. ఆవేశంగా అన్నది నర్సవ్వ. ఈ విధంగా పేదోళ్ళ బతుకులు అనే కథలో నర్సవ్వ పాత్ర స్త్రీ యొక్క ధైర్యాన్ని ప్రతిబించిస్తుంది.

లచ్చి - (గూడూరి సీతారాం-లచ్చి) :

లచ్చి. సంచార తెగకు చెందిన బిచ్చగాళ్ల (పిచ్చు కుంట్లు) బతుకుదెరువును గూర్చి సమూలంగా పరిశీలించి అక్షరచిత్రంగా నిర్మించారు గూడూరి సీతారాం. చాపలు అల్లుకుంటూ, బిచ్చమెత్తుకుని బతికే బిచ్చగాళ్ల గురించి వారి జీవన చిత్రణను చిత్రించిన కథ లచ్చి. జీవితంలో అకస్మాత్తుగా కలిగిన ఆర్థిక ఎదుగుదల సామాజికంగా ఎదిగేందుకు ఉపకరించకపోగా, ఏ విధంగా నష్టపరిచిందో ఇందులో చూస్తారు. అందరిలాగానే పట్నం జీవితం కోసం వెంపర్లాడి పరిగెత్తి, పరిగెత్తి జీవితం కోసం వెంపర్లాడి పరిగెత్తి, పరిగెత్తి అపార్థాలకు, అనుమానాలకు లోనై చతికిలపడి చివరికి అలసట చెంది పూర్వ జీవితాల్ని మళ్లీ గెలుచుకున్న క్రమంలో జరిగిన పరిణామాలు, పరిస్థితులు సామాన్యుని జీవితంలో మార్పులు ఎందుకు అనుకూల స్థితిని కలిగించలేక పోతాయో 'లచ్చి' కథ అందుకు మంచి తార్కాణం.

ఇంకా 'అందని ఆకాశం', 'అబ్బాయి అమ్మాయి', 'దెబ్బతిన్న అహంభావం', ఏర్రపువ్వు', 'బస్సచ్చింది', 'పిచ్చోడు' వంటి ఎనభైకి పైగా కథల్ని రాశారు గూడూరి. గూడూరి కథలన్నిటిలో పాత్రోచిత మాండలిక సంభాషణలతో జీవకళ ఉట్టిపడుతుంది. ఈ కులవృత్తి కథలు ఆ తర్వాత గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన యువ

రచయితలకు మాండలిక కథా నిర్మాణానికి ఒక దిక్సూచిగా పనిచేశాయి. కథా సాహిత్యంలోకి నిజాయితీగా, నిస్సంకోచంగా గ్రామీణ పేదల జీవితాలను, వాళ్ల వృత్తా లను ప్రవేశ పెట్టేందుకు గూడూరి కథలు తోడ్పడ్డాయి. గూడూరి వాడిన మాండలికం ఆ తర్వాతి తరం రచయిత లకు, పాఠకులకు కూడా ప్రీతిపాత్రంగా మారిందని చెప్పవచ్చు. పాత్ర యొక్క సామాజిక స్థాయిని మరువ కుండా సంభాషణలు రాసిన గూడూరి తన రచనల్లో జాతీయాలు పలుకుబళ్లను విరివిగా ఉయోగిస్తారు. కథ నిడివిని పెంచే వర్ణనలకు ఎక్కడా స్థానం కల్పించని ఆయన వస్తువు పట్ల తీసుకున్న శ్రద్ధ పాఠకుణ్ని తనవైపుకు మరలిస్తుంది.

జీవితంలోని అనుభవాల్ని, అనుభూతుల్ని చేదు జ్ఞాపకాల్ని నేపథ్యంగా చేసుకుని తనకున్న సజీవభాషా సంపత్తితో చక్కని, చిక్కని ప్రయోగాలతో పల్లె జీవనాన్ని చిత్రించారు గూడూరి. తెలంగాణా మాండలికానికి సాహిత్య గౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని సీతారాం కలిగించారు. అంతేగాక అప్పటి సామాజిక పరిణామక్రమాన్ని అధ్యయనం చేయడానికి గూడూరి సీతారాం కథలు వాహకాలుగా నిలుస్తాయి.

సాకలి ఆశాలు- (పెద్దింటి అశోక్ కుమార్ -ఇసం మింగిన మనిషి) :

ఇసం మింగిన మనిషి కథలో.. సాకలి ఆశాలుకు, గౌడులకు మధ్య పెనవేసుకున్న బంధంలో వారి స్వార్థ మున్నది. వారు ఆశాలును తన స్వప్రయోజనాలకై విని యోగించుకున్నారు. బక్క పల్చని ఆశాలు కల్లు రుచి చూసి ఎలాంటిదో చెప్పడంలో నేర్పరి. ఏ చెట్టు ఎలాంటి కల్లు పారుతుందో చెప్పేవాడు. తాగు బోతులకు రుచిగల కల్లును అందించడంలో గౌడులు ఆశాలు సాయం తీసుకునేవారు. 'సిరిసిల్ల' నేత బట్టలుక, 'నీలోజుపల్లె' కూరగాయలకు, 'మల్లారెడ్డిపేట' కల్లుకు పేరెల్లింది అని రచయిత చెప్పడంలో ఉద్దేశం ఈ ప్రాంతం గంభీరావు పేట మండలంలోనిదని తెలుస్తుంది. రచయిత తీసుకున్న కథ ఇతివృత్తం వాస్తవానికి అతి దగ్గరగా ఉ న్నది.

ఆశాలు భార్య బట్టలుతుకుతది. బిడ్డ, కొడుకు... వీళ్ళకు పెండ్లి చేసిండు. మొదటి నుండి ఆశాలు 'కులకసిప' చేయలేదు. బట్టలు తెచ్చి ఒర్రెకు చేర్చి నిత్యం గౌడల వద్దకు చేరుకొని వారికే సహకరించడం లొట్లు సదురడం రుచికల కల్లు పారే చెట్లు గుర్తించడం చేస్తుండే వాడు. కాలం మారింది ఎల్లా గౌడ్ కల్లు దుకాణం పెట్టిండు. అందులో కృత్రిమంగా కల్లును తయారు చేస్తారు. మత్తుకోసం క్లోరల్ హైడ్రేట్‌ను, తెల్లని రంగు కోసం సిల్వర్ పొడిని, రుచి కోసం చెక్రిన్‌ను, చెక్కరిని, నురుగుకోసం కుంకుడు గాయలను కలుపుతారు... మొత్తం మీద నీల్లను కల్లు జేత్తడు. ఏది ఎంత మోతాడు పడ్డదో, రుచికచ్చిందో లేదో ఆశాలు చూసి చెప్పాలే దీని ద్వారా అతని ఆరోగ్యం పాడైంది. అంతకు ముందు కొంతకాలం క్రితమే అతని భార్య మరణించింది. ట్రాక్టర్ కింద పడి అల్లుడు సచ్చిండు. ఒంటరివాడై పోయిండు ఆశాలు. బిడ్డ రేణ బతుకు సక్కగలేదు. అది ఒంటరిది. కొడుకు వాని బతుకు వాడు బతుకుతుండు, ఒకనాడు ఆశాలు ఆరోగ్యం క్షీణించింది. బిడ్డ రేణ దవాఖానకు తీసుకుపోయింది. ఆపరేషన్ చేయించింది పదివేలు కావాలన్నారు. ఎక్కడి నుండి తెచ్చుడు, బిడ్డ రేణ దిక్కు లేంది దానికే బుక్కెడు 'బువ్వ'కు కరువు. కొడుకు రాజయ్య పట్టించుకోలేదు. ఆశాలుతో అగ్గజాము పని చేయించుకున్న గౌడ్‌లు కాదన్నారు. మరి చూసినోడే లేడు. కులపెద్దలు ఉందట పడ్డరు, కొడుకు రాజయ్యను పిలిచి మాట్లాడింద్రు మేము ముందటపడుతము పైసలు కడుతం ఆడు సచ్చిన్నాడు అగ్గిబందన్నారు. కొడుకు రాజయ్య దిగచ్చిండు. పైసలు కట్టి తండ్రి ఆశాలను ఇంటికి తీసుకవచ్చుకున్నడు. బిడ్డ రేణ వస్తే ఆకిట్లకెల్లే గెదిమింది కోడలు నీల.

కోడలు, కొడుకు సాధింపులెక్కువైనవి. సంపాదించి న్నాడు ఎవరికిచ్చిన వన్నారు. ఈ బాధలు పడలేక ఆశాలు

మళ్ళీ కల్లు రుచి చూసే పనికి కుదిరిండు. ఆశాలు 'ఇసం మింగుతుండు' అనే ముగింపులో... ఆర్థిక హీనతతో మనిషి బతుకు ఎలా ఉంటుందో తెలియజేసినాడు. ఆర్థిక సంబంధాలతోనే మానవ సంబంధాలు ముడిపడినవని రచయిత క్షీణిస్తున్న మానవ సంబంధాలను ఈ కథ ద్వారా చెప్పాడు.

సులోచన - (రేగులపాటి కిషన్‌రావు- ఇద్దరు భర్తల భార్య) :

ప్రాచీనకాలం నుండి సమాజంలో పురుషులకు బహు భార్యత్వం అమలులో ఉండడం వల్ల విలాసవంతమైన జీవితం గడిపేవారు. స్త్రీ పురుషులకు ఒకే విధమైన ఆచారాలు, కట్టుబాట్లు లేవు. పూర్వకాలంలో పురుషులే రచనలు చేసేవారు. ధర్మశాస్త్రాలు, ఇతర ధార్మిక రచనల్లో తమకు అనుకూలమైన ఆచారాలను, కట్టుబాట్లలను విధించుకొని, స్త్రీలకు మాత్రం అనేకమైన ఆంక్షలు విధించారు. నేటి కాలంలో ఎంతో మంది స్త్రీలు రచనలు చేస్తూ అటువంటి వాటిని ప్రశ్నించడం జరుగుతున్నది. 'ఇద్దరు భర్తల భార్య' కథలో ఒక స్త్రీ ఇద్దరు భర్తలతో కాపురం చేయడంతో కథ ముగుస్తుంది. అది సమంజసం కాదని, సంప్రదాయానికి విరుద్ధమని వాదించిన సులోచనతో పురుషుడు ఇద్దరు భార్యలతో కాపురం చేయటం సమంజసం అయినప్పుడు ఒక స్త్రీ ఇద్దరు భర్తలతో కాపురం చేయడం కూడా సమంజసమే అని అంటుంది.

పనిపిల్ల- (తుమ్మేటి రఘోత్తమరెడ్డి-పనిపిల్ల) :

'పనిపిల్ల' కథ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఈ కథ చదువుతుంటే విభిన్న భావోద్వేగాలకు లోనవుతాం. ఆ రోజు రాత్రి-తాను నిదురించిన గడీలో జరిగిన కరువు దాడిలో 'పనిపిల్ల' కళ్ళలో వెలుగును చూసిన మహేంద్ర మానసిక ఉద్వేగమే' ఈ కథకు ప్రాణం. భార్యను అర్థం చేసుకోవడంలో మహేంద్ర మానసిక స్థితిలోని లోపాలను, జ్ఞాన సముపార్జన ద్వారా జయించాలే తప్ప, మరో మార్గం లేదు. 'పనిపిల్ల' చాలా వివాదాస్పదమైన కథ. హాలివుడ్ మూవీ 'దిలా స్ట్ సమురాయ్'లో హీరో టామ్ క్రూజ్ మాదిరిగా 'పనిపిల్ల' కథలో మహేంద్ర నాగరికుడివలె పట్నం నుంచి వచ్చి, అనాగరిక గిరిజనుల కరువుదాడిని చూసి చలించిపోయి, మనసులో మద్దుతునివ్వడం ఈ కథలో కన్పిస్తుంది. మహేంద్ర కోణంలోంచి సాగిన ఈ కథలో అతని అంతరంగాన చెలరేగే అనేకానేక ఆలోచనలు పాఠకుణ్ణి కూడా చుట్టుముడుతాయి. అందుకే కాబోలు ఈ కథ అంతగా చర్చనీయాంశమైంది.

శివాని-(గీతాంజలి-ఊరికి పోదాం భూదేవి) :

అస్తమానం డబ్బు సంపాదించాలనే భర్త, వంతపాడే అత్తయ్య, కంప్యూటర్ గేమ్స్‌కు డబ్బులడిగే కొడుకు విశాల్, హైహీల్ షూస్... లిప్‌స్టిక్, నెయిల్‌పేయింట్స్ కావాలని మారాం చేసే కూతురు రిధిమ... రెండ్రోజులకోసారి తన దర్జా చూపి పోవడానికొచ్చే ఆడపడుచు మృదుల, డబ్బునే తింటూ తాగుతూ బతికే ఆమె భర్త సతీష్, అతన్ని చూసి ఆత్మన్యూనతకి లోనవుతూ పోటిపడే తన భర్త దినకర్, అతని కోరికలకు బలయ్యే తాను. బాల్యపు సుఖానుభూతుల్ని తల్చుకుంటూ కలలు కనడం మాత్రమే శివాని చేయగలిగేది. తనింట్లో పనిమనిషికున్న మనోవేదనను తీర్చుకునే స్వేచ్ఛ తనకు లేదుకదా అని వాపోతుంది.

దుబ్బమ్మ- (కాలువ మల్లయ్య-ఎంగిలి చేత్తో) :

కథలో నేతకాని దుబ్బమ్మ అనే దళిత స్త్రీ జీవితంలోని కడగండ్లు చిత్రించబడ్డాయి. పంటనూర్పిడి తర్వాత మట్టిలో కలిసిన గింజల్ని చెరిగి పోసుకోవడం నేతకాని వృత్తి. ప్రొద్దంతా నాలుగు కళ్ళాలు చెరిగి పోసినా చేటడు వడ్లు రాని బతుకులు వారివి. ఎంగిలి చేత్తో కాకిని కొట్టడానికి చేతులు రాని పిసినారిలా రైతులు - భూయజమాన్లు వడ్లు మిగల్చక అంతా నూర్పుకపోతే, నేతకాని వారి జీవన మెట్లా సాగుతుందనే విశ్లేషణతో ఈ కథ నడుస్తుంది.

సుశీల-(బి.ఎస్.రాములు - వైరుధ్యాలు) :

భూమయ్య ఉద్యమ కార్యకర్త తన భార్య సుశీలను

కూడా ఉద్యమంలోకి రమ్మంటాడు. అందుకామె అడవుల్లోకి వెళ్ళడమే ఉద్యమం కాదని జనంలో ఉంటూనే, అందరినీ ఉద్యమంవైపు వెళ్ళేలా చైతన్య పరుస్తానంటుంది. అంతేగాక ఇద్దరము బయట తిరిగితే పిల్లల బాధ్యత ఎట్లా అని ప్రశ్నించడం ఇల్లాలిగా ఆమెతీరు మరియు ఉద్యమం పట్ల ఆమె అభిప్రాయాన్ని చక్కగా వెల్లడి చేసినట్లయింది. ఉద్యమ నిర్మాణాన్ని సవరించాలని కోరుతుంది. ఈ కథ దంపతుల మధ్య ఉద్యమంలోకి వెళ్ళడం వల్ల కుటుంబంలో జరిగే సంఘర్షణను వాస్తవీకరించింది.

జంగుబాయి-(గోపి భాగ్యలక్ష్మి- జంగుబాయి) :

గిరిజన గూడాల్లోని అమాయకమైన జీవితాల్ని, వారి గుండె నిబ్బరాన్ని, నాగరీకులైన వ్యాపారుల చేతిలో వారు మోసపోయిన తీరును గోపి భాగ్యలక్ష్మి "జంగుబాయి" కథలో నిక్షిప్తం చేసింది. రచయిత్రి వీటన్నింటిని తన పాత్ర ద్వారా నిరసిస్తుంది. ముఖ్యంగా జంగుబాయి తన ప్రేమను పండించుకున్న విధం సహజత్వానికి దగ్గరగా ఉంది. ఉద్యమానికి సంబంధించిన ప్రస్తావన ఎక్కడా కనిపించదు. కాని అభ్యుదయ భావనలు కథలో అడుగడుగునా కనిపిస్తుంటాయి. అద్భుతమైన శిల్పంతో అలరారే కథ పాఠకులను మంత్రముగ్ధులను చేస్తుంది. పాత్రోచిత మాండలికంలో కథ సాగుతుంది. అడని వర్ణనలు, వాతావరణ చిత్రణ, మూఢాచారాల వర్ణన కథకు బలానిచ్చాయి. వాస్తవిక కథనంలో కథ చక్కని శిల్పాన్ని కలిగి ఉంది. గిరిజనుల ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు వివరంగా ఉన్నాయి. వారి ప్రేమ వ్యవహారం చిత్రితమైంది. కులం తేడాలు, పాశవికమైన కట్టుబాట్లు, ఉద్యమ ప్రస్తావన పరోక్షంగానేనా లేని కథ ఇది. రచయిత్రి తెలిని పరిచయం చేసే వర్ణనలను చదివితే కథ అంతం అయ్యేదాకా విడవాలనిపించదు.

కథలో లంబడోళ్ళకు, గోండులకు మధ్యగల తారతమ్యాలను రచయిత్రి ఇలా చెబుతుంది. "ఏళ్ళు లంబడోళ్ళమ్మ వీళ్ళకు గోదలు (పశువులు) బగ్గ ఉంటాయమ్మా" బంగుబాయి. ఏళ్ళకు పశుసంపద ఎక్కువని, పాలు, పెరుగు తప్పనిసరిగా అమ్మవల్సి రావడం వలన నాగరిక ప్రపంచంలో గోండులకన్నా ఎక్కువ సంబంధాలు ఏర్పడ్డట్టు తెలుసుకున్నారు. తెల్లగా, బలిష్టంగా ఉండే ఈ తెగవారు గోండులకన్నా ఎక్కువగా వ్యవహార దక్షులు. వీళ్ళకు ప్రత్యేకమైన వేషధారణ ఉంటుంది. ఆడవాళ్ళు ముదురు రంగు ముతకనేత గుడ్డల పైన అద్దాలు అందంగా కుట్టి తళుకులీనుతూ ఉంటాయి. వీళ్ళు వేసుకునే చోళీలు, లంగాలు, పల్లెవాటుగా వేసుకునే ముసుగులు కూడా కచ్ వర్క్ చేసి ఎంతో కళాత్మంగా ఉంటాయి". ప్రేమ పెళ్ళిల్లు, బాల్యవివాహాలు, మంత్రాలు, మూఢాచారాలు, పాఠశాలలో గల కులం పట్టింపులు గిరిజన తండాల్లో కూడా కానవస్తాయి. ఇవన్నీ కథలో మనకు స్పష్టంగా కనబడుతాయి.

ప్రతీ విషయం గిరిజన జీవితాల ఆలంబనగా రచయిత్రి చిత్రించింది. ప్రారంభం ముగింపుల మధ్య కథ అత్యంత ఆసక్తిగా నడుస్తుంది. ఆ విషయం ఆద్యంతాలు చూస్తే తెలుస్తుంది. ఆమె ఊరికి రావడంతో మొదలైన కథ, ఆమె ఊరినుండి వెళ్ళిపోవడంతో ముగుస్తుంది. ఇది శిల్పానికి చెందిన విజయం. ముగింపులో "కమల ఉరిపోసుక చచ్చింది" అని చెప్పడం కొసమెరుపు. మొత్తానికి గిరిజన కథాసాహిత్యంలో పోరాట ఊసేలేని అద్భుతమైన కథ "జంగుబాయి". నిశితమైన పరిశీలనా దృష్టితో కథాంశం పట్ల అవగాహన కలిగి రాసిన ఈ కథ రచయిత్రి నిమగ్నతకు తార్కాణంగా నిలుస్తుంది.

లస్మవ్వ -(కె.వి.నరేందర్ - అవ్వ) :

గ్రామీణ జీవనంలో పాలు అమ్ముకుని జీవనం కొనసాగించే వారికి పశువుల పట్ల ఉండే మమకారాన్ని కె.వి.నరేందర్ అవ్వ' (2011) కథలో చిత్రించారు. లస్మవ్వది జగిత్యాలకు రెండు కిలోమీటర్ల ఉన్న మోతె గ్రామం. ఆమె తెల్లారేసరికల్లా గంపలో సర్దుకుని కాలినడక

జగిత్యాలకు వచ్చి వాడుక పట్టుకున్న ఇళ్లలో మూడు మోటళ్లలో పాలు పోస్తుంది. అన్నలకు అన్నం పెట్టారని తెలిసి భర్తను పోలీసులు పట్టుకెళ్లి రెండు రోజుల తరువాత ఎన్‌కౌంటర్‌లో చంపేసిన ముప్పై ఏళ్ల నుండి ఆమె పాలు అమ్ముకుంటానే జీవనోపాధి పొందుతుంది. ఒక రోజు పొద్దుగూగాక బర్రెకు గడ్డి కోసి నెత్తి మీద పెట్టుకుని వస్తుండగా కిష్టారెడ్డి రెండు లారీల్లో ముర్రా జాతి బర్లు తెచ్చి దింపడం చూస్తుంది. అవి ఒక్కటే ఇరవై లీటర్ల పాలు ఇస్తాయని, పాలు పిండేందుకు మిషన్లు ఉన్నాయని తెలుసుకుంటుంది. ''సంకర జాతిని ప్రేమిస్తరు. ఏం మనసులో... జాతిగాదు... మనసులు సంకరం కావద్దు... రాన్రాను పాలపిట్టకు గండిపిల్లికి లెంకగడ్తరు గావచ్చు. మంచంలోనే ఉంటూ ఏ బర్రెను ఎట్లా చూసుకోవాలో కోడలుకు చెప్తుంది. కొడుకు రాజేశాన్ని వాడుక పాలు పోసి రమ్మంటుంది. అట్లా మంచంలో మూడు నెలలు గడపాల్సి వచ్చినందున బక్కచిక్కి పోతుంది. ప్రాణం పోయే ముందు తులసీ నీళ్లు పోస్తే తమ బర్రె పాలను పోయమని కోడలుకు సైగ జేస్తే లస్మవ్వ చివరి కోరిక తీర్చడానికి ఇంట్లో ఉన్న పాలు నోట్లో పోసే సరికి ఇవి ''మన బర్రె పాలు కావు...మన బర్రె పాలు కావు...'' అని అంటూనే కన్ను మూస్తుంది. ''అత్తా మన బర్రెనీకన్నా ముందే చచ్చిపోయిందే అత్తా... ఎర్రి కుక్క కరచి చచ్చిపోయి రెన్నెలయిందే అత్తా..బర్రె చచ్చిపోయిందని తెలిస్తే ... నువ్వు బతకవని చెప్పలేదే అత్తా'' అని కోడలు బోరున విలపించడం కనిపిస్తుంది.

మారుతున్న కాలంతో పాటు సమాజంలో అయితే ఈ మార్పు సమాజంలోని విభిన్న వర్గాలవారికి మేలు కలిగించే దిశలో సాగితే అది ఆర్థికాభివృద్ధితో పాటు సామాజికాభివృద్ధికి కూడ కారణమౌతుంది అలా కానపుడు ఆ అభివృద్ధి ఫలితాలు కేవలం గుణంకాలకో, లేదా కొన్ని సామాజిక వర్గాల మేలు కోసమో మాత్రమే పరిమితమై పోతాయి. భారత ఆర్థిక వ్యవస్థ తొలుత నుంచి గ్రామీణ వ్యవస్థ. ఇందులో అన్ని సామాజిక వర్గాల వారికి తమతమ పాత్ర ఉంది. ఈ సామాజిక వర్గాలన్నీ పరస్పరాధారితాలు. ఇలా ఉండబట్టే ఇన్ని వేల సంవత్స రాలుగా భారతీయ సామాజిక వ్యవస్థ మనగలుగుతూ వచ్చింది. ఎప్పుడైతే పారిశ్రామికీకరణ పెద్ద పీట వెయ్యడం జరిగిందో అప్పటి నుంచి ఈ గ్రామీణ సామాజిక వ్యవస్థలో మార్పులు రావడం ఆరంభించాయి. అయినా గ్రామీణులు ఎంతో కష్టం మీద దీన్ని తట్టుకు నిలబడ్డారు. ప్రపంచీకరణకు భారతదేశం పచ్చజండా ఊపడంతో ఒక్కసారిగా పెను మార్పులు ఈ దేశ ఆర్థిక వ్యవస్థలో చోటు చేసుకున్నాయి. దేశం ఒక్కసారిగా ఆర్థికంగా ముందడుగు వేసే పనిలో పడింది. అయితే ఈ పెనుమార్పు నగరాలలోని, పట్టణాల లోని పారిశ్రామిక వర్గాలకు చేసిన మేలు గ్రామీణ ప్రాంతాలలోని అధిక సంఖ్యాకులైన వెనుకబడిన, షెడ్యూలు కులాల, తెగలవారికి చెయ్యలేదు సరికదా వారి జీవనాధారాలనే దెబ్బతీసింది.

ఆధార గ్రంథాలు :

1. పి.వెంకట రామారావు, కొత్తనాగలి తెలంగాణ తొలితరం కథలు, 2002, ప్రథమ ముద్రణ
2. తుమ్మల రామకృష్ణ, అడపం, 1996, పల్లె మంగలి కథల సంపుటం, నవంబర్,
3. ముదిగంటి సుజాతారెడ్డి, ఆదిలక్ష్మి- ఆదిరాజు, వీరభద్రరావు, తొలితరం తెలంగాణ కథలు సంకలనం, 2002.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 6(2), June 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కాలువ మల్లయ్య, బోయజంగయ్య నవలలు - సామాజిక చైతన్యం

- నందుల సుజన, పరిశోధక విద్యార్థిని

సాహిత్యంలో సామాజిక స్పృహ అనే మాట ఇటీవల వ్యాప్తిలోకి వచ్చింది. సామాజిక స్పృహను సామాజిక దృక్పథం అని కూడా వ్యవహరిస్తారు. ఈ మాటలు సంపూర్ణమైన సమాజ సాహిత్య సంబంధాలను సూచించేవి. సామాజిక వాస్తవాలను భౌతిక ధృక్పథంతో పరిశీలించటం, జీవితాన్ని ముందుకు నడిపించే శక్తులేవో, అందుకు అడ్డుపడే శక్తులేవో ఆ శక్తులను ఎవరు ఎందుకోసం సమర్థించి పోషిస్తున్నారో, ఎవరు ఎందుకోసం, వ్యతిరేకించి నిరసిస్తున్నారో తెలుసుకోవటం. సాహిత్య సృజనద్వారా జీవితాన్ని ముందుకు నడిపించే శక్తుల పక్షం వహించి. అడ్డుపడే శక్తులను ఎదుర్కొనటం అనే అంశాలు ఈ మాటలు వ్యక్తం చేస్తాయి.

రచయిత అయిన వాడికి ఈ రకమైన సామాజిక దృక్పథం ఉండాలని అంటారు. దీనిని ఒప్పుకోవడం కొందరికి ఇష్టం ఉండదు. 'సామాజిక దృక్పథం' అనే భావనను అంగీకరిస్తే సమాజంలో వర్గాలున్నాయని, ఆయా వర్గాలలో పుట్టిన వాళ్ళకు ఆయా వర్గాల స్వభావం ఉంటుందనీ. జీవితాను భవాల ద్వారా, జీవిత పరిశీలన ద్వారా, ఆలోచన ద్వారా తనది కాని వర్గం యొక్క చైతన్యాన్ని అలవరచుకోవటానికి వీలుందని అంగీకరించవలసి వస్తుంది. ఈ విధమైన సామాజిక దృక్పథ భావనను అంగీకరించకుండా, సామాజిక దృక్పథం, సామాజిక స్పృహ అనే మాటలకు పెడర్థాలు తీయటం సరియైనది కాదు. సాహిత్యానికి ఆనందంతో పాటు సాంఘీక ప్రయోజనం కూడా వుంటుందని గుర్తించాలి.

సామాజిక స్పృహతో రాసే రచన పాఠకులలో సామాజిక చైతన్యాన్ని పెంచుతుంది. అది సమాజ పురోగతికి దోహదం చేస్తుంది. రచయిత అచేతన స్థితిలోనే సుప్తచేతన స్థితిలోనో సాహిత్య సృజన జరుగుతుందని అనుకోవడం రచయితకు రచన పట్ల ఉన్న బాధ్యతను రచనకు సమాజం పట్ల ఉన్న బాధ్యతను విస్మరించడమే అవుతుంది. దీనిని బట్టి రచయితకు, అతని రచనకూ, సమాజానికి ఎంతో అవినాభావ సంబంధం అనిర్వచనీయమైన బాధ్యత ఉందని అవగతమవుతుంది. తెలంగాణ సామాజిక దృక్పథాన్ని రచయితలు తమ నవలల్లో చిత్రించారు. తెలంగాణ తెలుగు నవలలో ప్రాంతీయ వాస్తవికతను చిత్రించిన వట్టికోట ఆళ్వారు స్వామి చైతన్య స్ఫూర్తితో తదనంతర కాలంలో వెలువడిన నవలల్లో అల్లం రాజయ్య రచించిన కొలిమంటుకున్నది ఒకటి స్వాతంత్ర్యం సాధించిన మూడు దశాబ్దాల తరువాత (అంటే 1977) కూడా కరీంనగర్, అదిలాబాద్ జిల్లాల్లో భూస్వామ్య వ్యవస్థ ఘనీభవించిన స్థితే ఉండేది. దీన్ని అభివర్ణిస్తూ ఈ పరిస్థితికి ప్రతిక్రియగానూ కొన్ని నవలలు వచ్చాయి ఈ నవలలకు ఆదర్శవంతమైన నమూనా అల్లం రాజయ్య రచించిన 'కొలిమంటుకున్నది' ఇది వరంగల్ నుండి వెలువడిన 'సృజన' అనే మాసపత్రికలలో ధారావాహికంగా ప్రచురణ పొందింది. దీని ద్వారా ఈ రచయిత తెలంగాణ నవలా సాహిత్యంలో, సాహిత్యకారుల్లో ప్రముఖస్థానాన్ని సాధించుకున్నారు 'దూరానికి దగ్గరగా' అనే పేరుతో పెంచుకులపాడు చిన నరసింహారెడ్డి రచించిన ప్రశంసా వాక్యాల్లో నవల అంతర్గత విశ్లేషణ చక్కగా కనబడుతుంది.

ఈ నవల 'సృజన' నవంబర్ 1978 నుండి జులై 1979 దాకా సీరియల్‌గా వచ్చింది గ్రామీణ వాతావరణ

నేపధ్యంలో ఈ నవల సాగుతుంది. కథాపరంగా నరసింహం రెండెకరాల భూమికి హక్కుదారుడు భూమిని మరింత పదెకరాలకు పెంచాలని అతని తాపత్రయం ముకుందరెడ్డి రాక్షస పాలనలో ఊరు మగ్గుతూ వుంటుంది. అతని అధికారానికి అడ్డూ అదుపు లేకుండా ఉండడం కోసం పట్వారి ప్రతాపరెడ్డి తదితరులు సహాయం అందిస్తారు. దొరగ్రామంలోని భూములన్నీ ఆక్రమించుకుంటాడు. ఆ క్రమంలో నరసింహం కూడా భూమిలేని వాడౌతాడు. దొరపీడనలో విసిగిన గ్రామ ప్రజలకు అన్నలు సహాయపడి పోరాటం ద్వారా దొర పాలనను అంతం చేస్తారు. దొరవల్ల భూమి కోల్పోయిన అభాగ్యులు బగ్గుగనిలో కూలీలవుతారు ప్రజలందరిలో ఒక్కొక్కరిలో ఒక్కొక్క పోరాట దృక్పథం ఏర్పడుతుంది. అదే ఈ నవలలోని స్థూలంగా చెప్పబడే కథ.

పోరాటాలకు అనివార్యంగా ప్రజలను నెట్టిన పరిస్థితుల నుండి ప్రజలు పోరాటాన్ని చేపట్టడంతో నవల ముగుస్తుంది. భాష గురించి నవల మొత్తం మౌఖిక సంప్రదాయంతో నడుస్తుంది. ప్రజలు జీవించిన జీవితం అందులోని సంఘర్షణ ఉత్పత్తి క్రమంలో వాళ్ళ స్పందన నుండి పుట్టిన భాషలోనే ఈ నవలను రచించారు. భాష విషయంలో గ్రామీణ వాతావరణ చిత్రణలో జీవితాన్ని కళ్ళకు కట్టించడంలో రచయిత మమ్ములను ఎంతగానో ఆకర్షించుకున్నడంటే కథ - నిర్మాణం వంటి విషయాలు అప్పుడే కాదు నా వరకు నేను ఇప్పుడూ పట్టించుకోవడం లేదు ఇటువంటి నవల ఇటీవల డా॥ కేశవరెడ్డి గారి ఇన్‌క్రెడెబుల్ గాడెస్ మాత్రమే చదివిన మనకు కూడా జీవితం తెలిసిన నవలా రచయితలు యువతరంలో ఉన్నారనే భరోసా కలిగింది. జీవితం ముందు తెలిస్తే కన్నీళ్ళను దాటి నెత్తురు చెమట ఉప్పెన గ్లిసరిన్‌తో కాదు. పాఠకుని మనసు ఆర్ద్రతతో తనకు కూడా అటువంటి అనుభవం తెలుసుకున్న అనుభూతితో తడపగలిగితే ఇంక ఆ తరువాత కన్నీటి అంచులపై వెలుగుల సంగతి రేపటి ఆశల సంగతి చెప్పవచ్చని వరవరరావు కొని యాడారంటే ఈ నవల ప్రత్యేకత మనకు అర్థమవుతూ ఉంటుంది.

కాలువ మల్లయ్య నవలలు :

ప్రస్తుతం తెలంగాణ మాండలికంలో రచనలు చేస్తున్న ప్రముఖ రచయితల్లో ఒకరు కాలువ మల్లయ్య. 1980వ దశకం అనంతరం ఈ మాండలికాన్ని యావదాంధ్ర దేశాన్ని ప్రముఖంగా ప్రచారంలోకి వచ్చిన వారిలో వీరు ప్రముఖులు. నేటి తెలంగాణ రాజకీయ ఉద్యమం తెలంగాణ మాండలికం పట్ల రాష్ట్రంలోని అన్యప్రాంతాల వారికి ప్రత్యేకమైన ఆసక్తి గౌరవం లేని రోజుల్లోనూ కాలువ మల్లయ్య ఇదే మాండలికంలో రచనలు చేశారు. వీరి రచనల్లో స్థూలంగా రెండు ప్రముఖ లక్షణాలున్నాయి. 1.వాస్తవికత. వాస్తవికత ప్రధానమైన సందర్భంలో కాల్పనికతకు చోటు ఉండదు. కాల్పనికత లేని నేపధ్యంలో శిల్పానికి ప్రాధాన్యత దొరకదు ఈ దిశలో ఆలోచించినపుడు శిల్పాన్ని గురించి యోచించవలసిన అవసరం లేదు. గతంలో కొడవటిగంటి కుటుంబరావు కూడా శిల్పానికి ప్రాధాన్యాన్ని కల్పించకుండా రచనలు సాగించారు. అలాగే కాలువ మల్లయ్య కూడా రచించడం చేత మల్లయ్య 'తెలంగాణ కొడవటిగంటి' అని పిలుస్తారు.

తెలుగు నవలల్లో మధ్య తరగతి ఎగువ మధ్య తరగతి వర్ణనీయమయ్యాయి. రాజశేఖర చరిత్రము నవల నుండి నిన్న మొన్నటి వరకు ఇది ఒక అలిఖిత సంప్రదాయంగా నిలిచింది. సామాజిక నిమ్నవర్గీయుల జీవితం తక్కువ సందర్భాలలో మాత్రమే వర్ణించబడింది. కాలువ మల్లయ్య ఈ సంప్రదాయాలకు గండికొట్టారు. ఆయన నవలల్లో వ్యవసాయ ఆధారిత దిగువ మధ్యతరగతి బీద కుటుంబాలు నిమ్నసామాజిక వర్గాల జీవనగతులు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఇదే ఆ రెండవ లక్షణం ప్రముఖ ఆంగ్ల నవలా రచయిత ఆర్.కె.నారాయణ్ రచనల్లో మాల్గుడి జీవితం దర్శనమిస్తుంది. అదే విధంగా కాలువ మల్లయ్య నవలల్లో కరీంనగర్ జిల్లా జన జీవితం ప్రత్యక్షర సత్యంగా కనిపిస్తుంది. రమారమి ఐదు దశాబ్దాల

సామాజిక రాజకీయ పల్లీయ జీవనక్రమాన్ని మల్లయ్య నవలలు చిత్రించాయి.

భూమిపుత్రుడు :

ఈ నవల 1991 డిసెంబర్ సంచికలో వెలువడింది. తెలంగాణా ప్రజల జీవన విధానం నిరుద్యోగ యువకులు నక్సలైట్లుగా మారడానికి ప్రేరేపించిన పరిస్థితులు పోలీసులకు, నక్సలైట్లకు మధ్య ఘర్షణ పల్లెల్లో రాజుకున్న అగ్ని భూమి నమ్మిన రైతు భూమిని తెగనమ్మిదైన్యానికి రావడానికి గల పరిస్థితులు రైతులు కూలీలుగా మారడం తదితర అంశాలు నవల ఇతివృత్తంగా మలిచారు రచయిత.

కథా విషయానికొస్తే ఈ నవల్లో కథాకేంద్రం కొండ మల్లయ్య భూమిని నమ్మిన భూమి పుత్రుడు కొండ మల్లయ్య భార్య నర్సమ్మ ఏడెకరాల పొలం తండ్రి నుంచి వస్తే దాన్నె నమ్ముకొని జీవితం సాగిస్తాడు. కొండమల్లయ్య అతని కొడుకు నక్సలైట్లలో చేరడం పోలీసు ఎదురు కాల్పుల్లో మరణించడం జరిగిపోయాయి. కొండమల్లయ్య రెండో కొడుకు తిరుపతయ్య చదువుకున్నా ఇంటి పట్టున ఉండి తండ్రికి ఆసరావుతాడు. గ్రామంలో రైతులను దోస్తున్నవారిపై పోరాటం జరుపడానికి సిద్ధపడ్డాడు. రాజయ్య కొండమల్లయ్య కొడుకు గోదావరిఖని బగ్గగనుల్లో బదిలిపిల్లర్‌గా అక్కడ విధి నిర్వహణలో బలౌతడు. తిరుపతయ్య బగ్గగనిలో ఉద్యోగానికి తంటాలు పడి చివరకు కోఫిల్లర్‌గా ఉద్యోగం సంపాదిస్తాడు. కొండమల్లయ్య భూమిని పోగొట్టుకొని కొడుకులను పోగొట్టుకొని తన భూమికి, ఊరికి దూరంగా సంసారంతో కొడుకు ఉద్యోగం చేస్తున్న ఊరికి వెళ్తుండడంతో కథ ముగుస్తుంది. కథనంటిన నవల ముగుస్తుంది. ఈ కథకు భూమిపుత్రుడు అనే పేరు సార్థకమైంది. భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా.. కారణాలేవైనా తమ భూమికి దూరమైపోతున్న కొండ మల్లయ్య లాంటి భూమి పుత్రులు వారి జీవితాలు మనసును కుదిపేస్తాయి. కాలువ మల్లయ్య గారి వృత్తిప్రవృత్తికి అద్దం పట్టిన ఈ నవల పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం పొందడం విశేషంగా పేర్కొనవచ్చు.

సాంబయ్య చదువు :

ఈ నవలా కథా కేంద్రం చదువు. కరీంనగర్ జిల్లా కుగ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన సాంబయ్య చదువు ఉద్యోగం జీవితం నేపథ్యంగా ఈ నవల కథ నడుస్తుంది. నవలలోని కథ నవల వేగానికి దిగ్శూచిగా మార్గం చూపుతుంది. కథలో మలుపులూ, జీవిత సత్యాలు కన్పిస్తాయి. పల్లెల్లో పుట్టి పట్నంలో స్థిరపడిన వారు అయోమయంలో పల్లెల అందాలకు బాంధవ్యాలకు భాషకు దూరమై ఎన్ని అగచాట్లు పడ్తున్నారో సాంబయ్య పట్నం జీవితం తెలుపుతుంది ఈ నవల్లో. వెనకబడిన వారు చదువులో ఇంకా వెనకబాటు తనానికి గురి అవుతున్నారో దానికి గల కారణాలను ప్రశ్నిస్తూ సమాధానాలు కూడా రచయిత తెలియజేస్తాడు. సాంబయ్య గ్రామంలో వున్నప్పుడు అనుభవించిన బాధను తన సంతానానికి రానివ్వకుండా వాళ్ళని ఆంగ్ల మాధ్యమంలో చదువుల్లో పెట్టడం తాను గ్రామంలో చూసిన నాగలి, మోటల బమ్మలు చేసి ఇంగ్లీషులో అర్థాలు చెప్పడం వాళ్ళు కలెక్టర్, డాక్టర్ కావాలని తాపత్రయపడడం. ఈ నవల్లో కథ కొసమెరుపు. మల్లయ్య గారు ఈ నవల్లో చదువుకు సంబంధించిన విషయాలు చక్కగా తెలియజేసిన విధం కొడవటిగంటి కుటుంబరావు గారు వ్రాసిన 'చదువు' నవలకి ఈనాటి సామాజికాంశాల దృష్ట్యా వారసత్వం పుణికిపుచ్చుకున్న ఈ తరం నవలగా మల్లయ్యగారు ఈ నవలను తీర్చిదిద్దినట్లు అవగత మౌతుంది. ఈ నవల చతుర మాసపత్రిక నిర్వహించిన నవలల పోటీలో బహుమతిని సాధించి పెట్టింది.

బోయ జంగయ్య-జాతర :

నల్గండ జిల్లాలో సుప్రసిద్ధ రచయితల్లో బోయ జంగయ్య ఒకరు. తెలంగాణ ప్రాంతీయ సాహిత్య అస్తిత్వ స్పృహ మాండలిక ప్రయోగం ఇప్పటివలె విస్తారంగా లేని

కాలంలోనే ఆయన స్థానీయ భాషలో పలు రచనలు చేశారు. ఇదొక గొప్ప విశేషం ఇటువంటి వారిని తెలంగాణ మొత్తం మీద వేళ్ళమీద లెక్కించవచ్చు బోయ జంగయ్య రచించిన 'ఎచ్చరిక' అనే కథా సంపుటి విమర్శకుల ప్రశంసలతో పాటు నాగార్జున విశ్వవిద్యాలయం వారి పురస్కారాన్ని కూడా పొందింది. దీని ద్వారా వీరికి తెలుగు సాహిత్యంలో చక్కని గుర్తింపును సాధించుకున్నారు. గతంలో ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక సంపాదకులుగా పనిచేసిన ప్రముఖ రచయిత విమర్శకులు పురాణం సుబ్రహ్మణ్యశర్మ ప్రసిద్ధ కథా రచయిత మధురాంతకం రాజారాం బోయ జంగయ్య రచనా ప్రతిభను ఎంతగానో ప్రశంసించారు. బోయ జంగయ్య రచించిన 'జాతర' నవల తెలంగాణ జనజీవితంలోని ఒక సందర్భాన్ని ఒకానొక ముఖాన్ని చక్కగా ఆవిష్కరించింది. 1970వ దశకంలో తెలంగాణతో పాటు యావద్భారత దేశాన్ని కొన్ని రోజుల పాటు భయభ్రాంతులకు గురిచేసిన స్కైలాబ్ శకలాన్ని గురించి కూడా ఈ నవలలో ప్రస్తావించాడు. నిజానికి తెలంగాణ గ్రామీణ జీవితంలో అత్యంత భయానక ఆ బాసతో కూడిన సంఘటన ఇదే. ఈ నవలకు పురాణం సుబ్రహ్మణ్యశర్మ గారు ముందు మాటలో రచయితను అనేక విధాల ప్రశంసించారు.

బోయ జంగయ్య గారి జాతర అనే ఈ నవల ఆంధ్రజ్యోతి దీపావళి అనే సంచికలో ప్రచురింపబడింది. ఈ నవల మైసూరు విశ్వవిద్యాలయము వారు డిగ్రీ కోర్సుకు ఉపవాచకంగా నిర్ణయించడం ఈ నవలకు, ఈ నవలా రచయితకు ఎడిషనల్ క్వాలిఫికేషన్‌గా అమరాయి. బోయ జంగయ్యగారు కథకుడు, కవి, తరువాత నవలా రచయిత ఈ మాటలు అందరూ ఎరిగినవే అయినా నవలపరంగా పరిశీలించినప్పుడు ఈ జాతర నవల్లో అంతర్భాగమైన కథ. ఆ కథను చక్కని కథనంతో తీర్చిదిద్దిన వైనం పరిశీలిస్తే కథకులు కథకులుగా రావిశాస్త్రి తరువాత స్థానం బోయ జంగయ్య గారిదేనని అనడంలో ఏమాత్రం అతిశయోక్తి అనిపించదు. బోయ జంగయ్య గారికి జీవితం గురించి మంచి అవగాహన ఉంది. ఆలోచనలను మదించి వ్రాసిన ఈ జాతర నవల వారి ప్రజ్ఞకు మచ్చుతునక.

ఈ నవలలో యశోద, రాధ ప్రధాన పాత్రలుగా కథకు ఊపిరి పోస్తారు. ఈ నవల్లో రచయిత తెలంగాణ గ్రామీణ జీవితాన్ని దృశ్యమయం చేస్తారు. అంతేగాక పిల్లలు లేని రాధ పడే ఆరాటం గ్రామీణుల నమ్మకాలను ఈ నవలలో అంతర్భాగమైన కథలో సందర్భ శుద్ధితో తెలియజేస్తాడు రచయిత. తెలంగాణ గ్రామాలలో జరిగే జాతర సంబంధ క్రియలను ప్రేమ్‌లో నిలిపి రచయిత దర్శింపజేశారు. రాధ పాత్ర హేతుబద్ధంగా ఆలోచిస్తుంది గ్రామంలోని జాతరలో భాగంగా రాధ పొందిన అనుభవాలు ఆ గ్రామీణుల అమాయకత్వానికి మూఢనమ్మకాలకు గుర్తుగా అన్పిస్తాయి. గ్రామీణుల అమాయకత్వాన్ని పూజారి వర్ణించే ఏ విధంగా దోపిడికి గురువుతున్నారో స్పష్టంగా తెలియజేస్తుంది. ఈ నవల కథరచయిత మూఢనమ్మకాలను ఎండగట్టే ప్రయత్నం చేశారు. అంతేగాక మూఢనమ్మకాలను గ్రామాలకు పట్టిన దుష్ట సంప్రదాయంగా అభివర్ణిస్తూ వాటి నుండి గ్రామీణ ప్రజలు బయటపడాలనే సందేశాన్ని, తపనను రచయిత ఈ జాతర నవలలో కనబరుస్తారు. కొన్ని చోట్ల మాండలిక పదాలున్నాయి. అయితే ఇవి ఎక్కడా కథకు అవరోధం కాలేదు. ఈ నవలలో తెలంగాణ భాషా విశేషాలకంటే కూడా తెలంగాణ సామాజిక చిత్రణ ఆకాంక్ష ఎక్కువగా వ్యక్తమవుతోంది. తెలంగాణలో నిన్నమొన్నటి వరకు భూస్వామ్య సంస్కృతి బలంగా ఉండేది. అయితే ఇందులోనూ కొన్ని రకాల భూస్వామ్య సంప్రదాయాలు ఏర్పడ్డాయి వందలకొద్ది ఎకరాలకు హక్కుదారులుగా ఉంటూ భూమి ద్వారా సంక్రమించిన అధికారాలతో దర్పాన్ని ప్రదర్శించిన వారు కొందరైతే తమకు గల విస్తారమైన భూమిని ఎంతో కష్టపడి సాగుచేసుకున్న భూస్వాములు మరొకొందరు. ఇందులో రెండవ కోవకు చెందిన వారి సంఖ్య ఎక్కువ.

తెలంగాణలో జాతరకు ఒక ప్రత్యేకత వుంది. ఏడాదికి ఒకసారి జరిగే జాతరకు ఎంతో మంది వస్తుంటారు. ఈ జాతరలో పాల్గనేందుకు ముందస్తుగా సన్నద్ధమవుతారు. బస్సులు లేని పరిస్థితి కనుక బండ్ల ద్వారా జాతరకు చేరుకోవడం అనివార్యం జాతరలో అనేక సంఘటనలు జరుగుతాయి. భక్తికి - భక్తి, రక్తికి - రక్తి. ఈ రెండు అంశాల్ని రచయిత చక్కగా చిత్రించారు. అయితే భక్తి పేరుతో జరిగే రక్తిని రచయిత తీవ్రంగా ఆక్షేపించాడు. గట్టు జాతరలో మొక్కు చేసుకుంటే సంతానం కలుగుతుందనే విశ్వాసాన్ని ప్రశ్నించారు. మొక్కు కారణంగా కాకుండా ఇతరేతర కారణాలవల్ల సంతానం లభించేదాన్ని రచయిత శిల్ప నైపుణ్యంతో స్పష్టపరిచాడు నవలను ఆసాంతం ఏకాగ్రతతో అధ్యయనం చేసినప్పుడు ఈ సంగతి బోధపడుతుంది. 'జాతర'.. అనేది చిన్న నవల దీనిని నవలికగాను పేర్కొనవచ్చు బోయ జంగయ్య ఈ నవలలో ఎక్కడా తన సంవిధాన ప్రజ్ఞను ప్రదర్శించే కృత్రిమ ప్రయత్నం చేయలేదు. నవలలోని ప్రధాన భాగం 19సంభాషణల రూపంలో సాగుతుంది. ఇది కూడా ఎంతో సరళంగా ఉన్నాయి రచయిత జాతర అనే శీర్షికనే పెట్టినా జాతర మాధ్యమంతో స్వాతంత్ర్యానంతర తెలంగాణ సామాజిక జీవనాన్ని బోయ జంగయ్య గారు ఈ నవలలో అద్భుతంగా చిత్రించారు. తెలంగాణ నవలా సాహిత్యంలో కాలువ మల్లయ్య నవలలు అదేవిధంగా బోయిజంగయ్య నవలలు సామాజిక దృక్పథంతో తెలంగాణ సమాజాన్ని ప్రభావితం చేసాయి అనడంలో అతిశయోక్తి లేదు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 6(2), June 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగు సాహిత్యాన్ని ప్రభావితం చేసిన ఆధునిక కవులు

కొమర్రాజు లక్ష్మణరావు, జాషువ, విశ్వనాథ, దేవులపల్లి, తిలక్, శ్రీశ్రీ, ఆరుద్ర

– రెడ్డి సతీక్ష, పరిశోధక విద్యార్థి

తెలుగు సాహిత్యాన్ని ప్రభావితం చేసిన అనేక మంది ఆధునిక కవులున్నారు. వారిలో కొమర్రాజు లక్ష్మణరావు, జాషువ, విశ్వనాథ, దేవులపల్లి, తిలక్, శ్రీశ్రీ, ఆరుద్ర మొదలైన వారు ప్రసిద్ధులు. వీరి సాహిత్యాన్ని విశ్లేషించడమే ఈ వ్యాస ముఖ్య ఉద్దేశ్యం.

కొమర్రాజు లక్ష్మణరావు :

సమాజం ముందడగు వేయాలంటే విజ్ఞానంలో అభివృద్ధి అత్యవసరమని గుర్తించిన కొమర్రాజు లక్ష్మణ రావు ఆ దిశగా జీవితమంతా కృషి సల్పి స్ఫూర్తి ప్రదాతగా వెలుగొందారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా లక్ష్యం దిశగా అడుగులు వేసినవారు లక్ష్మణరావు. ''తెలుగులో మొట్టమొదటి విజ్ఞాన సర్వస్వ నిర్మాత ఆయన. విజ్ఞాన చంద్రికా మండలి స్థాపకుడు. తెలుగువారికి చరిత్ర పరిశోధనలను పరిచయం చేసి, ఉన్నత ప్రమాణాలతో చరిత్ర, విజ్ఞాన రచనలను తెలుగులో అందించడానికి శ్రీకారం చుట్టిన ఉత్తమ విజ్ఞానవేత్త కొమర్రాజు లక్ష్మణ రావు. కేవలం 46 సంవత్సరాల ప్రాయంలో మరణించినా తన కొద్దిపాటి జీవితకాలంలో ఒక సంస్థకు సరిపడా పనిని సాకారం చేసిన సాహితీ కృషీవలుడాయన. ఎందరో సాహితీమూర్తులకు అండగా నిలిచి ప్రోత్సాహం అందించారు లక్ష్మణరావు. లక్ష్మణరావు సాహితీ జీవితంలో మిగిలినవన్నీ ఒక ఎత్తైతే, విజ్ఞాన సర్వస్వం ఒక్కటే ఒక ఎత్తు అని చెప్పవచ్చు. ప్రపంచ విజ్ఞానాన్ని తెలుగు వారికి పంచి పెట్టాలని తపించిపోయారు. బ్రిటన్ ఎన్ సైక్లోపిడియా తరహాలో ఆంధ్ర విజ్ఞాన సర్వస్వాన్ని వెలువరించాలనేది ఆయన ప్రబల వాంఛ. 1912-13 సంవత్సరాల కాలంలో ఈ బృహత్కార్యానికి పూనుకున్నారు. తాను ప్రధాన సంపాదకునిగానే గాక, ప్రధాన రచయితగా కూడా పనిచేశారు లక్ష్మణరావు. ఇందులో ఆయన రాసినన్ని వ్యాసాలు మరెవరూ రాయలేదు ఇది ఆయన నిబద్ధతకు నిదర్శనం. ఆ నిత్య విజ్ఞాన, సాహిత్య కృషివలుడైన కొమర్రాజు లక్ష్మణరావు 1923 జులై 12న, 46 ఏళ్ళ వయసులోనే కందుకూరి వీరేశ లింగం పంతులు గారు మరణించిన ఇంటిలో, అదే గదిలో మరణించారు.

జాషువా :

ఆధునిక తెలుగు కవిత్వంలో గుర్రం జాషువా గారిదొక మార్గం. గాయపడిన జీవితం నుంచి పెల్లుబికి వచ్చిన జీవితం ఆయనదీ. అందుకే జాషువాగారి సాహిత్యంలో మానవతావాదం, సంస్కరణ వాదం, కరుణా రసం, మందలింపు వంటి అంశాలు అనేకం ఉంటాయి. జాషువ కవి గండపెండేర పురస్కారం, కనకాభిషేకం, గజారోహణం వంటి ఘన సన్మానాలు పొందిన నవయుగ కవి చక్రవర్తి. గబ్బిలం, ఫిరదౌసి, ముంతాజ్ మహలు, బాపూజీ, క్రీస్తు చరిత్ర వంటి అనేక రచనలు చేశారు.''ప్రతిమల పెండ్లి సేయుటకు వందలు వేలు వ్యయించుగాని దుఃఖితమతులైన పేద పకీరుల శూన్యములైన పాత్రలన్/ మెతుకు విదల్పదీ భారతమేదిని,ముప్పది మూడుకోట్ల దే/వతలె గడ్డ దేశమున భాగ్యవిహీనుల క్షుత్తులారునే?'' ఆకలిగొన్న వారిని మాత్రం ఆదరించనిదీ దేశం అంటారు గుర్రం జాషువా. అలాగే దేవుడి పెళ్లికి మాత్రం వందలు, వేలు ఖర్చు చేస్తారుగా ఇంత బిచ్చంకూడా పెట్టరని, ఈ దేశంపై ముప్పై మూడు కోట్ల దేవతలు ఎగబడ్డారంటా రాయన. ఈ దేశంలో ప్రతి రాయి, రప్ప, చెట్టు, పుట్ట అన్ని దేవతలగానే భావింపబడతాయి. వాటికి పూజలు, పునస్కారాలంటూ డబ్బు ఖర్చు పెట్టడమూ ఉన్నది. ఇటువంటి వాటిని తీవ్రంగా ఖండిస్తారు నవయుగ కవి

చక్రవర్తి గుర్రం జాషువా. యన సమకాలీన కవిత్వ ఒరవడియైన భావకవిత్వానికి దూరంగా జారి సామాజిక ప్రయోజనమాశించి రచనలు చేశారు. జాషువా కుల వివక్షలపై, మూఢాచారాలపై తిరగబడ్డారు. తక్కువ కులంలో పుట్టడం వల్ల ఆయన చిన్నతనం నుంచి అనేక అవమానాలకు గురైయ్యారు. ఇటువంటి వాటిని ఎదిరించి ధైర్యంగా నిలబడ్డారు గుర్రం జాషువా. తదుపరి కాలంలో ఆయన తన కవితా శక్తితో పండితలోక ప్రశంసలందుకున్నారాయన.

1964లో క్రీస్తు చరిత్ర గ్రంథానికి గాను కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డునందుకున్నారు జాషువా. అదే సంవత్సరం ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యునిగా నియమితులయ్యారాయన. 1970 ఆంధ్ర విశ్వవిద్యాలయం, కళాప్రపూర్ణ బిరుదు సత్కరించింది. 1970లోనే భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం అందజేసింది. తిరుపతి వేంకట కవులలో ఒకరైన చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి జాషువా కాలికి గండపెండేరం తొడిగి ఈ కవీశ్వరుని పాదం తాకి నా జన్మ ధన్యం చేసుకున్నానన్నారు. అది తనకు లభించిన అత్యున్నత పురస్కారంగా జాషువా భావించారు. జీవితమంతా సాహిత్య సేవలో గడిపిన గుర్రం జాషువా జులై 24, 1971న కన్నుమూశారు. జాషువా గారి రచనలు అనగానే మొట్టమొదట మనస్సులో స్ఫురించేది గబ్బిలం. రెండు భాగాల గ్రంథం. ఆధునిక తెలుగు సాహిత్యంలో వెలువడిన అపురూపమైన సందేశ కావ్యం. ఈ గ్రంథంలో అనేక చారిత్రక స్థలాల వర్ణన ఉంది. ఇక రెండవ భాగంలో దేశభక్తి, సంస్కరణ వంటి అంశాలు అధికంగా ఉన్నాయి. ఆ యుగకవి రచనల్లో ప్రధానమైన గబ్బిలం కావ్యాన్ని ప్రస్తావించి అది కమ్మనైన రచన అని చెప్పడం ఉదాత్తంగా ఉంది.

విశ్వనాథ సత్యనారాయణ :

ఆంధ్రసాహిత్యానికి, ప్రత్యేకించి సంప్రదాయ సాహిత్యానికి ఆయనే పెద్ద దిక్కు ఆయన దాదాపు అన్ని ప్రక్రియల్లోనూ సృజన గావించారు. కావ్యాలు, పద్య కవితలు, నవలలు, నాటకాలు, కవితలు, పద్యకావ్యాలు, ప్రయోగాలు, విమర్శలు, వ్యాసాలు, కథలు, చరిత్రలు ఇలా అనేక ప్రక్రియల్లో రాసి కవి సమ్రాట్ అనిపించుకున్నారు. విశ్వనాథ ప్రాథమిక విద్యను నందమూరు, ఇందుపల్లి, పెదపాడులలో అభ్యసించారు. పై చదువు బందరు పట్టణంలో సాగింది. బందరు హైస్కూల్ లో చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి విశ్వనాథ వారికి గురువు.

"1959లో విశ్వనాథ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షులుగాను 1958లో శాసనమండలికి నామినేటెడ్ సభ్యులుగానూ సేవలందించారు. విశ్వనాథ 25 పైచిలుకు కావ్యాలు, 6 శతకాలు, 13 గేయకావ్యాలు, 58 నవలలు, 10 సంస్కృత నాటకాలు, 10 విమర్శా గ్రంథాలు మరెన్నో వ్యాసాలు, ఉపన్యాసాలు అనువదించారు. రేడియో కోసం నాటకాలు, ప్రసంగాలు రూపొందించారు. ఆయన రాసిన శ్రీమద్రామాయణ కల్పవృక్షంకు జ్ఞానపీఠ్ పురస్కారం లభించింది. తెలుగులో జ్ఞానపీఠ్ రూపొందిన మొదటి కవి ఆయనే. ఆయన రాసిన మధ్యాక్కరలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ఇలా చెప్పుకుంటూపోతే అనేక పురస్కారాలున్నాయి. ఆంధ్రజాతితో కవిసమ్రాట్ గా పిలిపించుకున్న విశ్వనాథ సత్యనారాయణ 18అక్టోబరు 1976లో కన్ను మూశారు.

దేవులపల్లి కృష్ణశాస్త్రి :

తెలుగు సాహిత్యంలో భావ కవిత్వం అనగానే కృష్ణశాస్త్రి గుర్తుకు వస్తారు. ఊహాసుందరితో భావ ప్రపంచపు వినువీధుల్లో విహరించిన వారాయన. ఆయన కవితల్లో స్వేచ్ఛా ప్రవృత్తి, ప్రేమ, వేదన, భగవంతుని భావనలు వంటివి కనిపిస్తాయి. ఆయన ప్రేయసి పట్ల చూపించే అనురాగం, ఆమె వియోగంలో అనుభవించే వేదనను అనితర సాధ్యంగా ఆవిష్కరించారు. "కృష్ణపక్షం, ప్రవాసం, ఊర్వశి, నిశ్రేణి, పల్లకి, బదరిక వంటి ఖండ కావ్యాలు, మహతి, పద్యావళి, ఋగ్వేది (అనువాదం) వంటి బ్రహ్మ సమాజకృతులు, తిరుప్పావు (అనువాదం) శర్మిష,

కృష్ణాష్టమి, యమునా విహారి, ఏడాది పాడుగునా, గౌతమి, వేణుకుంజం, శ్రీ ఆండాళ్ళ, శ్రీ విద్యావతి, అరుణరథం వంటి గేయనాటికలు, విప్రనారాయణ (యక్షగానం) అతిథిశాల, కొత్తకోవెల, రాజఘట్టం, చౌరస్తా, ఋతుచక్రం వంటి సంగీత రూపకాలు రచించారు. వీరి రచనల్లో అప్పుడు పుట్టి ఉంటే (వ్యాస సంపుటి) ఏకాంతసేవ, పాతిక సంవత్సరాల తెలుగు సాహిత్యం , బసవరాజు అప్పారావు మధురస్మృతి, అన్నమాచార్య, పిల్లల రాజ్యం , పిల్లల పాటలు వంటివి ఉన్నాయి. బహుముఖీనమైన ప్రజ్ఞ కనబరిచిన భావ కవితా సమ్రాట్ అయిన దేవులపల్లి కృష్ణశాస్త్రి 1980 ఫిబ్రవరి 24వ తేదీన కన్నుమూశారు.

తిలక్ :

తిలక్ పూర్తి పేరు దేవరకొండ బాలగంగాధర తిలక్. ఆయన యౌవన దశలో పరలోకగతుడై నప్పటికీ తెలుగు సాహితీ జగత్తు ఏనాడూ విస్మరించని సాహిత్యాల్ని సృష్టించాడు.

అగాధ బాధా పాథః పతంగాలూ /ధర్మవీరుల కృత రక్తనాళాలు/ త్యాగశక్తి ప్రేమరక్తి శాంతిసూక్తి/నా కళాకరవాల ధగద్ధగరవాలు అంటూ తన కవిత్వం గురించి చెప్పు కున్నాడు. ఈ పాదాలు దాదాపు 80సంవత్సరాల క్రితం తిలక్ చెప్పినవి. నేడు కూడా అవి వినిపిస్తున్నాయంటే ఒక అనితర సాధ్యమైన మార్గంలో తిలక్ ప్రయాణిం చడమే. "వచన కవితా ప్రక్రియను పరిపుష్టం చేసిన కొద్దిమందిలో తిలక్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ఈనాడు చాలా వరకు పరిపక్వమైన వచన గేయపు శైలికి అతను ఎంతో దోహదం చేశాడు. వచన గేయపు శైలిలో తిలక్ చూపే నొడుపు వల్ల ఆ ప్రక్రియ సంప్రదాయ పద్య కవితాభిమానులను కూడా చాలావరకు వశపరుచుకుంది. తమ ప్రతిభా సంపన్నతల చేత వచన కవితా ప్రక్రియను ఈ మజిలీకి చేర్చిన తరం కవుల్లో తిలక్ పేర్కొనదగిన వాడు?" అని అంటాడు కుందుర్తి దేవుడా/ రక్షించు నా దేశాన్ని పవిత్రుల నుండి పతివ్రతల నుండి పెద్ద మనుషుల నుండి పెద్ద పులుల నుండి/ నీతుల రెండు నాల్కలు సాచి బుసలు కొట్టే / నిర్దేతుక కృపా సర్పాల నుండి/ లక్షలాది దేవుళ్ళ నుండి పూజారుల నుండి వారి వారి ప్రతినిధుల నుండి / సిద్ధాంత కేసరుల నుండి శ్రీ మన్మధురు పరంపరల నుండి అంటూ ఈ దేశం అధోగతి పాలుగావడానికి ఎవరు కారణమో వివరిస్తాడు తిలక్. అమృతం కురిపించిన ఈ కవిది తెలుగు సాహిత్యంలో ఎన్నటికీ చెరిగిపోని సువర్ణ సంతకం. భౌతికంగా నేడు తిలక్ లేకపోయినా ఆయన సాహిత్యం సజీవంగా నిలిచి ఉంది.

"కవిత్వం అంతరాంతర జ్యోతిస్సేతుల్ని బహిర్గతం చెయ్యాలి
విస్తరించాలి చైతన్య పరిధి
అమృతం కురిసినా అగ్ని జల్లినా
అందం ఆనందం దాని పరమావధి"

అని తిలక్ కవిత్వం గురించి తెలిపిన ఆయన అభిప్రాయం తెలుగు సాహితీపరుల గుండెల్లో ప్రతిధ్వ నిస్తూ ఉంది. తిలక్ రాసిన అమృతం కురిసిన రాత్రి వచన కవిత్వంలో మహా కావ్యంగా నిలిచిపోయింది. అభ్యు దయం, అనుభూతి ప్రధానంగా కవితను రచించడంలో ఆయన ప్రత్యేకత గోచరిస్తుంది.

శ్రీశ్రీ :

జనచైతన్యానికి కవితా బావుటాలెత్తిన మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు. సామాన్య మానవుణ్ణి కవితా వస్తువు చేసుకొని, పీడితుల పక్షం వహించి ఐదు దశాబ్దాలకు పై కవితా జైత్రయాత్ర సాగించిన శ్రామిక పక్షపాతి అయిన కవి శ్రీశ్రీ. "మరో ప్రపంచం, మరో ప్రపంచం పిలిచింది. పదండి ముందుకు, పదండి తోసుకు పోదాం, పోదాం పైపైకి ! పదండి ముందుకు పదండి" అని ఉవ్వెత్తున లేచి బెబ్బులిలా గర్జించాడు. శ్రీశ్రీ మహాప్రస్థానంలోని కవితలు చదివి కవిలోకం నివ్వెరపోయింది. నిఖిడాశ్చర్యం ఆయన వంకే చూసింది. ప్రపంచ బాధని తన బాధని తన బాధగా చేసుకొని కదిలాడాయన.

శ్రీశ్రీ మహాప్రస్థానానికి ముందుమాట రాస్తూ "కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ-ప్రపంచానికి బాధ శ్రీశ్రీ బాధ" అంటాడు చలం. ఇది అక్షర సత్యం. "మహాప్రస్థానం ఈ శతాబ్దంలో వచ్చిన ఏకైక మహాకావ్యం"అంటాడు పురిపండ అప్పలస్వామి. ఇక ఆయన రాసిన "కవితా ! ఓ కవిత"అనే కవిత ఆయన కీర్తిని శిఖరాయమానం చేసిందనే చెప్పాలి. "కనీసం వేయి సంవత్సరాల చరిత్ర ఉన్న తెలుగు సాహిత్యంలో కవితను ఇలా నిర్వచించి, ఇంత కవితాత్మకంగా వర్ణించి, ఇంత అద్భుత సృష్టి చేసిన మరో కవి లేనే లేడు. యోగ్యతాపత్రం పేరుతో మహా ప్రస్థానం పుస్తకానికి 1940లో చలం రాసిన పీఠిక. తెలుగు సాహిత్యంలో వచ్చిన గొప్ప పీఠికల్లో ఇది ఒకటి. 18ఏట 1928లో 'ప్రభవ' అనే కావ్యాన్ని సంప్రదాయ పద్ధతిలో రాసి ప్రచురించారు శ్రీశ్రీ. "1950లో మహాప్రస్థానం మొదటిసారిగా ప్రచురితమైంది. ఇది ఆయన్ని మహాకవిని చేసింది.

"తరువాత మరో ప్రపంచం, ఖడ్గసృష్టి అనే కవితా సంకలనాలను వెలువరించారాయన. చరమరాత్రి పేరుతో కథల సంపుటి, రేడియో నాటకాలనూ రచించారు శ్రీశ్రీ. వరం వరం, అమ్మ, మేమే, త్రీఛీర్స్ ఫర్ వన్‌మెన్, మానవుడి పాట్లు, సౌధామిని (పురిపండా గేయాలకు ఆంగ్లానువాదం) గురజాడ, మూడు యాభైలు, వ్యూలు, రివ్యూలు, లెనిన్ రెక్క విప్పిన రివల్యూషన్, వ్యాసక్రీడలు, మరో మూడు యాభైలు, చీనాయానం, సిప్రాలి, శ్రీశ్రీ వ్యాసాలు, అనంతం (ఆత్మకథ) వంటివి గ్రంథాలను వెలువరించి సాహిత్యంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకొని, ఎవరూ చేరలేనంత ఎత్తులకు ఆయన ఎదిగారు. ఇక ఆయన రాసిన సినిమా పాటలు కూడా ఎంతో జనాదరణ పొందాయి. విప్లకవిగా, సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించినవాడిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయిత సంఘం స్థాపక అధ్యక్షుడిగా, సినిమా పాటల రచయితగా, హేతువాది మరియు నాస్తికుడిగా పేరు పొందిన మహాకవి శ్రీశ్రీ జూన్ 15, 1983న కన్నుమూశారు.

తెలుగు కవిత్వాన్ని మలుపు తిప్పిన మహాకవి. అభ్యుదయ కవిత్వానికి ఆద్యుడు శ్రీశ్రీ. ఆధునిక కవిత్వానికి వేదం లాంటి మహాప్రస్థానం రచించి మానవాభ్యుదయాన్ని ఆకాంక్షించిన మహాకవి. ఆకాశ మార్గంలో పయనిస్తున్న జగన్నాథ రథచక్రాలను భూమికి దింపిన దార్శనిక కవి. పద్యాన్ని విడిచి వచన పద్యాన్ని గేయ కవితను అందుకొని ఎన్నో కొత్త భావాలను ప్రవేశ పెట్టి ప్రజలను ఆలోచింపజేస్తున్న క్రాంతిమూర్తి. మార్క్సీయ సిద్ధాంతాలతో ప్రభావితుడై అదే భావధారతో ఉత్తేజమైన రచనలు వెలిగించిన విప్లవమూర్తి.

ఆరుద్ర :

తెలుగు సాహిత్య చరిత్రలో చెరిగిపోని సంతకం ఆరుద్రది. జీవితమంతా సాహిత్యంలోనే గడిపిన నిత్య సాహిత్య కృషీవలుడాయన. అభ్యుదయ రచయితల సంఘం వ్యవస్థాపకుల్లో ఆరుద్ర ఒకరు. దాదాపు అన్ని ప్రక్రియల్లో సాహిత్య సృజన గావించారాయన. అనితర సాధ్యంగా ఆయన సమగ్ర ఆంధ్ర సాహిత్యం (12 సంపుటాలు) వెలువరించారు. శ్రీశ్రీ తర్వాత యువతరంపై ఎక్కువ ముద్రపడిన కవిగా ఆరుద్ర పేరు పొందారు. నిరంకుశ నిజాం అకృత్యాల నేపథ్యంగా ఆయన రాసిన 'త్వమేవాహం' ఒక సంచలనం సృష్టించింది. "ఆరుద్ర శ్రీశ్రీకి వరసకు మేనల్లుడవుతాడు. త్వమేవాహం, సినీవాలి, గాయాలు-గేయాలు, కూనలమ్మ పదాలు, పైలా పచ్చీసు, ఇంటింటి పద్యాలు, ఎంచిన పద్యాలు, ఏటి కేడాది, శుద్ధ మధ్యాక్కరలు, శ్రీశ్రీతో కలిసి రుక్కుటేశ్వర శతకం, శ్రీశ్రీ వరదలతో కలిసి సాహిత్యోపనిషత్, మేమే వంటి రచనలు చేసి విమర్శకుల ప్రశంసలందుకున్నాడు.

ఆయన చేసిన అనువాదాలు, నాటికలు విమర్శకుల ప్రశంసలందుకున్నవే. ఆరుద్ర కొన్ని డిటెక్టివ్ నవలలూ రాశాడు. వీర తెలంగాణ విప్లవ గీతాలు (ఇంగ్లీషు నుంచి) వెన్నెల- వేసవి (తమిళం నుంచి) కబీరు భావాలు (హిందీ నుంచి) అనువదించాడు. ఉద్గీత, రాదారి బంగళా, సాలభంజికలు, సీతాకోక చిలుకలు వంటి నాటికలను

రాశాడు ఆరుద్ర. రాముడికి సీత ఏమౌతుంది, గుడిలో సెక్స్, ఆరుద్ర వ్యాసపీఠం, వేమన్నవాదం వంటివి ఆరుద్రలోని విమర్శకుణ్ణి చూపుతాయి. ఆరుద్ర భార్య రామలక్ష్మి కూడా రచయిత్రిగా ప్రసిద్ధురాలే. సాహిత్యమే ఊపిరిగా సాహిత్యంతో మమేకమై సాగిన ఆరుద్ర జూన్,4 1998న సాహిత్య లోకాన్ని వదిలి వెళ్ళిపోయారు. ఆరుద్ర అసలు పేరు భాగవతుల సదాశివ శంకరశాస్త్రి. తెలుగు సాహిత్యాన్ని 'సమగ్రాంధ్ర సాహిత్యం పేరుతో అనేక సంపుటాలుగా ప్రచురించిన వారు ఆరుద్ర. ఆయన పైలా పచ్చీసు, త్వామేవహమ్ వంటి కవితా సంపుటలు అభ్యుదయ సాహిత్య చైతన్యానికి దోహదపడుతున్నాయి. చరిత్రకందని అనేక అంశాలను సేకరించి వ్యాసం పీఠం పేరుతో ప్రచురించారు. ఆయన సినీగీతాల్లో కవితాముద్ర ఆలోచనకు పదును పెడుతూ అలరిస్తుంది. రాముడికి సీత ఏమౌతుంది'' అనేది ఆయన ధారావాహిక రచన.

నిరంతర సాహితీ సృజనతో తెలుగు సాహిత్యంలో నవ్యత్వాన్ని ప్రతిష్టించిన వారు ఆరుద్ర. ఆరుద్ర పేరు వినపడితే చాలు 'ప్రయోగశాలి' అని సమాధానం చప్పున స్ఫురిస్తుంది. ఆయన ప్రతి రచన సాధారణంగా ఉండదు. మేధకు బాగా పని కలిగిస్తుంది. ఆ ప్రయోగపు లత సాధనకు కూడా సరళమైన శైలిని ఎంపిక చేస్తారు. అరటిపండొలచి నోటికి అందించినట్టుగా ఉంటుంది. సామాన్య పాఠకునిలో కూడా సంచలనం సృష్టించడం ఆయన ప్రత్యేకత.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 6(2), June 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

గురజాడ కవిత – నవ్యత

– బొమ్మిడి వేంకట కృష్ణమాచార్యులు, పరిశోధక విద్యార్థి

తెలుగులో నవ్య సాహిత్యోద్యమానికి నాంది పలికిన నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు. ఈయన విశాఖపట్టణం సమీపంలోని రాయవరం గ్రామంలో 1862 సెప్టెంబరు 21న జన్మించాడు. బి.ఏ వరకు చదివిన గురజాడ అధ్యాపకుడిగా, డిప్యూటీ కలెక్టరు ఆఫీసులో హెడ్ గుమస్తాగా, చివరలో విజయనగర సంస్థాన పరిశోధకునిగా పనిచేశాడు. పాశ్చాత్య సాహిత్య అధ్యయన స్ఫూర్తితో తెలుగు సాహిత్యానికి అడుగుజాడగా నిలిచాడు. గురజాడ 1883లో సారంగధర ఇంగ్లీషు పద్య కావ్యం, 1910 లో తెలుగు తొలికథానిక అని చెప్పుకునే 'దిద్దుబాటు'ను 1897లో తెలుగు సాహిత్యంలో అజ రామరమైన 'కన్యాశుల్కం' నాటకాన్ని రచించారు. గిడుగు రామమూర్తిగారి వ్యావహారిక భాషోద్యమానికి ఆచరణపూర్వకమైన రచనగా కన్యాశుల్కాన్ని తీర్చిదిద్దాడు. 'ముత్యాల సరాలు' అనే సరళమైన కొత్త ఛందస్సులో రాసిన కవితలు నవ్యకవిత్వానికి వెలుగుబాటలు బిల్హణీయం, కొండుబొట్టియము నాటకాలు, వ్యాస చంద్రిక, మీ పేరేమిటి, మెటిల్డా మొదలైన కథలను రచించాడు. సార్వజనీనతకు తార్కాణమైన రచనలు చేసిన దార్శనికుడు గురజాడ అప్పారావు.

1910 నుంచి చివరి శ్వాస పీల్చే వరకూ గురజాడ సాహిత్య వ్యాసంగం బహుముఖంగా విస్తరించింది. మాత్రాఛందస్సులో ముత్యాల సరాలు మార్చి కవితా ఖండికలను వెలయించారు. సామాజిక వ్యవసథను చిత్రిస్తూ కథలు రచించారు. భాషా సాహిత్యాలు గురించి వాడుకభాష కావ్య భాష కావాలనే పట్టుదలతో వ్యాసాలు వ్రాశారు. జీవద్భాషను పరిరక్షించే ధర్మయుద్ధంలో గిడుగువారితో కలిసి పోరాడారు. ముందుతరాల వారి కోసం విద్యావిధానంలో పాఠ్యగ్రంథాల నిర్ణయంతో పండిత ప్రకాండుల వైఖరిలో రావలసిన మార్పులను గురించి ఉపన్యాసాలిచ్చి నివేదికలు సమర్పించారు. తన దిన చర్యలను మాత్రమేకాక తాను జీవిస్తున్న కాలానికి వ్యాఖ్యానం ప్రాయంగా డైరీలు వ్రాసు కున్నారు. తన మెదడులో మెదిలే భావాలను లేఖల ద్వారా మిత్రులకు ప్రముఖులకు తెలియజేశారు.

ముత్యాల సరాలు రచనతో గురజాడ తెలుగులో నవశకం ప్రారంభించారు. తన సాహిత్యం ఏ ప్రయోజనాల కోసం ఏ ఆదర్శాల కోసం ఏ జీవిత తత్వాన్ని ప్రతి పాదించడం కోసం, ఏ ప్రమాణాలను సాధించడం కోసం అంకితమయిందో గురజాడ స్వయంగా చెప్పుకున్నారు. తెలుగులో నవ్య రీతులకు నూతన ప్రమాణాలకు ప్రయత్నించిన మొదటి కవిని నేనే. నా కావ్య కళ నవీనం. కావ్య ఇతివృత్తాలు భారతీయ కవితలో నేను ఉత్తమ ప్రయోజనాలను ఉపలక్షించాను. జీవితాన్ని నూత్న దృక్పథంతో దర్శించి కథా కవితా రూపంలో దాని తత్వాన్ని అన్వయించడానికి ప్రయత్నించాను. నాకా కళల పట్ల జీవితం పట్ల కొన్ని ఆదర్శాలున్నాయి. అను మాటలు గురజాడ ఆత్మవిశ్వాసాన్ని ప్రకటిస్తున్నాయి.

గురజాడ రచించిన కవితా ఖండికలు 12 ఉన్నాయి. విశాలాంధ్ర ప్రచురణాలయం వారు ప్రచురించిన ముత్యాల సరాలు అనే సంపుటిలో 10 గురజాడ రామాదాసు ప్రచురించిన ముత్యాల సరములు చిన్న కథలు అనే పుస్తకంలో ఉన్న పంచమజార్జి పట్టాభి షేకాన్ని ప్రస్తుతించే గేయం ఒకటి విజయనగరం మహారాజా విజయరామగజపతి నిర్మించిన కోరుకొండ ను గురించిన గేయం మరొకటి కలిపితే మొత్తం 12 గేయాలవుతాయి.

1. డామన్ పితియస్ 2. లవణరాజు కల 3. కన్యక 4. పూర్ణమ్మ

డామన్ పితియస్ గ్రీకు కథా వస్తువు ఆధారంగా ఆదర్శమైత్రిని బోధించే కథాత్మక ఖండకావ్యం డామిన పితియస్. సుఖసంతోషాలు పంచుకోవడానికి బంధువులు చల్లగా జారుకుంటారు. సుఖాల్లోనే కాక కష్టాల్లోను భాగం పంచుకొని అవసరం వచ్చినప్పుడు ప్రాణమిచ్చే మిత్రుడే నిజమైన మిత్రుడు. త్యాగమనేది ఉత్తమ ఆదర్శమే కావచ్చు. త్యాగమైనా జీవిత వాస్తవానికి దూరం కాకూడదు. త్యాగం చేయవలసిన వ్యక్తి వివాహితుడైతే అందుకు అర్ధాంగి అంగీకారం పొందడం అవసరమని పితియస్ సతీమణి ద్వారా గురజాడ వ్యక్తం చేస్తాడు. ఆమె కొన్ని మౌలికమైన ప్రశ్నలు వేస్తుంది. ఆమె మాటలు రాజుకు కూడా కనువిప్పు కలిగిస్తాయి. చావు నిత్యం తాను చచ్చి తన మిత్రుడు డామను బ్రతికితే ప్రజలకు మేలు కలుగుతుంది.

బ్రతికి చచ్చియు ప్రజలకెవ్వడు
బ్రీతి కూర్చినో వాడెధన్యుడు అని భావిస్తాడు

పితియస్ చావు నిత్యమని ఎప్పుడైనా ఒక్కటేనని చావ సిద్ధపడేవారెవరైనా ఉంటారా ? దేనికైనా సమయం సందర్భం ఉంటుంది కది మొన్నటి అన్నం ఈ రోజు తినగలమా అని ప్రశ్నిస్తుంది. పితియస్ భార్య. మనిషే చావే రాజుకి ఇష్టమైన రోజూ ఎందరు చావడం లేదూ ఆ చావులతో ఆయనకు తృప్తి లేదా తప్పు ఒకచోట దండన మరొక చోటనా అది వొప్పే అని రాజుకుతోస్తే డామనుకు బదులు తన ప్రాణమిస్తానని ఆమె అంటుంది. ఆమె మాటలు విని రాజు

విద్యలందలి మాయమర్మము
దిద్ది చెప్పిందబల యొకతె
విద్య లెరుగని ప్రేమ భారమును వింతగా చూపెన్'
'వినగ తగినది వింటి నిచట
కనగ తగినది కాంచి నాడను
మనుజులిద్దరు మగువ యొక్కతే
మాన్యులీ జగతిన్'

అని ప్రస్తుతిస్తాడు.

అలఘు రాజ్యం కంటే ప్రేమ సంపద గొప్పదనే సత్యాన్ని రాజు గ్రహిస్తాడు.

లవణరాజు కల :

జ్ఞానవాశిష్టంలోని లవణోపాఖ్యానం ముడి పదార్థంగా విరచితమైన కథా కావ్యం లవణరాజుకల. ఈ కథ ఆధారంగా గురజాడ అనుభూతిని విశ్లేషించి చెప్పలేని శుష్క పాండిత్యాన్ని నిరసిస్తున్నారు. వర్ణధర్మ ముఖ్యంగా అంటరాని తనం మానవుడు సృష్టించిన అధ్మరమని కేవలం ఒక కులంలో పుట్టినంత మాత్రాన జ్ఞానం అల వడదని జ్ఞానం ఒక జాతి గుత్త సొత్తు కాదని గురజాడ సందేశం. లవణుడు ఇంద్రజాలికుడిచ్చిన ఉత్తమాశ్వాన్ని అధిరోహించి వింతలో కాలు తిరిగి జనాంతర బంధాలు వింత అనుభూతులు పొంది జననాంతర బంధాలు వింత అనుభూతులు పొంది ఏడు నిమిషాల్లో ఏడులెన్నో గడప తిరిగివస్తాడు. ఆ అనుభూతుల నుంచి వేరుపడలేక పటు విషాద సమాకు లేక్షణుడై స్వప్న వృత్తాంతాన్ని కొలువులోని వారికి వినిపిస్తాడు. అడవిలో మాలేతకు లవణునికి జరిగి సంభాషణలో వర్ణధర్మం అధర్మధర్మమని మలిన మేమాల కాని మాలిన వృత్తులు చేసేవారు కారని మంచి చెడ్డలు అనేవి రెండే కులములని వివరిస్తాడు.

''మలిన వృత్తులు మాలవారని
కలుము వేర్చిన బలియు రొకదే
శమున కొందరి వెలికి దోసిరి మాలినమే మాల మంచి
చెడ్డలు మనుజులందున

యెంచి చూడగ రెండె కులములు మంచియన్నది మాలయైతే మాలనే అగుదున్, గాంధీ మహాత్ముని కంటే ముందుగానే అస్పృశ్యతలోని అక్రమాన్ని గుర్తించిన సంస్కర్త గురజాడ.

కన్యక :

కన్యక, పూర్ణమ్మ రెండు విషాదాంత ఖండ కావ్యాలు. ఈ రెండు స్త్రీలోకాన్ని చైతన్యవంతం చేయడానికి ఉద్దేశించిన కావ్యాలు. సమాజంలో దుర్మార్గుల

దౌర్జన్యానికి మానప్రాణాలు పోగొట్టుకున్న ఎందరో మానవతుల దీనగాథలు ఆయన విన్నారు. ప్రతి ఆడది కత్తి పట్టడం నేర్చుకోవాలి లేనిచో స్త్రీ తన శీలాన్ని కాపాడుకోవడం కష్టం. స్త్రీ మేలు కోవాలి ఎదురించాలి. తిరగబడాలి అన్నారు. గురజాడు. ఈ దృష్టితో కన్యక కావ్యాన్ని రచించారు. పాలకుడైన రాజు విశృంఖలత్వానికి ఆహుతయిన అభిమానవతి కన్నీటి కథ కన్యక. పాలకుడే కాముకుడైతే స్త్రీకి రక్షణ లేదు. ప్రజలకు శాంతి లేదు

"రాజు తలచిందేను ధర్మం
రాజు చెప్పిందెల్ల శాస్త్రం" అని నిరంకుశ వైఖరికి కాలదోషం పట్టింది.

శెట్టి కూతురు కన్యక కన్ను చెదిరే అందమోమెది. ఆమెపై నగరపాలకుని కన్నుపడింది. నడి వీధిలో ఆమెను పట్టడానికి రాజు యత్నిస్తాడు. అతనికి ఎదురు చెప్పలేని నిస్సహాయ స్థితిలో ఉంది వైశ్య సంఘం. రాజు దౌర్జన్యానికి గుణపాఠం చెప్పడానికి సిద్ధపడింది కన్యక. గుడిలో గుండం సిద్ధంగా ఉంది. మానవ రక్షణ కోసం మంటల్లో దూకడానికి మందు వైశ్య జాతిని వెన్నుతట్టి కర్తవ్యాన్ని బోధిస్తుంది కన్యక. విద్య వీరత్వ లేని జాతి అందరికీ లోకువే

"విద్య నేర్చినవాడు విప్పుడు
వీర్యముండిన వాడు క్షత్రియు
డన్న పెద్దల ధర్మపద్ధతి
మరచి పదవులకై
ఆశచేయక కాసువీసం
కలిగి వుంటే చాలు ననుకొని
వీర్య మేరుగక విద్య నేర్చక
బుద్ధి మాలినచో
గలగవా యిక్కట్లు,?"

అని ప్రశ్నిస్తుంది. బుద్ధిబలం బాహుబలం పెంచుకొని రాజులలో రాజులై బ్రతకండని ప్రబోధిస్తుంది. కన్యక ద్వారా గురజాడ చేసిన ప్రభోదం కేవలం వైశ్య జాతికే కాదు. భారతజాతి కంతటికే వర్తించేది. పారతంత్ర్యంలో కుములుతున్న జాతిని మేల్కొల్పడం ఆయన ఆశయం. భారతీయులు స్వాభిమానులై స్వాతంత్ర్యాన్ని సాధించాలని వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోవాలని ఆయన కోరిక.

ఈ కావ్యంలో గురజాడ ఏ జాతికి సాహస పౌరుషాలను ప్రబోధించారో ఆజాతి చరిత్రను సృష్టించింది. ఆ ధర్మాన్ని అక్రమాన్ని అసత్యాన్ని ప్రతిఘటించి అసమాన ధైర్య సాహసాలను ప్రదర్శించి గాంధీ మహాత్ముడు స్వాతంత్ర్య ప్రదాతగా జాతిపితగా కీర్తి పొందాడు. ఆంధ్రుల కోసం ఆత్మత్యాగం చేసి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు కారణభూతుడయ్యడు.

పూర్ణమ్మ :

కాసుకోసం కన్యల నమ్ముకొనే దురాచారాన్ని ఇతి వృత్తంగా స్వీకరించి కన్యాశుల్కం రచించిన గురజాడ అదే విషయాన్ని స్వీకరించి ముత్యాలసరాలు పూర్ణమ్మ కథగా రూపొందించారు. తెలుగు ప్రజల వాడుకలో ఉన్న తేట మాటల తీపిని వాడినీ ఈ కావ్యంలో కళాత్మకంగా ప్రదర్శించారు. మత సాంప్రదాయాల ముసుగులో సాగుతున్న దౌష్ట్యాన్ని బహిర్గతం చేశారు. మేలిమి బంగరు మెలతలు, కలువల కన్నుల కన్నెలు తల్లులు గన్న పిల్లలు ఆటల పాటల పేటికలు, కమ్మని మాటల కొమ్మలు అమ్మల గన్న అమ్మలు" అందరూ ఈ కథకు శ్రోతలు ఈ కథను అందరూ వినాలని ఆహ్వానిస్తున్నారు. కాసుకులోబడి తల్లిదండ్రులు కన్నబిడ్డలను ముసలి వగ్గులకు కట్టబెట్టి వారిని మృత్యువుకు అప్పజెప్పు తున్నారు. పూర్ణమ్మ పుత్తడిబొమ్మ ఈ దురాచారానికి పూర్ణాహుతి అయింది. ఎందరు పూర్ణమ్మలు ఈ కర్క శత్వానికి బలి అవుతున్నారో స్త్రీలోకం గ్రహించాలి. వరి గుండెలు ద్రవించాలి. వారు మేల్కోవాలి అని గురజాడ సంకల్పం. వాడుక మాటల్లో మాత్రాఛందస్సులో గంభీర భావాలు వ్యక్తం చేయవచ్చునని ఈ కావ్య ఖండికలో నలుగురు కూచొని నవ్వేవేళల నా పేరొకతరి తలవండి. అంటుంది పూర్ణమ్మ. అది ఆమె చివరి కోరిక. పూర్ణమ్మ

పేరు తలచుకోవడం తమ బిడ్డలలో ఒకరికి ఆమె పేరు పెట్టుకోవడం ఆమె అన్నలు తమ్ములు చేయవలసినపని రసహృదయులు సంస్కార ప్రియులు పదే పదే మననం చేయ దగ్గ కావ్యం గురజాడ వారి పూర్ణమ్మ.

మరులు ప్రేమని మది దలంచకు ;
మరులు మరలును వయసు తొడెనె ;
మాయ, మర్మములేని నేస్తము
మగువలకు మగవారి కొక్కటె
బ్రతుకు సుఖమును రాజమార్గము.
ప్రేమ నిచ్చిన ప్రేమ వచ్చును.
ప్రేమ నిలిపిన ప్రేమ నిలుచును.

గురజాడ స్త్రీ పురుషుల మధ్య అన్యోన్యమైన ప్రేమను ఆశించాడు. అది లేని జీవితాలు ఏనాటికైనా వ్యర్థమే. "ప్రేమించాలి- ప్రేమించబడాలి" అనే సార్వకాలిక ప్రేమైక సత్యాన్ని ఆనాడే చెప్పాడు. ప్రేమ శారీరక పరిధుల్ని దాటి మానసిన ఆవరణలోకి ఎదగాలని తపించిపోయాడు. ఆ తపనలో భాగంగానే ప్రేమికుల మధ్య, భార్యభర్తల మధ్య ఉండాల్సింది ప్రేమ మాత్రమేనని ఆకర్షణ, మోహం కాదని చెప్పాడు. 'కాసుల' సంపదకు, బంగారానికి ప్రతీక. మానవులందరికి సంపదపట్ల సొమ్ములపట్ల వ్యామోహం అధికంగా ఉంటుంది. అంతకుమించిన సంపద, కాసుల 'ప్రేమ' అని చెబుతూ, అదే జీవితాంతం నిలిచి ఉండే గొప్ప సంపదగా తెలుపుతాడు గురజాడ. మానవ సంబంధాల్లోని ప్రేమ భావనను ఆనాడే ఎంతో ఉదాత్తంగా నిర్వహించిన కవిత 'కాసుల'.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 6(2), June 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఆధునిక కవిత్వం – బహుజనుల వృత్తి జీవితం

– ఎం. కులెంకొండయ్య, పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, యోగి వేమన విశ్వవిద్యాలయం

ఆధునిక కవిత్వం :

తెలుగు సాహిత్య చరిత్రలో కవిత్వానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. మొదట దేశీ కవితా రూపంలో ఉన్న తెలుగు కవిత్వాన్ని గ్రంథస్థం చేసిన నన్నయ కవితా లోకానికి మూలపురుషుడు అయ్యాడు. ఆ నన్నయ నుండి నేటి వరకూ తెలుగు సాహిత్యానికి కవిత్వం ఒక మకుటముగా నిలిచివుంది. మొదట్లో తెలుగు కవిత్వంలో వైదిక సంప్రదాయాలకు సంబంధించినవీ, పురాన ఇతిహాసాలకు సంబంధించినవీ, ప్రభువుల ప్రాపకానికి సంబంధించినవే ఎక్కువుగా వచ్చాయే కానీ సామాన్య ప్రజానికాన్ని పట్టించుకున్న భోగట్టా ప్రాచీన కవిత్వంలో ఎక్కువుగా కన్పించదు. అంతే కాకుండా కవిత్వానికి నియమ నిబంధనలు ఏర్పరచి, కొంతమంది రాసిందే కవిత్వమని చెప్పకొని వచ్చారు. ఆధునిక యుగం వచ్చే సరికి ఈ నియమ నిబంధనలు తెగిపోయి అందరికి కవిత్వం అందుబాటులోకి వచ్చింది. ఈ ఆధునిక తెలుగు కవిత్వం 19వ శతాబ్దం చివరి భాగంలో ప్రారంభ మయిందని, దీనికి నాంది పలికిన వారు రాయప్రోలు వారని విమర్శకుల అభిప్రాయం. ఈ ఆధునిక కవిత్వం రావడానికి సి. నారాయణరెడ్డిగారు కొన్ని హేతువులు పేర్కొన్నారు. అవి సంఘసంస్కరణ, ఆంగ్లవిద్యావ్యాప్తి, పత్రికారచన, వ్యావహారిక భాషోద్యమం, స్వదేశీ యోద్యమం వంటివి హేతువుల. ఈ హేతువులతో 20వ శతాబ్దంలో వచ్చిన సంఘసంస్కరణోద్యమం ఆధునిక తెలుగు సాహిత్యాన్ని ఒక్క సారిగా మలుపు తిప్పి పలురకాలైన మార్పులకు నాంది పలికింది. అక్కడ నుండి ఆధునిక తెలుగు సాహిత్య జగత్తులో గణనీయమైన మార్పులకు, చేర్పులకు లోనై అనేక ఉద్యమాలు వచ్చాయి. అన్ని ఉద్యమాలు ఆధునికత, సమకాలినత, సంస్కరణ దృష్టితో వచ్చినవే. వాటిలో ప్రధానంగా భావకవిత్వం, అభ్యుదయ కవిత్వం, విప్లవ కవిత్వం, స్త్రీవాద కవిత్వం, దళితవాద కవిత్వం, బహుజనవాద కవిత్వం వంటివి కవిత్వోద్యమాలు వచ్చాయి. ఈ ఉద్యమాలకు కవిత్వం ఒక వేదికగా మారడంతోపాటు, ఆ రెండింటికి మధ్య అవినాభావ సంబంధం ఏర్పడి కవిత్వం విస్తారంగా వెలువడింది. కవిత్వం ద్వారానే ఉద్యమాలు ప్రచారానికి, ఉద్యమాలు ఊపందుకునేందుకు దోహదం చేశాయని చెప్పవచ్చు.

బహుజనవాద కవిత్వం :

హైందవ మతం ఎంత గొప్పదో అందులో ఉన్న కుల వ్యవస్థ అంత నీచమైనది. ఈ కుల వ్యవస్థ ఎన్నో వేల సంవత్సరాల నుండి సమాజంలో పాతుకొనిపోయి, మనువాదం కారణంగా హైందవ సమాజ మొత్తానికి విస్తరించింది. ఈ కుల వ్యవస్థ తీరును చూపి అగ్ర కులాలవారు తమ స్వార్థం కోసం, రాజకీయంగా ఎదగడానికి, ఆర్థికంగా ఎదగడానికి కొన్ని కులాలను అక్కున చేర్చుకొని, మరికొన్ని కులాలను కిందకు అణగద్రొక్కారు. అంతేకాకుండా వారి సంపదను బలవంతంగా లాక్కొనే స్థాయికి చేరారు. పుట్టిన ప్రతి వ్యక్తికి కుల వ్యవస్థ ఇలా ఉంటుందని చెబుతూ నువ్వు ఫలాన పనిని మాత్రమే చేయాలనే శాసనం చేసే స్థాయికి చేరారు. అలా ఎన్నోవేల సంవత్సరాల నుండి అగ్రకులాల నుండి నీచంగా, హీనంగా చూడబడుతూ, వారికి దళిత బహు జన కులాలు బానిసలుగా ఉన్నారు. ఆధునిక యుగం వచ్చేసరికి పూలే, అంబేద్కర్ వంటి వారి ఆలోచనలు స్ఫూర్తిగా తీసుకున్న మేధావులు, ఉద్యమకారులు అగ్రకులానికి ఎదురు తిరిగారు.

హైందవ సమాజంలో ఉండే స్త్రీ వివక్షను ప్రశ్నిస్తూ, సమాజంలో జరిగిన వికృత సంఘటనల ఫలితంగా

తెలుగునాట 1985 తర్వాత అస్తిత్వ ఉద్యమాలైన స్త్రీవాద, దళితవాద ఉద్యమాలు వచ్చాయి. 1985లో వచ్చిన అస్తిత్వ ఉద్యమాలలో దళిత ఉద్యమం ఒకటి. దళితులంటే ఎవరు అనే ప్రశ్నకు మనువాద భావజాలం కింద నలిగిపోయిన వారందరూ దళితులే అనే అభిప్రాయముతో ఎస్.సీ, ఎస్.టీ, బి.సి., మైనార్టీ వర్గాలకు చెందిన కవులంతా ఏకమయ్యారు. దీనికి తోడుగా కార్షిరాం కూడా ఎస్.సీ., ఎస్.టీ., బి.సి.కి చెందినవారు దళితులు అనే అభిప్రాయం చెప్పడంతో దళితవాదానికి మరింత బలాన్ని ఇచ్చింది. ఈ క్రమంలోనే దళిత ఉద్యమం ఉధృతంగా సాగి, చిక్కనవుతున్న పాట, పదునెక్కిన పాట, చిత్తరువు వంటి కవితా సంకలనాలు వచ్చాయి. ఈ సంకలనాలలో దళిత గొంతులో బి.సి.లు తమ గొంతును విన్పించారు. తర్వాత కాలంలో సతీష్ చందర్ ఎస్.సి., ఎస్.టి., బి.సి.లు వేర్వేరని సూత్రీకరించడంతో దళితవాదంలో ఉన్న బి.సీలు మిత్ర వైరుద్యంతో వేరు పడ్డారు. బహుజన సాహిత్యం రావడానికి ఇది మేలు చేసింది. ఈ క్రమంలో జాలురు గౌరీశంకర్ సంపాదకత్వంలో వచ్చిన తొలి బి.సి. కవితా సంకలనం ''వెంటాడే కలాలు - వెనుక బడిన కులాలు' (2001) వచ్చింది. బహువచనం, మేమే, మొగి వంటి కవితా సంకలనాలు కూడా వెలువడ్డాయి. ఈ సంకలనాలలో జూలూరు గౌరీశంకర్ గారు చెప్పిన ''బి.సి. కులాల ఊసులు, బాధలు, కష్టాలు, ఆశలు, కన్నీళ్లు, ఆశయాలు, ఆనందాలు, తమ కలపోతలు, తలపోతలు, తమ చేతివేళ్ళు సృష్టిస్తున్న సమస్త సంపదలు, తమ నీడలు, తమ ఆలోచనల అగ్నులు మొదలైనవి బహుజన కవిత్వంలో ప్రతిబింబిస్తాయి.

బహుజనుల వృత్తి జీవితం :

దేశ జనాభాలో బి.సి.లు సగానికి పైగా ఉన్నారు. వీరు అనాదిగా వస్తున్న తమతమ కులవృత్తులను నమ్ముకొని తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఈ కులవృత్తులను ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

1. వ్యవసాయానికి సంబంధించిన కులవృత్తులు
2. వ్యవసాయేతర సంబంధించిన కుల వృత్తులు

ఈ కులవృత్తులు మూలంగా బి.సి.లు అగ్రకులాల నుంచి చీదరింపుతో, చాలి చాలని ఆదాయంతో దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు. ఈ బి.సి. కులవృత్తుల గురించి, వారి జీవితాన్ని గురించి బహుజన కవులు తమ తమ కవిత్వంలో ఆవిష్కరించారు.

'మీ మైల బట్టల మూటల్ని మోసి మోసి
మా ఎన్ను పూస కాల్చిన సలాకలెక్క జివ్వునంగి పోయినంక
మీ లెక్క నిటారుగ నడిస్తందుక్కు మాకెన్నెవికేడుంది... బాంచెన్...
మా పిల్లా జెల్లా ముసలీ ముతకాయింటిల్లిపాదీ
సాకిరేవునే బత్కుదెరువుగా నమ్ముకున్నోలం''

(పి.సి. రాములు-యాదుంచు కోండ్రి...)

ఈ కవితలో పి.సి. రాములు బట్టలు ఉతికి జీవనాన్ని గడిపే రజకుల జీవితాన్ని ఆవిష్కరించారు. మైలబట్టల మూటల్ని మోసి మోసి ఎన్నుపూస కాల్చిన సలాక అయిందని చెప్పడంలోనూ, వారి ఇంటిల్లిపాది మొత్తం సాకిరేవునే తమ బతుకు తెరువుగా చెప్పడంలోను రజకుల జీవితాన్ని ఆవిష్కరించారు.

''పొత్తిగుడ్డల్కాన్నుంచి కాటిక్కాళ్ళు సాపినోల్ల పీతిగుడ్డల్దాకా
సీరపేన్లువడ్డ మీ అంటుముట్టు మైల్నంతా సాపుజేసి, సలవజేసి
నీరుకాయ గుడ్డపేగ్గుసుక గతిలేనోల్లం
మీ బారసాల్లకీ పెళ్ళిల్లకీ పండ్గలకీ పబ్బాలకీ
మా బొక్కల సున్నంతో మీ యింట్ల కెల్ల ఏసి తెల్ల మొగ్గాలతో మిగిలేటోల్లం''

(పి.సి. రాములు - యాదుంచు కోండ్రి...)

రజకులు పుట్టిన బిడ్డ నుండి కాటికి కాళ్ళు సాపిన ముసులోళ్ళ దాకా వారి పీతిగుడ్డలను శుభ్రం చేసేవారు.

అంతేగాకుండా ఆసామి ఇంట్లో అంటుగాని, ముట్టుకాని వచ్చినా గుడ్డలతోపాటు ఆ యింటి మైలంతా శుభ్రం చేసేవాళ్ళు. ఇన్ని చేసినా వీరికి కట్టుకోవడానికి బట్టలు లేవని పి.సి. రాములు రజకుల పక్షాన ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా పెళ్ళిళ్ళు జరిగినా, పండుగలు వచ్చినా దివిటీలు కాని లైట్లు మోసేది వీరే. ఇన్ని చేసినప్పటికి ఈ రజకులకు సమాజంలో సరైన గౌరవం లేదని ఈ కవిత ద్వారా మనకు అర్థమవుతుంది. 'ఎట్టితల్లి" మరో కవితలో వేముల ఎల్లయ్య గారు రజక జీవితాన్ని కొంత ఆవిష్కరించారు.

"మొలకు ముస్తాదు కట్టి
చెట్టుకు మోకెసి
బతుకులో ఒక్కొక్క ఆశ
ఒక్కొక్క అంగై పాకుతూ రక్తం ముద్దవుతున్నాం
మొట్టు తాడు మీద ఆగి
గీత కత్తి నూరుకొని
గెలల్లో కల్లు పూటని తడుముకొని
మెరల్ని తీసి
రేపటికి పదును పెడతాం
మా పటవలోని కల్లులో
ఆ రోజు జీవితాన్ని చూసుకుంటాం"
(కొంపెల్లి వెంకట్ - ముస్తాదులు కదులుతున్నాయి...)

ఈ కవితలో కొంపెల్లి వెంకట్ గారు తరతరాల నుంచి కల్లుగీతనే తమవృత్తి గీతగా భావించిన గీత కార్మికుల జీవనాన్ని గురించి చక్కగా చెప్పారు. ప్రధానంగా వీరు ఈత, తాటి చెట్ల నుండి కల్లు గీయడంతో కానీ, దింపడంలో కానీ తమ రక్తాన్ని తర్పణం చేస్తూ ఊరం తంటికి దాహాన్ని తీర్చేవారు. కొన్ని సందర్భాలలో చెట్టుపై నుండి పడి తమ ప్రాణాలను కోల్పోతున్నారు. కనుకనే వెంకట్ గారు తమను "ఆకాశంలో మృత్యువుతో యుద్ధం చేసే కులవీరులం మేము" అని చెప్పుకోవడం విశేషం.

"రకం కట్టేది మేమైతే
చెట్టు మీద జులం వాడిది
కల్లు గీసేది మేమైతే
ముంతమీద ధర ముద్రించేది వాడు
ఆపై అబ్కారోడి నిఘా
.....
కల్తీ చేసేది దళారోళ్ళయితే
కల్తీకులమని పేరు మోసేది మేము"
(కొంపెల్లి వెంకట్ - ముస్తాదులు కదులుతున్నాయి...)

గీత కార్మికులు ఎన్నో ప్రయాసాలతో చెట్టెక్కి కల్లు దింపినా, ఆ కల్లు ముంత ధరను నిర్ణయించే హక్కు వీరికి లేదని, ఆ ధరను నిర్ణయించేది వేరేవాళ్ళు. అంతే కాకుండా వీరిపై దళారీ వ్యవస్థ చేసే మోసం కారణంగా తమకు కల్తీ కులమని పేరు వచ్చిందని కొంపెల్లి వెంకట్ గారు తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఇలా తమ కులవృత్తిపైన జరిగిన తీరును నిరసిస్తూ మాలో కసి తాటిపీచై రగులుతుందని" అనే తిరుగుబాటును వ్యక్తం చేశారు.

"చేపల తట్ట మోస్తూ అమ్మ
వంటినిండా నీసు నింపుకొని
ఉప్పుచారలతో మెరుస్తూ
తీరం వెంట నడుస్తుంది సముద్రంలా
నీటి మీదికి వెళ్ళిన అయ్యని చూస్తూ
తిరిగి రాకై అమ్మ కళ్ళు 'జెన' ఇడుస్తున్నవి"
(ఎం. వెంకట్ - 'గంగమ్మ' కవిత)

చేపలు పట్టడమే తమ కులవృత్తిగా భావించి, తమ జీవనాన్ని గడుపుకునేవారు బెస్తకులస్తులు. వీరు నిత్యం చేపల వేటకై సముద్రయానం చేస్తూ ఎన్నో ఆటుపోటులు అను నిత్యము ఎదుర్కొంటారు. కొన్ని సార్లు ప్రకృతి విపత్తుల వలన తమ ప్రాణాలు కోల్పోతుంటారు. ఎం. వెంకట్ రాసిన గంగమ్మ కవితలో బెస్తస్త్రీ దేహ వర్ణన ఉంది. చేపల వేటకై వెళ్ళిన తన భర్త రాకకై కళ్ళు 'జెన' ఇడుస్తున్నదని చెప్పడంలో చేపల వేటకై నీటి మీదికి వెళ్ళిన తన భర్త క్షేమంగా వస్తాడా? రాడా? అనే దిగులు ఉంది. వీరి సముద్రవేట ఎన్నో ప్రయాసలతో కూడి

ఉంటుంది. ఎన్నో ప్రకృతి శక్తులను ఎదుర్కోవలసి ఉంటుంది. ఇది ఒక రకంగా మృత్యువుతో పోరాటమే. ఈ కవితలోనే

"మీకు ఏమన్నా పంటభూములున్నాయా" అని లేదు సముద్రముంది" అంది అమ్మ అమాయకంగా"

అని చెప్పడంలో ప్రకృతి శక్తుల వలన వారి కొంప గూడు పోయి వేరే వృత్తి లేక తమ జీవితాలు దీనస్థితిలోకి వెళ్ళిపోతాయని కవి స్పష్టం చేశారు. బెస్తకుల జీవితాన్ని గురించి అంబటి వెంకన్న రాసిన "సముద్రాలే తూకంలోకి పొర్లినా" అనే కవితలో కూడా కన్పిస్తుంది. బెస్తవాళ్ళు ఎన్నో ఆటుపోట్లు అనుభవించి మత్స్యసంపద తెచ్చినా మధ్యలో ఉండే దళారీ వ్యవస్థ చేసే దోపిడి విధానాన్ని గురించి ఎం. వెంకట్ రాసిన "గంగమ్మ" కవితలోనూ, అంబటి వెంకన్న రాసిన "వల ఏరియ్యక ముందే" అనే కవితలోను కన్పిస్తుంది.

"కుంపటి మా ఇళ్ళకు వెలుగు
మా చీకటి బతుకుల నావకు దిక్సూచి
అది మా నాయనకు ప్రతీక. మా తాతకు ప్రతీక
మా తరతరాల వారసత్వాల కులవృత్తికి చిత్రిక
ఆమాటకొస్తే...
మా కులం మొత్తానికే సజీవ సంకేతం
కుంపటి మాకు జీవితాన్నిస్తుంది
.....
ఈ సమస్త విశ్వం తిరిగేది
మా కూసాలోళ్ళ కుంపటి చుట్టే
అది నిరంతరం మండే అగ్నిగోళం
(కుంపటి - బాణాల శ్రీనివాసరావు)

ఈ కవితలో కంసాలి కులవృత్తి ప్రతీక అయిన కుంపటి గురించి బాణాల శ్రీనివాసరావు చక్కగా వివరించారు. ఈ కుంపటే తమ కుల బతుకుల నావకు దిక్సూచి. ఈ కుంపటి తరతరాల నుంచి వారసత్వంగా వచ్చి, వారి కుల మొత్తానికే ఒక సంకేతంగా మారిందన్నారు. కవి ఈ కుంపటి చుట్టే సమస్త విశ్వం తిరుగుతుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. మానవ నాగరికత మొదట్లో రకరకాల వస్తువులు ఈ కుంపటి నుంచే పుట్టాయి. ఒకరంగా ఈ కుంపటే నాగరికతకు చిహ్నం కావచ్చు.

"మా నాయన దుకాణంలో కూర్చుంటే
పనిముట్లు రకరకాల రాగాలు పలుకేవి
జాతికారు పాడే జావళీలతో
పట్టుకారు చేసే పదనిస లయల్తో
పట్టెడు మొద్దు అందించే కాంగో మోతల్తో
కమ్మెచ్చు తీగల గిటారు నాదాల్తో
డొక్కురాయి చేసే డోలు దరువుల్తో
ఎప్పుడు చూసినా ఏవో కొత్త రాగాలల్లుతున్న
సంగీతకారుడిలా కనిపించే మా నాయన"
(కుంపటి కవిత - బాణాల శ్రీనివాసరావు)

ఈ కుంపటి కవితలో కంసాలి వృత్తిలో ఉండే పనిముట్లైన జాతికారు, పట్టకారు, పట్టెడు మొద్దు, కమ్మెచ్చుతీగ, డొక్కురాయి వంటివి పరిచయం చేశారు. వాళ్ళ నాయన దుకాణంలో కూర్చొని వివిధ ధ్వనులు చేస్తూ ఏవో కొత్త రాగాలల్లుతున్న ఒక సంగీతకారుడని చెప్పడంలో కవి తన తండ్రి కులవృత్తి గురించి తెలియజేశారు. ఈ కుంపటి నుంచే నిప్పు కణికలు సూర్య పుష్పాలని, అందులోనే మెరుపులను, ఉరుములు ఉంటాయని తెలియజేశారు. ఆ కుంపటి గురించి, తన తండ్రి చేసే కులవృత్తి గురించి బాణాల శ్రీనివాసరావు కుంపటి కవితలో చక్కగా ఆవిష్కరించారు.

బహుజన కవిత్వంలో ఇతర బి.సి. కులాలైన చేనేత కులవృత్తిపై తాతకో నూలు పోగు, మంగలి కులవృత్తిపై గోరు కల్లు, కొండమంగలి కత్తి, కలను సానబెట్టుకుంటూ, కుమ్మరి కులవృత్తిపై కొలిమి, కల్ములు, కరిమింగిన వెలగపండు, యాదవ కులంపై గొంగడి, గొల్లకూత, నేను గొర్రెల్ని కాస్తుంటాను, పాములోళ్ళమై పాములోళ్ళ పిల్ల మొదలైన కవితలో వివిధ కులాలకు చెందిన బి.సిల

గురించి వారి వృత్తి జీవితాన్ని బహుజన కవులు తమ కవితల ద్వారా ఆవిష్కరించారు. ఈ బి.సి. కులాలు అనాది నుండి సాంఘికంగా, రాజకీయంగా, ఆర్థికంగా దుర్భర జీవితాన్ని గడిపారు. స్వాతంత్ర్య అనంతరం వచ్చిన మురళీ కమీషన్, మండల్ కమీషన్ రాకతో ఇప్పుడిప్పుడే వారి జీవితాలు మెరుగవు తున్నాయి.

ఆధార గ్రంథాలు :

1. ఆధునిక తెలుగు సాహత్యంలో విభిన్న ధోరణులు - కె.కె. రంగనాథాచార్యులు
2. ఆధునిక తెలుగు కవిత్వం తీరు తెన్నులు - జె. బాపురెడ్డి
3. తెలుగులో ఆధునిక కవితారీతులు - ఆచార్య మద్దూరి సుబ్బారెడ్డి
4. తెలుగులో కవిత్వోద్యమాలు - తెలుగు అకాడమి
5. బహుజన సాంస్కృతిక విప్లవం - భూపతి నారాయణ మూర్తి
6. బహుజన వాదం - తాళ్లూరి లాబన్ బాబు
7. తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు - ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న
8. చిక్కనవుతున్న పాట - జి. లక్ష్మీనరసయ్య, త్రిపురనేని శ్రీనివాస్
9. పదునెక్కిన పాట - జి. లక్ష్మీనరసయ్య
10. బహుజన విముక్తి ఉద్యమం - ఒక అవగాహ - బుకర్

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 6(2), June 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలంగాణ యక్షగానాల్లో కరుణరసము

- కె. సురేఖ, తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీకళాశాల హయత్ నగర్, జిల్లా. రంగారెడ్డి.

మానవ జీవితం ఎల్లప్పుడు సంఘర్షణాత్మకమైనది. మానవ జీవనప్రయాణంలో ఏదో ఒక విధంగా మానసిక సంఘర్షణకు, ఆవేదనకు, దుఃఖానికి గురికాక తప్పదు. అనుకున్నది సంభవించకపోయినా, సాధించకపోయినా, ఆప్తులు దూరమైనప్పుడు హృదయం ఆవేదన చెందుతుంది. ప్రేమ, ఆప్యాయతానురాగాలు దక్క కుండా పోయినప్పుడు తట్టుకోలేరు. కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు, ప్రాణసమానమైన వ్యక్తులు విడిపోయినా, మరణించినా కృంగి పోతారు. జీవితాను భవంలో ఎదురయ్యే ఇలాంటి సమస్యలు వేదనాభరిత మైన సంఘటనలు దుఃఖపూరిత సన్నివేశాలు తెలంగాణ యక్షగానాల్లో ఆయా కథలను బట్టి ఎదురైనప్పుడు, మనసు ఒకరకమైన అనుభూతి చెందుతుంది. "అగాథమౌ జలనిధిలోన అణిముత్యం ఉన్నట్లే, శోకాల మరుగున దాగి సుఖమున్నదిలే" అని శ్రీశ్రీ చెప్పినట్లు ఆ శోకస్పర్శ అనుభూతియే కరుణరస మధురిమ.

కరుణరసం :

శిష్టజన వినాశనము అనిష్ట ప్రాప్తి వలన కలుగు శోకమునుండి కరుణరసం జనించును. దీనికి స్థాయి భావము శోకము. ఇది చాలా సుకుమారమైనది. ఈ రసానుభవ కాలమున హృదయము ద్రవించి పోవును. కావుననే భవభూతి మహాకవి "కరుణమొక్కటే రసము" అనునంత వరకు పోయెను. భరతుడు నాట్యశాస్త్రంలో ఇష్టజనుల వధను చూచుట వలన, అనిష్టములైన వాక్యములు వినుట వలన, అలాంటి యితర భావ విశేషముల వలన కరుణరసము సంభవించునని చెప్పెను. ఆర్ద్రమగు మనస్సు చిత్తద్రుతి వశమున ఇచట మిక్కుటముగా కనిపించు కరుణరసములో మాధుర్యము కలదని ఆనందవర్ధనుడు చెప్పెను. రసతరంగిణికారుడు స్వపరనిష్ఠముచే కరుణము రెండు విధములుగా పేర్కొనెను. స్వయముగా ఆశ్రయుడైన వ్యక్తియే తనకు కలిగిన కష్టముల వలన శోకము పొందిన స్వనిష్ఠము. అట్లుగాకవేరొక వ్యక్తి ఆలంబనమై వానికి కల్గిన బాధల వలన ఆశ్రయుడు శోకము పొందినచో అది పరనిష్ఠము.

కరుణ రస ప్రధానమైన యక్షగానాలు :

తెలంగాణ యక్షగానాలు ప్రధానంగా పౌరాణిక, రామాయణ, మహాభారత, సాంఘిక, కాల్పనిక ఇతి వృత్తాలతో కూడిన కథాంశాలను ఎన్నుకొని యక్షగాన రచయితలు అజరామరమైన రచనలు సృష్టించారు. వాటి లోని కథాంశాలు సుపరిచితమైనందు వలన సామాజికు లకు ఎక్కువ రసస్ఫూర్తి కలుగుతుంది. తమ జీవితా నుభవవాలతో మమేకమైన అనేక సంఘటనలు ఎదురైనప్పుడు వారు మరీ ఎక్కువ రసానుభూతికి లోనవుతారు. కరుణరస ప్రధానమైన యక్షగానాలు సత్యహరిశ్చంద్ర, కుశలవ చరిత్రము, సావిత్రి పరిణయం, బాలనాగమ్మ చరిత్ర, ప్రహ్లాద చరిత్రము, రామదాసు చరిత్రము, పుండరీక చరిత్రము, చంద్రహాస చరిత్రము ముందు వరుసలో నిలుస్తాయి. ఇక్కడ కొన్ని యక్షగానా ల్లోని కరుణ రసామృతాన్ని ఆస్వాదించుదాం.

సత్యహరిశ్చంద్ర :

శ్రీ చెర్విరాల భాగయ్యకవి మశురబాద మీద రచించిన సత్యహరిశ్చంద్ర యక్షగానంలో విశ్వామిత్రునికి రాజ్యాన్ని, సంపదలను కోల్పోయిన హరిశ్చంద్రుడు, సతీసమేతుడై రాజ్యం వదిలి వెళ్ళిపోతాడు. యాగనిర్వహణకై ఇస్తానన్న ధనం తేవడానికి విశ్వామిత్రుడు వారి వెంట నక్షత్రకుని పంపిస్తాడు. నక్షత్రకుడు వెంటనుండి వారిని అనేక కష్టాలకు గురిచేస్తాడు. ఇస్తానన్న ధనం కోసం నక్షత్రకుడు బలవంతపెట్టగా హరిశ్చంద్రుడు తన భార్యాపుత్రులను

అమ్మేస్తాడు. కాలకౌశికుని వెంట చంద్రమతి లోహితాస్యుడు వెళ్ళుచుండగా వారి ఎడబాటు ఎంతటి వారినైనా కంటతడి పెట్టించక మానదు.

చంద్రమతి - హరిశ్చంద్రుడు- దర్వు- ఆది తాళం

చంఎఎ నాథా నిన్నెడబాసి నరుగూడు నెటుల/
యేదారి తోచదు ఏమి చేయుదు హా/
హరిఎఎ నీరజ నేత్రి నేనేమి చేయుదును /ప్రారబ్ధ
కర్మను బడదోయలేను/
చం ఎఎ నిను బాసి ప్రాణములు నిలుపుదూనెటులా/
మనజాల నేనింకా మహా సత్యశీల/
హరి ఎఎ యేనాడు ఇటులౌటా ఎరుగానో చానా/
దీనుడనై తి ఏ దిక్కు దోచదుగా/

భార్యాభర్తల ఎడబాటు హృదయవిదారక సన్నివేశం. భూమండలమేలు రాజుభార్యను దాసిగా అమ్ముట, కుమారుడు తల్లితో పాటు సేవలు చేయడానికి వెళ్ళుట మనసును కదిలిస్తుంది. ఇక లోహితాస్యుడు తోటి బాలలతో కలిసి ఫలపుష్పాలు తేవడానికి వెళ్లి, పాము కాటుకుగురై మరణించగా తల్లి పడే వేదన వర్ణించనలవి కానిది. పుత్రశోకం నుండి ఉద్భవించిన కరుణరసం హృదయ భేదనం.

చంద్రమతి - దర్వు - ఆట

హాహా లోహితాస్య హాహా ముద్దులతనయ / హాహా సుందరాకార హా సుగుణ ధీర/
కాలసర్పము నిన్ను గరచి ప్రాణముగొన / నీలీల వ్రాసేనా నీరజోద్భవుడు ఎఎహాఎఎ
రాజరాజనుతుడావై రమణీయముగ బట్టి/ ఘోరవిపత్తుల గూలనైతివి ?హా? నినుబాసి
నేనెట్లు నిలువనోపుదు తండ్రి / మనసీజరూపా నో మాయయ్య రారా ?హాఎ?

రాజ్యం విశ్వామిత్రునికి ధారపోసి ప్రజలందరికీ వీడ్కోలు పలికినప్పుడు, కాలకౌశికుని భార్యాపుత్రులను అమ్మినప్పుడు, తనను తాను వీరబాహునికి అమ్ముకొని కాటికాపరిగా ఉండినప్పుడు, కన్నకొడుకు మరణించగా దహనం చేయుటకై చంద్రమతిని కాటి సుంకం తెచ్చుటకు తిప్పిపంపినప్పుడు హరిశ్చంద్రుని నిబ్బరము ఆశ్చర్యం కలిగించక మానదు. ఈ సంకటపరంపరకు అంతం లేదా అని హరిశ్చంద్రుని నిర్వేదము. ఒకరి వ్యక్తిత్వం, ధర్మశీలత కష్టములలోగాని వెల్లడికావు. శోక నిర్వేద భయములకు హరిశ్చంద్రుని మనసులో సంచారిభావములేగాని స్థాయి భావము లేదు. ఉత్తములైన వారు శోకమునకు కట్టు వడరు. కావున క్షణంలో విషాదాన్ని విస్మరించి, చివరకు భార్య తల నరకడానికి కూడా సిద్ధపడ్డాడు. కర్తవ్యపాలన, ధర్మనిబద్ధతతో చిరస్మరణీయుడయ్యాడు.

కుశలవ చరిత్రము :

మహమ్మద్ అబ్దుల్లాచే అడవిటేకులసోమవరం మీద రచించబడిన యక్షగానం కుశలవ చరిత్రము. శ్రీరామ చంద్రుడు ప్రజారంజక పరిపాలనాదక్షుడై ఒక సామాన్యుని మాటవిని నిందజెంది తన ధర్మపత్ని అయిన సీతాదేవిని నిండుచూలాలిని అడవిలో విడిచిరమ్మని ఆజ్ఞ ఇస్తాడు. రాముని ఆజ్ఞమేరకు లక్ష్మణుడు సీతాదేవిని అడవిలోకి తీసుకెళ్లి దుఃఖితుడై ఉండగా సీతాదేవి ఈ విధంగా అనెను.

సీతా-లక్ష్మణ-వాదం -ఆట

సీఎఎ మరదిరో నీ ముఖమండల మిప్పుడు లక్ష్మణాఖ్య / వేగ దినమొప్ప వాలిన తీరు దోచెనునాకు లక్ష్మణాఖ్య
లఎఎ వనజాక్షి పైనంబు బడలిక చేతను వదినెగారు / ముఖమును వాడనోపుము జననిరో నేడును వదినెగారు
సీఎఎ చిన్నబోయినట్లు వున్నావు నీవింక లక్ష్మణాఖ్య / నీ వెన్నడు యిటులుండు టెరుగను భువిలోన లక్ష్మణాఖ్య
లఎఎ యేమని తెల్పుదు యీ వేళ నీతోడ వదినెగారు / వేగ నామది యిపుడెంతో నాతురత పడుచుండె వదినెగారు

సీఎఎ అర్థంబు గాదాయే నటులబల్కుటచే నీవు లక్ష్మణాఖ్య/వో స్వార్థపరిత్యాగి
సందేహమనిపించే లక్ష్మణాఖ్య

లక్ష్మణుని విచారకరమైన నా ముఖమును చూసి ఎవరికి ఏ ఆపద కలిగిందో అని తనకొచ్చిన విపత్తును గుర్తించని అమాయకురాలు సీతాదేవి. ఇక్కడ స్వార్థ పరిత్యాగి అని లక్ష్మణుని సంబోధించిన సీత తానే స్వార్థరహితమైన త్యాగశీలి. ఈ సన్నివేశం చదివిన లేదా చూసిన సామాజికునికి సీతాదేవిపట్ల సానుభూతి, అభిమానము వెల్లువై పొంగి కరుణరస సిద్ధి పొందుతాడు.

సీతాదేవిని అడవిలో విడిచి వెళ్ళుటకు మనసురాక లక్ష్మణుడు పడే వేదన సహృదయులకు దుఃఖభాజక మవుతుంది.

లక్ష్మణుని దర్వు - జంపె

భూపుత్రి నడవిలో బావి పోవుచునుంటి/
తాపసాంగనలార దయదల్పరారే ఎఎ
పన్నగేంద్రములార బలు మృగంబులార / యెన్నంగ
సీతను యేలుకోరారే/ మునులార
బుధులార ఘన యక్షవరులార/ యినవంశజునిసతిని
యేలగరారే ఎ నిండుగర్భవతి
నెలత భూజాత మీ అండ జేర్చుకొని ఆదరించరే/
తరులార గిరులార దండిసింహములార
ధరసోమవరవాసు తరుణిని నేలరే/

ఈ విధంగా లక్ష్మణుడు తాపసులను, సర్పములను, మృగాలను హానిచేయకుండా సీతాదేవిని కాపాడమని ప్రకృతిని, వన చరములను వేడుకున్నాడు. ఎదుటి వారి కష్టాలను చూసి కన్నీరు పెట్టుకునే వారు సీతమ్మ కష్టాలకు కరిగిపోతారు.

బాలనాగమ్మ చరిత్ర :

నవభోజరాజుకు భార్యయైన భూలక్ష్మిదేవి వలన కలిగిన సంతానం ఏడుగురు కుమార్తెలు. వారిలో చిన్న కూతురు పేరు బాలనాగమ్మ. వారు పుట్టిన కొన్నిరోజులకే భూలక్ష్మి మరణిస్తుంది. నవభోజరాజు మొదటి భార్యకిచ్చిన మాటతప్పి కుమార్తెల బలవంతం మీద మాణిక్యాలదేవిని రెండవ వివాహము చేసుకుంటాడు. కానీ మాణిక్యాలదేవి సవతి బిడ్డల మీద మమకారం చూపలేక అనేక హింసలకు గురిచేస్తుంది. తిండి కూడా సరిగా పెట్టకుండా పస్తులు ఉంచుతుంది.

మాణిక్యాలదేవికి - బాలికలకు- వాదం - దర్వు

బాలిఎఎ ఆకలిబాధ మాకధికమాయెను ఓ చిన్నమ్మాగారు / ఇంక మాకు అన్నము బెట్టు యింక తాళలేము చిన్నమ్మగారు
మాణిఎఎ నేడు వున్నము ఒక్క పొద్దండవలె చిట్టితల్లులారా/ నే వండలేదన్నంబు వలదు భోంచేయుట తల్లులారా
బాఎఎ యేనాడువొక్క ప్రొద్దెరుగము మేమైతే కన్నతల్లి /నీ వు యీనాడు యిటులన యెటుల
తాళుదుమమ్మ కన్నతల్లి
మాఎఎ చెప్పిన మాటలు చెవియొగ్గి వినూడింక బాలలారా! మీరు తప్పినయెడలనే దండింతు మిమ్ముల బాలలార
బాఎఎ ఇది యేమి మాకర్మమిట్లు మారిపోయే కన్నతల్లి / నీకు పదివేల దండాలు పరగ నర్పించేము కన్నతల్లి
మాఎఎ వుండరే వుండరె రండముండల్లార బాలలార/ మీ కండక్రొవ్వణగింతు ఘడియ తాళుడింక బాలలార
బాఎఎ పనిబాలలము మేము కసితోడ గొట్టకే కన్నతల్లి/ యీవసుధ మశురబాదవాసుడు మెచ్చడు కన్నతల్లి
ఎఎఎ గీఎ బావి కేగి మీరు బట్టలు వుతికియు వచ్చునపుడు నీళ్ళు దెచ్చుకొనుడు కడవలివిగో వేగగదలండి నా మాట వినుడి వినకయున్న వీవు బగులు

అని ఇలా వారికి చిల్లులుపడ్డ బిందెలు ఇచ్చి నీళ్లుతెమ్మని చెప్పెను. ఏ సాహిత్యమైనా, ఏ ప్రక్రియయైనా ఏ కథాంశమైనా ఎన్నుకున్న వస్తువు ప్రజాజీవితం నుండి వచ్చినదైతే అది ప్రజలగుండెల్లో ప్రబలంగా నాటుకుంటుంది. తాము నిత్యము చూసిన అనుభవించిన విషయాలపట్ల అమితాసక్తిని ప్రదర్శిస్తారు. తమ అనుభవాన్ని, కష్టాలను, వేదనాభరితమైన సంఘటనలు యక్షగానాల్లో చూసిన సామాజికుడు తమలో వాసనారూపంలో ఉన్న ఉద్వేగాలను, భావాలను, శోక స్పర్శను మననం చేసుకుని ఒకరకమైన నిర్వేదాన్ని పొందుతారు. తద్వారా కరుణరసామృత మధురిమను ఆస్వాదిస్తారు.

ప్రహ్లాద చరిత్ర :

హిరణ్యకశిపుడు బ్రహ్మవరప్రసాది. చావు రాకుండా విశిష్టమైన వరాలను పొంది, తన సోదరుడైన హిరణ్యాక్షుని సంహరించిన విష్ణుమూర్తిని వెతుకుతూ ముల్లోకాలను జయిస్తాడు. తనని దైవంగా ప్రకటించుకుని విష్ణు భక్తులందరినీ పట్టిబంధించి బాధిస్తాడు. హిరణ్యకశిపుని కుమారుడైన ప్రహ్లాదుడు తల్లిగర్భంలో ఉన్నప్పుడే నారదునివలన నారాయణమంత్రం విని జపించుచుండెను. సకల విద్యాపారంగతుడైన ప్రహ్లాదుడు విష్ణుభక్తి మానక ఉండగా హిరణ్యకశిపుడు కోపించి కుమారుని దండించుమని భటులకు ఆజ్ఞాపించెను. తల్లి లీలావతి అట్టి బాధలు చూసి సహించలేక కొడుకుకు హితవును బోధిస్తుంది. తల్లిప్రేమలోని ఆర్ద్రత కళ్ళకు కట్టినట్లు రచయిత పొందుపరిచాడు

లీలావతి అంతఃపురంబునందు దుఃఖించుట-దర్వు
బాలరోనేనేమి సేతునే యోలలన వినవే / బాలరో
నాచిన్ని రాచబాలునితో పంతమేలఎ
బాలల గన్నట్టితండ్రి లాలన సేతురే చెలియ /
యెక్కడి మాయవిష్ణుడో యమ్మా/ బాలునికి
యెక్కడి యాపదలోయమ్మ / కక్కసముల
బలికితండ్రీ రక్కసుల బిలిచివేగ / ఒక్కసారె
ద్రుంచుమనెనే యో భామలారా ఎఎపంచసత్సరముల
వాడమ్మా నా బాలుడు ప్రాపంచకమైన
యెరుగడమ్మా? వంచమహాపాతకులు
దనుజవంతులెంతో కొట్టినారు / అంచయాన
బ్రతుకజాలనే ఎఎ

అని లీలావతి కొడుకు మీద ప్రేమ మానలేక అటు భర్తమాటలు ఎదిరించలేక సతమతమవుతూ పొందే మానసికవేదన వర్ణింప నలవికానిది. హృదయంలో విరుద్ధ భావములకు ఘర్షణ కలిగినప్పుడు మానసిక చాంచల్య వృత్తి ఆవహించును. చపలత వలన దుఃఖము జనించును.

తెలంగాణ యక్షగానాల్లోని కరుణరసభరితమైన ఘట్టాలు, సన్నివేశాలు, సందర్భాలు ఎన్నో మానవ జీవన ప్రయాణంలో ఎదుర్కొన్న అనేక సమస్యలను స్పృశిస్తుంది. మనసులోతుల్లోంచి గాఢమైనఅనుభూతిని వెలికితీసి, అది నిర్వేదం, శాంతికి అభిముఖంగా మానసికస్థితిని పట్టిఉంచుతుంది. జీవితంలో సంభవించే ఆటుపోట్లను తట్టుకున్నప్పుడు మానవమనుగడ ముందుకు కొనసాగుతుంది. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని పోరాడి ముందుకు సాగినప్పుడే అనుకున్నది సాధించగలుగుతాము. ఈ భవసాగరంలో పడిన ప్రతి మానవుడు ఒడ్డుకు చేరాలంటే ఎదురీది పరిస్థితులకు తగ్గట్టు పోరాడాల్సిందే. అలాంటి కథా వస్తువు, పాత్రచిత్రణలతో సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పిన తెలంగాణ యక్షగానం కరుణరసామృతంతో సహృదయులను రంజింపజేసి సరికొత్త భావాలతో మెరుగైన ఆలోచనలకు శ్రీకారం చుట్టాలని కోరుకుందాం.

ఉపయుక్త గ్రంథాలు :

1. కరుణరసము- ఆంధ్ర సాహిత్య పరిషత్ సంపుటి.15
2. సాహిత్య శిల్పసమీక్ష-పింగళిలక్ష్మీకాంతం
3. సత్యహరిశ్చంద్ర - యక్షగానము
4. కుశలవ చరిత్రము - యక్షగానము
5. బాలనాగమ్మ చరిత్రము- యక్షగానము
6. ప్రహ్లాద చరిత్ర - యక్షగానము

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 6(2), June 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగు వచన కవిత్వంలో హాస్యం / వ్యంగ్యం

– కె. ఉషారాణి, డిగ్రీ అధ్యాపకురాలు,తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల, ఖమ్మం.

మిథ్యాజ్ఞానం వలన కోరికలు ఏర్పడుతాయి. కోరికల వలన దుఃఖం జనిస్తుంది. దుఃఖం వలన జీవితము ప్రశాంతత కోల్పోతుంది. అలాంటి దు:ఖాన్ని నివారించ డానికి ఎవరికైనా అసాధ్యమే. కానీ దుఃఖం నుండి ఉప శమించేది ఏదైనా ఉంది అంటే అది ఖచ్చితంగా హాస్యమే అని చెప్పవచ్చు.

జీవితం అన్నాక అంతాసవ్యంగా ఉండదు. మంచి ఉంటుంది. చెడు ఉంటుంది. చీటికీ, మాటికీ జరిగిన ప్రతి దానిని మనఖర్మ ఏం చేస్తాం అని తలచే వారు ఉన్నారు. ఇలాంటి వారు ఎప్పుడు నిరాశావాదంలో మునిగిపోతూ ఎలాంటి ఎదుగుదల లేకుండా ఉంటారు కానీ మరోరకం మనుష్యులుంటారు. వారు జీవితంలో జరిగిన అపశృతులను కూడా నులువుగా తీసుకొని ఆనందంగా జీవిస్తారు ఇలాంటి వారు ఆశావాదులు.

తెలుగు కవిత్వంలో కవులు ఎన్నో రకాల భావ జాలాలతో రచనలు చేసేవారున్నారు. అందులో సిద్ధాంత రాద్ధాంతాలు ఉన్నాయి. తాము నమ్మిన సిద్ధాంతాలను తనదైన భాషలో వ్యక్తికరించారు. అలాగే కొందరు కవులు తమ రచనల్లో హాస్యం జోడించి వ్యంగ్యంగా చెప్పారు.

అలాంటి కొందరు కవులను మనం పరిశీలిద్దాం.

సహజంగా సమాజంలో మిత్రులు, శత్రువులు అందరికీ ఉంటారు. స్నేహితుడు ఏం చేసినా మనం తప్పుపట్టం ఎందుకంటే అతను మనకు అనుకూలుడు. అదే మన శత్రువు ఏది చేసినా మనం దాన్ని సహించం. దానిని విమర్శ కోణంలోనే చూస్తాం ఇది మనిషి సంఘ దృష్టి.

ఇదే విషయాన్ని సినారే గారు....

"నచ్చిన వాళ్ళు మేము చేసిన ముచ్చటగానే ఉంటుంది
పెంపుడు కుక్కలు ఒళ్ళు నాకిన ఇంపుగా నే ఉంటుంది" అని కాలం సాక్షిగా తనదైన హాస్యంతో చెప్పాను. కొత్త తరం గురించి యువత గురించి చెబుతూ 'మనిషి చిలక' లో

"ఇప్పుడు నలుడు
కలియుగానికి సలాము చేసి
కానలో హృదయేశ్వరిని వదిలేసి
తన బతుకు తెరువు తాను చూసుకునే మలయ కిలుడు కాడు"

మహాభారతంలో శ్రీకృష్ణుడు ద్రౌపదికి చీరలిచ్చి మాన సంరక్షణ చేశాడు. అంతేకాదు శ్రీకృష్ణుడికి లీలామానసుడు అని పేరు. గోపికల చీరలు దొంగలించినవాడు. అలాగే పాండవాగ్రజుడు యుధిష్ఠరుడు ధర్మాత్ముడిగా పేరొంది నాడు. కానీ జూదంలో స్త్రీని (ద్రౌపదిని) పణంగా పెట్టినవాడు. ఇదే విషయంను సినారే వ్యంగ్యంగా చెబుతూ....

"నీకంటే ఆ కర్రె దొంగ నయం
చీరలు దోచే అలవాటున్న
చీరలిచ్చి రక్షించాడు
నీ ఆలిని పాంచాలిని" అంటూ చెబుతాడు సినారె. ఇక తెలుగువాడి స్వభావం గురించి చెబుతూ సినారె గారు "మరో హరివిల్లు"లో ఇలా అంటాడు.

"పంచభక్ష్యాదులు తన కంచాన వడ్డించినా
గోంగూరకై గుటకలు వేసేవాడు"

ఈ కాలంలో ఆహారంలో కల్తీ సహజమైపోయింది .ఇదే విషయమును హాస్యంగా సినారే గారు "ఉదయం నా హృదయం" లో ఎలా చెప్పాడో చూడండీ..

"చూస్తున్నావా
ఉప్మా రవ్వ ఇసుక రవ్వ
సాధించిన సమైక్యత"

మధ్యతరగతి జీవితాలు ఎటు తేల్చుకోలేని ప్రయాణాలు లాంటివి. ఇదే విషయమును మధ్యతరగతి మందహాసం"లో...

"మంచిని వెలిగించలేని భీరువులం మేము
మయసభలో జారిపడ్డ కౌరవులం మేము" అంటూ వ్యంగ్యంగా చెప్పారు సినారె.

మరో కవి పేర్వారం జగన్నాథం చేతనావర్తక కవులో ఒకరు. వీరు రాసే కవిత్వంలో వ్యంగ్యం, హాస్యం, సందేశం సమపాళ్ళలో ఉంటుంది. కావాలంటే చూడండి. "వృషభ పురాణం"లోని "జటాఫ్ సిలబస్" కవిత....

"నీవు తాగుతున్న టానిక్ లో
విటమిన్లు లేవు సరికదా
ఏనాడో దాని గడువు తీరింది ఇప్పుడది హాలాహలం తో సరి..."

ఇంకా "స్వయంవరం "అనే కవితలో సావిత్రి సత్యవంతులను దృష్టిలో పెట్టుకుని రాసిన కవిత చూడండి.

"నారదుడు చెప్పగా విన్నాను నిన్న వీడి ఆయుర్దాయం
రేపటితోనిండుసున్నా వీడా
సత్యవంతుడు కాదు
అందుకే నేను సావిత్రిలా నటించలేను
యముడు మునుపటంత
ధర్మరాజు కాడు
మగడి ప్రాణాలు మళ్లీ ఇవ్వడానికి
తెగించి వెంటబడితిన యమునితో లేచిపోయింది
అంటుందీ లోకం
అదంతా అవుట్ ఆఫ్ డేట్"

హాస్యానికి పైన చెప్పిన పంక్తులు నిజం అనిపిస్తుంది కదూ! ఇదే నేటి సమాజం దృష్టికోణం.ఇవే కాదు పేర్వారం జగన్నాథం గారి కనకపు సింహాసనం, గుడినే మింగేవాడికి, బాంబే తమాషా, దయ్యాల కొంప, ఇలా ప్రతి కవిత హాస్యంగాను, వ్యంగ్యంగా ఉంటూ వ్యాఖ్యానించుకుంటే కావల్సినంత జీవన సందేశాలు వికాసాలు ఉంటాయి.

బోయి భీమన్న వీరి త్రిపదలలో, పిల్లిశతకం లో కూడా ఇలాంటి వ్యంగ్య హాస్య కవితలే కలవు.

"వంగితే సవారీ చేస్తుంది
సవారీ చేస్తే ఏమవుతుంది లోకం
గుర్రము రౌతో ఎంచుకో నీవే"

"ఓయమ్మ నీ కుమారుడు
మా ఇండ్ల పాలు పెరుగు మననీడనుచున్ స్మరించదు
నీ యున్నదే గోకులమ్ము నిజము పిల్లి"

వచన కవితా పితామహుడు కుందుర్తి కవితలలో సైతం వ్యంగ్యం, హాస్యం ఉంటుంది. చూడండి...

"దేశంలో జైళ్ళు చాలడంలేదు
సైనికులను అటూ ఇటూ తిప్పడానికి
రైళ్లు చాలడం లేదు.
భూదేవికి సంపన్న కుటుంబాల
మీద మక్కువ ఎక్కువ
విష్ణుమూర్తి రెండో పెళ్ళాం కదా
సవితి మీద కోపంతోనైనా సామాన్యునికి చేరనీయదు.
సామాన్య ప్రజలందరినీ / చంద్రుడితో
పంపిస్తే మంచిది
అక్కడ గాలి లేక
చస్తారు గద అంటే
ఇక్కడ బతుకుతున్నారని ఎవరన్నారు.

ఇవన్నీ వినడానికి హాస్యంగా, వ్యంగ్యంగా కనిపించిన నేటి వర్తమాన సమాజానికి ప్రతిబింబాలు ఇవన్నీ. అలాంటిదే చేతనావర్తనకవి వెన్నముద్దల నరసింహారెడ్డి గారి కవిత చూడండి...

"నలుగురిలో ఏడవడం నాగరికత కాదననీ
యోగిలా నవ్వడం నేర్చుకున్నాను."

అలాగే ఉర్దూ అనువాద కవితలలో కూడా ఇలాంటి సున్నితమైన హాస్యం ఉంటుంది.

"నేనొక్కడినే నిన్ను ప్రేమిస్తున్నాననుకున్న
కానీ నిన్ను ప్రేమించే వాళ్ళు కోకొల్లలు

అల్లాతో మొరపెట్టుకుందామనుకున్న
కానీ ఏం చెప్పను ఆ అల్లా
సహితం నిన్ను ప్రేమించేవాడే...''

ఎలాంటి వర్తమాన సంఘర్షణలను అయినా హాస్యంగా చెప్పడంలో మిగతా వచన కవితా ప్రక్రియలు తక్కువేం కాదు. వాటిలో సైతం అద్భుతమైన వ్యంగ్యకవితలు వచ్చాయి. చూడండి....

''పిచ్చుక పై
బ్రహ్మాస్త్రం వేస్తావా
అది
దాని ముక్కున కరచుకుపోతే'' - రసరాజు

''పెళ్లికి చావుకు
మేళం మొక్కటే
ఆలాపన మారుతుంది
తేడా అంతే - తోటకూర వెంకట రాయలు

నిజమే కదా మరి. అలాగే మనం నిత్య జీవితంలో వాడే (వంటశాలలో) మసిబట్టలపై నానీ చూడండి.

''ఇప్పుడది
వంటింటి మసిబట్టే
దానికి ఉన్నాయి
అందమైన రోజులు'' - దాస్యం సేనాధిపతి (చిటికెలు)

నానీలలో ఒక గొప్పదనం దానిలో ఉండే ''పంచ్''అదే వ్యంగ్యం,హాస్యంగా చెప్పవచ్చు. కొంత వెక్కిరింతగా అనిపించినా అదెప్పుడు జీవితసత్యాలనే చెబుతుంది. కావాలంటే కింది నానీలు చూడండి...

బంగారం పై
మోజు గుడ్డిది
జింక రూపంలో
సీత గీత దాటించింది.-అక్షరఖజానా (డి.వీరభద్రారెడ్డి)

ఇంత గంజిబువ్వకే
ఎంత కాపలా
కుక్కకు
లొక్యం తెలీదు -మచ్చ హరిదాసు

హెల్మెట్
ఎందుకంటావేమిటి
యముడు
గుర్తు పట్టకుండా ఉండడానికి
-దళిత నానీలు (నేతల ప్రతాప్ కుమార్)

కరెంటు కోత
మాకేం భయం
మాకున్న లక్ష కడుపుకోతల్లో
ఇదెంత - జీవన స్వరాలు (కొట్టి రామారావు)

నిజానికి వాడేనాడో పోయాడు శవాన్ని
దహనం చేస్తున్నారు - బి.బాలకృష్ణ కోతి నుంచి
మనిషి వచ్చాడు
పాపం
కోతికెంత అవమానం -ఆచార్యమానస చెన్నప్ప

అతడు
పాములాడిస్తున్నాడు
కడుపులో ఆకలి
అతన్ని ఆడిస్తుంది - భావచిత్రాలు (బి.బాలకృష్ణ)

పండుకి గురిపెట్టి
పక్షిని నేల కూల్చాడు
ఆహా ....
అమెరికా తెలివి - త్యవటపల్లినానీలు

చిత్రసీమ
సీమంటే నీకు చులకన
హత్యలే కానీ
ఆత్మహత్యలు కనపడవా! - సీమనానీలు (రాచపాలెం)

దొరగడిని చూస్తేనే
ఉచ్చపడేది ఇప్పుడు
అండ్లనే
పోస్తున్నం - అన్నవరం దేవేందర్

తాబేలు కుందేలు
పరుగు పందెం
తాబేలువిజయం
మ్యాచ్ ఫిక్సింగంటారా!

ఇలా చిన్న నాలుగు పాదాలతో పెద్ద పెద్ద జీవిత సత్యాలను బోధించింది నానీ. అందునా ఈ నానీలలో ఎక్కువభాగం వ్యంగ్యందే స్థానం.

ఇవే కాదు ఇతర ప్రక్రియలైన మినీ కవిత్వం, హైకూలు, రెక్కలు, రూబాయిలు ,గజల్స్ ...ఇలా అన్ని ప్రక్రియల్లో హాస్య, వ్యంగ్య రచనలు వచ్చాయి.

ఎదురైతేనే వాటి వైరం
లేదంటే
పుట్ట దగ్గర కూర్చోదా ముంగిస

అని తలతోటి పృథ్వీరాజ్ గారు మూడు పాదాల్లో హాస్యంగా చెప్పారు. మరో హైకూ చూడండి.

మనిషిని చూసి గ్రహాలు వణుకుతున్నాయి
అన్వేషణకు వస్తున్నాడనికాదు
ఆక్రమణకు వస్తున్నాడేమోనని
- గుమ్మా సాంబశివరావు

అంటరానితనమును దోమకు అన్వయిస్తూ శిఖాప్రకాష్ రాసిన హైకూ చూడండి.

కుడితే కుట్టింది
దోమకు అస్పృశ్యత లేదని
రక్త ప్రమాణికంగా చెప్పింది

పర్యావరణంపై చెట్లు నాటండి అంటూ చేసే ప్రకటనలపై రావి రంగారావు గారి వ్యంగ్య మినీ కవిత...

ఇదిగో ఇక్కడే నాటండి మొక్క
గత పదేళ్లుగా
అందరూ ఇక్కడే నాటుతున్నారు

ఇక "పున్నామనరకం"పై జి.వి. పూర్ణచంద్ రాసిన వ్యంగ్య, హైకూ ఎంత వ్యధ భరితంగా ఉందో చూడండి.

చచ్చాక వచ్చే నరకం తప్పించుకోవడానికి
కూతురొద్దనీ కోరుకుంటే
పుట్టిన ఆ నా కొడకే బ్రతికుండగానే

మినీకవితలలో సైతం మంచి వ్యంగ్యకవితలు వచ్చాయి. రైతు దేశానికి అన్నం పెట్టే దాత. అలాంటి రైతు నేటికి దీనస్థితిలోనే ఉన్నాడు. అలాంటి రైతు పై రావి రంగారావు స్పందన చూడండి.

ఈ దేశంలో దేశానికి వెన్నెముక గ్రామం
గ్రామానికి వెన్నెముక రైతు వెన్నెముక ఎప్పుడు వెనకే ఉంటుంది
రైతు ఎన్నడూ వెనుకబడే ఉంటాడు.

నేటి ఆధునిక యుగంలో మనిషికి బతుకు చావుకంటే అధ్వానంగా మారుతుంది. జింబో గారు ఇదే విషయంను ఎంత తాత్వికంగా చెప్పారో చూడండి.

నేను చనిపోతాననే కదూ
నీ బాధ పిచ్చివాడా!
ఈ వ్యవస్థలో మనం
బతికేది తొమ్మిది మాసాలె

అలాగే నేటి సమాజంలో ప్రతీది శ్రమదోపిడి, వర్గదోపిడి జరుగుతుంది. అందరు పరాన్నజీవులే. అలాంటి విషయంపై జి.విజయలక్ష్మీ గారు రాసిన 'కబ్జా' కవిత చూడండి.

"చీమలు పెట్టిన పుట్టల్లో పాములు
పువ్వుల మకరందాన్ని తుమ్మెదలు
ఈగలు పోగేసిన తేనెని మనుష్యులు
రైతులు పండించిన పంటనుదళారులు
తల్లి రక్తమాంసాలను బిడ్డలు
భార్య స్వేచ్ఛని భర్త...."

ఇదే కాదు దాశరధి గారు భార్యలపై రాసిన చలోక్తి రూబాయి కూడా చూడండి.

"శిలనే ఒక అప్సరసగా మలిచేవారు
చెలినే ఒక దేవతగా కొలిచేవారు
ఉన్నారు కోకొల్లలుగా ఈ లోకంలో
సతిని దయ్యంగా తలచే వారు"

ఇలాంటి కవిత్వంలో హాస్యం, వ్యంగ్యం మొదట్లో కనిపిస్తుంది. కవిత చదవగానే మోములో అసంకల్పితంగా చిరు దరహాసం విరుస్తుంది. కానీ అంతలో చివరికి వచ్చేసరికి అందులో అంతరార్థంపై ఆలోచన వస్తుంది. ఇదే ఈ హాస్య,వ్యంగ్య కవిత్వం ప్రత్యేకత. జీవితం ఎలాంటిదైన చుట్టుపక్కల వారు ఎంతటి మీరు నిర్దయులు అయినా సరే మానవులుగా మారతారు. అందుకే అంటారు దాశరథి గారు....

"నిప్పుల్లోంచి అప్పుడప్పుడు పొగ పడుతుంది
నీళ్ళలోంచి విద్యుత్ సెగ పుడుతుంది
ఈ దానవ లోకంలో ఎన్నటికైనా
మానవులనే పిలువ దగిన తెగ పడుతుంది"

వ్యంగ్యం పేరడి కొంత సమానార్థకాలుగా చెప్పవచ్చు. పేరడీలు కూడా చాలావరకు వ్యంగ్య ప్రధానమైనవే. హాస్యభరితమైనవే. పేరడి అనగానే ఎవరికైన గుర్తుకు వచ్చేది ఇద్దరు వ్యక్తులు ఒకరు శ్రీశ్రీ కవితలపై పేరడీలు రాసిన జరుక్ శాస్త్రి కాగా, మరొకరు ఆచార్య వెల్దండి నిత్యానందరావు గారు. వీరు ఉత్తమ పరిశోధన గ్రంథం పేరడీలపై రాశారు.

నవ్వు నాలుగు విధాల చేటు అనేది పాత సిద్ధాంతం నవ్వు నాలుగు విధాల రైటు, గ్రేటు అనేది నేటి సిద్ధాంతం.

నవ్వడం భోగం
నవ్వించడం యోగం
నవ్వకపోవడం రోగం

అన్నాడో కవి అవే అక్షరాలు సత్యం. నవ్వు ఆరోగ్య ప్రదాయిని కూడా ఇక చివరగా....

"సర్వేజనా సుఖినోభవంతు
దీర్ఘాయుష్షు ఐశ్వర్య హాస్య ప్రాప్తిరస్తు...."

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 6(2), June 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

దుర్గమ్మ కూతురు కథ – పరిశీలన

- నరకబోయిన రాము, పరిశోధకుడు, తెలుగు శాఖ, ఆంధ్ర విశ్వకళా పరిషత్.

అర్థం కోసం నిఘంటువులు వెతుక్కునే అవసరం లేని మామూలు పదాలు, ఆ పదాలతో కూర్చిన చిన్న చిన్న వాక్యాలు, అన్వయ కాఠిన్యం లేని కూర్పు, అందరికీ అర్థమయ్యే రీతి-ఇలా సాగే కథానిక. విశ్రాంతి నేరుగని నేటి సమాజం సూక్ష్మంలో మోక్షంగా తన వంతు పాత్రగా రసానందాన్ని అందిస్తుంది. అన్నీ సాహిత్య ప్రక్రియలలు లాగే కథానిక కూడా ఆనందమయము, అస్తవ్యస్తమూ అయిన నిత్యజీవితమే నిజమైన ముడిసరుకు.

''భారతదేశంలో గ్రంథస్తమై వాఙ్మయములో ప్రాచీనమైన కథా బీజాలు ఎక్కడున్నదీ కనకోవాలంటే బీద కాలానికి పోవాలి. ఋగ్వేదం భారతదేశంలోనే కాక, ప్రపంచ మొత్తంలోనే అత్యంత ప్రాచీనమైన వాఙ్మయముగా గుర్తింపు పొందింది. అందులో శు నశ్శేపుడి వృత్తాంత, పణిసరమా సంవాదం, యమయమీ సంవాదం, ఊర్వశి పురూరవ సంవాదాలున్నాయి. అలాగే హరిశ్చంద్రుని కథాబీజాలున్న ఐతేరయం, శతపథం వంటి బ్రాహ్మణాలు ఉన్నాయి. ఉపనిషత్తులలో యజ్ఞవల్క్యుడు, మైత్రేయి, నాచికేతుడు, రైక్వుడు, శ్వేతకేతు- ఉద్దాలకుల కథలున్నాయి. ఇవన్నీ కథానిక అనే సారస్వత ప్రక్రియకు బీజాల్లాంటివే. రామాయణం, భారతంలోని రాముని కథ, భరతవంజుల కథ మాత్రమే కాక వాటిలో వచ్చే లెక్కలేనన్ని ఉపాఖ్యానాలనీ కూడా కథలే. ఇంక పురాణాల సంగతి చెప్పనకర్లేదు. అవన్నీ కథా సాగరాలే! (కథానికి వాఙ్మయం డా॥ పోరంకి దక్షిణామూర్తి)

1910లో గురజాడ చేతివ్రాతతో పురుడు పోసుకున్న దిద్దుబాటు కథతో ఆవిర్భవించిన తెలుగు కథ నేటికి కూడా తన వియజ పరంపర కొనసాగిస్తుంది. మధురాంతకం రాజారాం చెప్పినట్లుగా తెలుగు కథానిక అడుగుపెట్టని చోటు లేదు, పలకరించిన వ్యక్తి లేడు అనటంలో ఏమాత్రం అతియోశక్తికాదు, ఇది అక్షర సత్యం.

కథకుడిగా డా॥ ఎమ్. సుగుణరావు స్థానం:

వెటర్నరీ సైన్స్ గ్రాడ్యూషన్, పోస్టు గ్రాడ్యుయెషన్ చేసినప్పటికి తెలుగు వచన సాహిత్యం పట్ల మంచి ఆశక్తి చూపే వారు. వీరు రావిశాస్త్రి, బుచ్చిబాబు, కొడవటిగంటి, చలం మొదలైన ప్రసిద్ధ రచయితల కథలు, నవలలు చదవుతుండేవారు. అన్నయ్య కీ॥శే॥ ఎమ్. ఎస్. బాబురావు గారు కథలు రాయడం చూపి ప్రేరణ పొందారు. అన్నయ్యలా ఈయన కూడా కథ రచన చేయాలని ప్రయత్నించి సఫలికృతులయ్యారు. అవి వార, మాస పత్రికలలో ప్రచురించబడ్డాయి. వాటిలో చాలా వరకు బహుమతలు కూడా గెలుపొందాయి. వాటిలో కొన్ని కథలు 'జాబిల మీద సంతకం' మరియు 'నేలకు దిగిన నక్షత్రం' అనే శీర్షకలతో ప్రచురించబడ్డాయి.

కథాపరిచయం :

స్వాతి సపరవారం పోటిలలో ప్రథమ బహుమతిగా రూ.10,000/-లు గెలుపొందిన సామాజిక కథ దుర్గమ్మ కూతురు. 2018 జూన్ 22లో స్వాతి సపరివార పత్రికలో ముద్రణకు నోచుకుంది. సమాజాంలో అట్టడుగున ఉన్న వారిని కూడా ఉన్నత శిఖరాలను ఎక్కించడానికి ఉన్నటువంటి ఒకే ఒక్క వాహనం చదువు. అటువంటి చదువు తగిన సౌకర్యాలు లేవని, నిర్లక్ష్యం చేయకుండా, చదువుకు ప్రథమ స్థానం ఇస్తే ఎటువంటి స్థితికైనా చేరుకోవచ్చని చాటిచెప్పే గొప్ప కథ ఈ 'దుర్గమ్మ కూతురు' కథ.

కథా సంగ్రహం :

కథలో ముఖ్యపాత్ర దుర్గమ్మ కూతురు. దుర్గమ్మ కూతురు తల్లితండ్రులు కూలీపనులు చేసుకుంటూ బ్రతుకుతుంటారు. వలస గ్రామం శ్రీకాకుళం జిల్లాలో ఒక పల్లెటూరు. ఆ భార్య భర్తలు బ్రతుకుదెరువు నిమిత్తం

విశాఖపట్నం చేరుకుంటారు. ఒక అపార్టుమెంటు కట్టే మేస్త్రి దగ్గర కూలీకి కుదురుతారు. అపార్టుమెంటు పూర్తి అయినతరువాత దుర్గమ్మకూతురు తండ్రి ఆ అపార్టు మెంటులో వాచ్‌మెన్‌గా కుదురుతాడు. వాచ్‌మెన్ పేరుకు వాచ్‌మెన్ అయిన అపార్టుమెంటులో మరికొన్ని పనులు చేయవలసి ఉండేది. అతనికి తాగుడు అలవాటు ఉంటుంది. వచ్చిన జీతంలో చాలా వరకు తాగేస్తుంటే భార్య దుర్గమ్మ అపార్టుమెంటులో నాలుగిళ్ల పనికి కుదిరింది. దుర్గమ్మకూతురు చిన్నతనంలోనే తల్లి దండ్రులు పడుతున్న కష్టాన్ని భాగా గుర్తుపెట్టుకునేది. కొన్నాళ్ళ తరువాత తాగుడుకి బానిసైన దుర్గమ్మ భర్త చనిపోతాడు. దానితో కష్టపడి కూతురిని పైకి తెస్తుంటుంది. పాఠశాలలో చేరిపించేటప్పుడు అక్కడ ఏ పేరును వ్రాయించలేదు. దానితో హెడ్‌మాష్టరు దుర్గమ్మకూతురు అని వ్రాసుకుంటాడు. ఆ తరువాత అదే పేరు స్థిరంగా నిలిచిపోతుంది. దుర్గమ్మకూతురు తల్లి కష్టాన్ని చూసి బాగా చదువుకుని ఐ.ఎ.ఎస్. అవుతుంది. అందులో మెరిట్ సాదించి, సొంత రాష్ట్రంలోనే కలెక్టరుగా నియమించబడుతుంది. నీతి నిజాయితీలో మారుపేరుగా నిలిచి అటు ప్రజలు- ఇటు ప్రభుత్వం మన్నలను పొందుంతుంది.

కథా సమీక్ష :

కథకు ఇతి వృత్తం ఒకానొక ఉత్సహవంతమైన అంశం. వేదనల నుంచి కష్టాలనుంచి విజయపథం వైపు పయనించిన ఒకానొక యువతి జీవన విధానం ఈ కథకు ఇతివృత్తం. ముఖ్య పాత్రకు పేరు లేదు. దుర్గమ్మకూతురు అనే సర్వనామమే యువతికి నామావాచకం అయింది. దుర్గమ్మకూతురు తల్లిదండ్రులు ఎన్నో కష్టాన్ని అనుభవించడం, ఆ యువతి తనకు ఊహ తెలిసిన నాటినుండి పరిశీలించడం, మనస్సులో పెట్టుకోవడం అలవరచుకుంటుంది. ముఖ్యపాత్ర తండ్రి ఓ అపార్టుమెంటులో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న సమయంలో ఆ తల్లిదండ్రులుకు ముఖ్యపాత్ర పుడుతుంది. ముఖ్యపాత్ర తండ్రి అపార్టుమెంటులో వాచ్‌మెన్ డ్యూటీతో పాటు అపార్టుమెంటులో ఉన్న ప్లాట్స్ అన్నింటినుండి చెత్తకూడా సేకరించి దానిని జి.వి.ఎమ్.సి. వారికి అప్పగించాలి. అయితే ఆ పనిని తను చేయకుండా భార్య దుర్గమ్మకు అప్పజెబుతాడు. దుర్గమ్మ బిడ్డను (ముఖ్యపాత్ర) చంకలో పెట్టుకొని ప్లాట్స్ అన్నీ తిరిగి చెత్త మొసుకొచ్చి మున్సిపాలిటి వారికి అప్పగించేది. ఈ క్రమంలో తన వళ్లంత కూడా దుర్గంద వాసన వచ్చేది. దానికి తగ్గటుగా కూతురుని చంకలో పెట్టుకొని తిరగడం వల్ల ఆ వాసన ముఖ్యపాత్రకి కూడా అటుకుంటుంది. దుర్గమ్మ కుమార్తెను అలాగే పాఠశాలకు పంపిచేది. ఈ లోపు తాగుడుకు బానిసైన దుర్గమ్మ భర్త మరణిస్తాడు. దానితో కుటుంభ భారం, బిడ్డను పెంచడం దుర్గమ్మ వంతు అవుతుంది. దుర్గమ్మ నాలుగిళ్లలో పనికూడా చేస్తుంటుంది.

ఇలా ఉండగా పాఠశాలలో చేర్పించే సమయంలో దుర్గమ్మ రిజిష్టర్‌లో కూతురు పేరు వ్రాయించలేదు. కాని ముద్దుగా చిన్ని చిన్ని అని పిలుచుకుంటుంది. హెడ్ మాష్టరు కూడా ఏ పేరును వ్రాయాలో తెలియక స్కూల్ రిజిష్టర్‌లో దుర్గమ్మకూతురు అనే రాస్తాడు. పాఠశాలలో చదువుకునే సమయంలో శుభ్రంగా ఉండదు. మురికి వాసన వస్తుంది అనే ఉద్దేశ్యంతో దుర్గమ్మకూతురిని సహ విద్యార్థులెవ్వరూ దగ్గరికి రానిచ్చేవారు కాదు. అందువల్ల ముఖ్యపాత్ర తరగతి గదిలో ఆఖరి బెంచీలో కూర్చోండేది. ఎలిమెంటిరి స్కూల్లో 5వ తరగతి ప్రథమ శ్రేణిలో పాస్ అవ్వడం చూసి ఉపాధ్యాయులు ఆశ్చర్యపడతారు. హైస్కూల్లో చేరే ముందు హెడ్‌మాస్టర్ దుర్గమ్మ కూతురు అనే పదాన్ని తీసివేసి చిన్ని అనే పేరును రాస్తాను అంటారు. దానికి ముఖ్యపాత్ర సున్నితంగా తిరస్కరిస్తుంది. తల్లి తండ్రిమరణానంతరం ఎన్నో కష్టాలు పడుతూ తనని పైకి తెచ్చిన విషయాన్ని గమనించి నేనెప్పుడు దుర్గమ్మ కూతురుగానే ఉండాలి, అని అన్నీ రిజిష్టర్లలో దుర్గమ్మ కూతురు అనే రాయమంటుంది. తండ్రి మరణం, తల్లి తన అభివృద్ధి కోసం పడుతున్న తపన ఆ చిన్న వయస్సు

లోనే గుర్తెరిగిన ముఖ్యపాత్ర తల్లిని ఓ దైవంగా భావించు కుంటుది. అంతేకాకుండా ఈ జీవన ప్రయాణంలో ఎందరో దురహంకారుల మధ్య మసలవలసిన అవసరం వచ్చింది. దాని వల్ల సంయమనాన్ని అలవర్చుకొని, సహనాన్ని అభివృద్ధి చేసుకుంది. కష్టపడి చదివి ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ అవుతుంది. ట్రైనింగ్ పూర్తి అయినతరువాత ఒక ఏజెన్సీ ప్రాంతంలో ఓ గిరిజన వికాస్ కేంద్రంలో ప్రాజెక్టు అధికారిగా రెండేళ్లు పనిచేసింది. ఆ రెండేళ్లలో అక్కడ నుండి అద్భుతమైన ఫలితాలు సాధించింది. ముక్కు సూటిగా వెలుతుందని, ఎవ్వరికి బయపడదని, విధి నిర్వహణలో చాలా స్ట్రిక్ట్‌గా ఉంటుందని మంచి పేరు తెచ్చుకుంటుంది. వీటితో పాటు కష్టాలకు భాగా రాటు దేలడం వలనేమో మంచి వ్యక్తిత్వాన్ని అలవరచు కుంటుంది. ఆ వ్యక్తిత్వాని ఇంగ్లీషులో అటిట్యూడ్ అంటారు. విధి నిర్వహణలో కరక్టుగా ఉంటునే పేదలు మరియు కష్టజీవుల పట్ల ఎన్నో సదుద్దేశ్యాలను కలిగి వుంటుంది.

కథలో ముఖ్యపాత్ర ఎవరో అని మీమాంస చోటు చేసుకుంటుంది. పైకి దుర్గమ్మకూతురు ముఖ్యపాత్రగా కన్పించినా అంతర్గతంగా చూస్తే ఈ కథలో ముఖ్యపాత్ర 'దుర్గమ్మ' అని చెప్పవచ్చు అలా చెప్పడానికి కూడా రచయిత కథలో ఓ ఉపకథను పొందిపరిచాడు. దుర్గమ్మ కూతరు ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌గా సాధించిన విజయాలకు గాను కేంద్ర ప్రభుత్వం వారు ఓ అవార్డును బహుకరిస్తారు. ఆవిడా ఆ అవార్డును పొందిన సందర్భంగా కలెక్టరు ఆఫీసులో ఉద్యోగులంతా ఆ యువతికి సన్మానసభ ఏర్పాటు చేస్తారు. ఆ సభలో జాయింట్ కలెక్టరు రామాంజ నేయులు పాత్ర చేత ఉపకథను విన్పించారు రచయిత. ఆ ఉపకథ ఇలా వుంటుంది. (2017-2018 ఈ మధ్యనే 118 దేశాలు పాల్గొన్న ప్రపంచ సుందరి పోటీలలో మన భారతదేశపు అమ్మాయి మానూషి చిల్లర్ విజయతగా నిలిచారు. ఆమెను విజేయతగా నిలబెట్టిన ప్రశ్న "ప్రపంచల్లోకెల్లా ఏ వృత్తి ఎక్కువ జీతం పొందగలిగేది?!" అని. అందుకు ఆమె ఇచ్చిన సమాధానం " ఆ గౌరవం దక్కాలిసింది అమ్మకే''... అమ్మతనాన్నికి మించిన ఉద్యోగం లేదు. కలెక్టరమ్మగారు బాల్యంలోనే తన తల్లిని గుర్తించారు.అందుకే 'దుర్గమ్మకూతరు' అని తన పేరును పెట్టుకున్నారు. దీనికి కారణం ఆమె 'ఆటిట్యూడ్'. మన సామాజిక విశ్లేషణ ప్రకారం జీవితంలో గెలవాలంటే ప్రతీవారికి కావలసింది హర్డువర్కు కాదు, నాలెడ్జ్ కాదు, లవ్ కాదు, లక్, మనీ, లీడర్ షిప్ ఇవేమి కాదు. కావాల సింది ఆటిట్యూడ్. ఆటిట్యూడ్ అంటే వ్యక్తిత్వం. వ్యక్తిత్వం ఉంటే గ్రహాలన్ని ఏకమై విజేతలుగా నిలబెడతాయి. చిన్నతనంలోనే శనిగా ముద్రపడిన ఈమెను విజయ పధాన నడిపించింది ఈ ఆటిట్యూడ్. గణిత పరంగా చూస్తే ATTITUDE (1+20+20+9+20+21+4+5 = 100) కు వంద మార్కులు వస్తాయి. అని చెప్పి జీవితంలో ఎవరైనా రాణించాలన్నా సరే వాలకు కఠోర శ్రమతో పాటు అవసరమైన ఆటిట్యూడ్ (వ్యక్తిత్వం) ఉండాలని తెలియజేస్తున్నారు.నిజానికి కథా రచయిత డా॥ ఎమ్.సుగుణ రావు గారు ఈ ఉపకథను రామాంజ నేయులు అనే పాత్ర ద్వారా చెప్పించినట్లు కథనంలో చిత్రించినప్పటికి ఈ విషయం వారు నేటి యువతకు ఇచ్చే ఒకానొక మంచి సందేశముగా పెర్కొనవచ్చు. జీవితంలో ఎన్నేన్నో విజయాలు సాధించిన వాళ్ల వెనుక జీవితం చూసినట్లయితే కొంతమంది జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని పైకి వచ్చినట్లు కన్పిస్తుంది. అలాగే ఈ కథలో ముఖ్యపాత్ర (దుర్గమ్మ) కూడా తన భర్త చనిపోయినప్పటికి బెంబేలు పడిపోకుండా, బిడ్డని ఎన్నో కష్టాలు పడి చదివించింది. కొంతమంది శ్రామికులు తమ బిడ్డలు యుక్తవయసుకు రాగానే తమతో పాటు పనులకు తీసుకొని వెళ్తుంటారు. నిజానికి అక్కడ ఆర్థిక సమస్య ప్రధాన కారణమైనా చదువును కూడా ప్రధాన విషయముగా భావించి ప్రథమ స్థానం ఇవ్వాలని రచయిత ఈ కథలో పరోక్షంగా తెలియజేస్తున్నారు. ఇలా ఒక ఉన్నతమైన ఆశయాల సాధనలో ఎదురయ్యే

కష్టాలను అధిగమించి, విజయం సాధించిన ఓ యువతిని ఆదర్శంగా తీసుకోవాలని రచయిత ఈ కథ ద్వారా సమాజానికి తెలియజేస్తున్నారు. ఇది ఒక మంచి సామాజిక కథ.

ఆధార గ్రంథాలు :

1. తెలుగు కథానిక, రచయిత : శ్రీ పోలాప్రగడ సత్యనారాయణమూర్తి, సంపాదకులు: డా॥ పోరంకి దక్షిణామూర్తి
2. కథానిక వస్తురూపాలు, రచయిత విహారి-చిలుకు పబ్లికేషన్, విజయవాడ-2013
3. స్వాతి సపరివార పత్రిక : పుట.66,67,68 (22 జూన్ 2018)

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 6(2), June 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

శివసాగర్ కవిత్వం - అధిక్షేప ఆనవాళ్ళు

(2022, జూన్ 1న 90వ జయంతి సందర్భంగా)

- డా॥. నేతల లలిత, తెలుగు అధ్యాపకురాలు, ఐడియల్ డిగ్రీ కళాశాల, కాకినాడ.

విప్లవోద్యమంలో కె.జి.సత్యమూర్తిగా, సాహిత్యంలో శివసాగర్‌గా ప్రసిద్ధిగాంచిన కంబం జ్ఞాన సత్యమూర్తి 1931 జూన్ 15వ తేదీన కృష్ణా జిల్లా, గుడివాడ తాలూకా, శంకరపాడులో జన్మించారు. ఇంటర్, బి.ఏ, గుంటూరు ఎ.సి.కళాశాలలోనూ, రాజనీతి శాస్త్రంలో ఎమ్.ఏ. ఆంధ్ర విశ్వకళాపరిషత్‌లో పూర్తి చేశారు. కళాశాల విద్యనుండే వామపక్ష భావాజాలానికి ఆకర్షితుడై తొలుత శ్రీకాకుళ రైతాంగ పోరాటంలో క్రియాశీలన కార్యకర్తగా ప్రవేశించి నక్సలైట్ ఉద్యమంలో ప్రముఖుడిగా ఉన్నారు.

వీరు సాహిత్య సృష్టిలోనూ పేరుగాంచారు. గెరిల్లా గీతాలు (1972), జనం ఊపిరితో (1974), పది వసంతాలు (1983), నెలవంక (1988), నడుస్తున్న చరిత్ర (1984), యుద్ధ చంద్రుడు (2008) అనే కవితా సంపుటాల్ని వెలువరించారు. వీరి కవిత్వాన్ని నాలుగు దశలుగా వర్గీకరించవచ్చు. 1) 1968-1980, 2) 1984-1989 3) 1994-96, 4) ఆ తరువాత వచ్చిన కవిత్వాన్ని నాలుగోదిగా వర్గీకరించవచ్చు. సుదీర్ఘకాలం విప్లవోద్యమం నుండి బయటకు వచ్చిన శివసాగర్ దళిత ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. రెండు ఉద్యమాల్లోనూ గుర్తుండిపోయే కవితా ఖండికల్ని రాశారు. పోరాట, స్తుతి, స్మృతి లాంటి అంశాలతో పాటు అధిక్షేప ధరణిలోనూ కొన్ని కవితలు రాశారు.

కమ్యూనిష్టు పార్టీ ఆఫ్ ఇండియా 1972వ సంవత్సరంలో తెలంగాణ సాయుధ పోరాట రజతోత్సవాన్ని ఘనంగా జరపటానికి నిర్ణయించారు. ఎమర్జెన్సీ కాలంలో ఇందిరాగాంధీని సి.పి.ఐ. పార్టీ బలపర్చడాన్ని ఎగతాళి చేస్తూ రాసిన కవిత 'ఇందరిస్టు గారడీ'.

"దేఖో దేఖో దేఖో దేఖో - ఇందరిష్టు గారడీ
రాజకీయ రసడోలలో - పసందైన ప్యారడీ
ఇందిరమ్మతో చేసే-కుష్టురోగ సంసారం
పందిరి మంచం సాక్షిగ - విప్లవ వీరవిహారం
కళ్ళముందు విప్లవాన్ని-చూడలేని అంధులు
వెలుగు చూచి ఉలికిపడే - తలకిందు దివాంధులు"

అప్పటి సి.పి.ఐ. పార్టీ ప్రధాన కార్యదర్శి అయిన చెండ్ర రాజేశ్వరరావు గార్ని దృష్టిలో ఉంచుకొని, ఆ పార్టీ విధానంలోని అహేతుక అంశాల్ని ఖండిస్తూ విమర్శించారు. ఇది అధిక్షేప కవితగా దర్శనమిస్తుంది.

ఇదే విధంగా అధిక్షేప ధోరణిలో సాగిన మరో కవిత "శ్రీశ్రీ జ్ఞాపకాలు". శ్రీశ్రీ 'నెహ్రూ జ్ఞాపకాలు' అనే కవిత రాశారు. దాంట్లో నెహ్రూ బతికివుంటే నక్సలైట్ అయ్యేవాడని శ్రీశ్రీ రాసిన కవితకు వ్యంగ్యంగా ఈ కవిత రూపుదిద్దుకుంది.

"శ్రీశ్రీ మా మహాకవీ - నిదురించే శవాలను
వీపు తట్టి లేపకు - దిష్టి బొమ్మ ఊహలను
నీ కవితతో మోయకు - జన రక్తంతో తడిసి
ఎరుపెక్కిన గులాబీలు - గళ్ళగదులు ముళ్ళపొదలు
శాంతి సమత చిహ్నాలా - నీ వెచ్చని స్వప్నాలా?
సోషలిజం వేషంలో - జాతి జనల మోసగించి
కనుమూసిన కనికట్టుపై - తిరిగి భ్రమలు లేపకు
విషపు నాగుభావాలకు - నాగస్వరం ఊదకు"

తెలంగాణ సాయుధ పోరాటాన్ని అణచివేసేందుకు పోలీసు చర్య జరిపిన పటేల్‌తో కలిపి నెహ్రూ కుట్ర పన్నారని, ఆయన పెట్టుకునే గులాబీలు జనరక్తంతో తడిసి ఎరుపెక్కాయని ఆయన ధరించే తెల్లని వస్త్రాలు

ముల్ల పొదల్లాంటివని, శాంతి, సమత చిహ్నాలనేవి కేవలం ముసుగులు మాత్రమేనని ఈ కవితలో ఘాటుగా విమర్శించారు.

ఎమర్జెన్సీతో సంజయ్‌గాంధీ అనుచరులు చేసిన ఊరేగింపుల పైన విమర్శగా రాసిన వ్యంగ్య కవిత 'ఊరేగింపు'.

"ఏరువాక సాగిందట కారు మెయిలు కమ్మిందట
పల్లె విడిచి వృషభరాజు నగరంలో నవ్విందట
నగరం నడిబొడ్డులోన కొమ్ము విసిరి కమ్మిందట
కాలు దువ్వి రంకెవేసి మెలుకువనే పొమ్మందట
వృషభరాజు భక్తులు చేసే ఊరేగింపు
అరణ్యాల ఆలోచనపై సాగే గాలింపు
నగరాన్నే జోకొట్టే నల్లమందు లాలింపు"

కాంగ్రెస్ రాజకీయాల్లో వంది మాగధ సంస్కృతి ఎంత విచ్చలవిడిగా వుందో తెలియజేస్తూ, సంజయ్‌గాంధీ వచ్చేటప్పుడు గుర్తింపు కోసం అనుచరులు చేసే హడావిడిపై గావించిన నిశిత విమర్శ ఈ కవిత.

ఈ అధిక్షేప కవిత 'కంసుని కంప్యూటర్'. కమ్యూనిష్టు పార్టీ ఆఫ్ ఇండియా నాయకులైన శ్రీపాద అమృత 'డాంగే మన వేదాల్లో మార్క్సిజం వుంది' అన్నప్పుడు దానికి ప్రతిస్పందనగా రాసిన కవిత యిది.

"కంసుని కంప్యూటర్ - అలా నవ్వుతారేం
మేనక హెలికాప్టర్‌లో కిందకు దిగింది - కురుక్షేత్రంలో
ప్లీజ్ నవ్వకండి - అణుబాంబులు వాడకపోవడం
అది శ్రీకృష్ణుడి ఆదేశం - కొంతలో కొంత నయా
లేకపోతే గుడ్డి గుడిచి పోయేది కదా - భరతుని దేశం
ఏమాటకామాట మనకెప్పట్నుంచో - తంతి వుంది
వితంతి వుంది
నేతులు తాగిన మన తాతల మూతుల్లో - కావాల్సి
నంత కాక్‌టెయిల్ ఫ్లేవర్"

నాయకులు ఏ మాత్రం అవగాహన లేకుండా ఇష్టానుసారం విపరీత వ్యాఖ్యలు చేయడం వల్ల వచ్చిన దుస్థితిని అన్ని 'వేదాల్లో వున్న యష' అనే 'కన్యాశుల్కం' నాటకంలో మన వేదాల్లో మార్క్సిజం వున్న దిష అని హేళన చేశారు.

సి.నా.రె సూర్యుడు ముఖం చూసి అనే కవితలో రాజీవ్‌గాంధీని స్తుతించారు. దాన్ని వ్యతిరేకిస్తూ అధిక్షేప ధోరణిలోనే రుపుదిద్దుకున్న కవిత 'విదూషకుని ప్రేమలేఖ'.

"నన్ను గని జాలి చెందంగ వలదు
నాకు ఉక్కుపాదములు గలవు
నాకు బోఫోర్స్ శతఘ్నులు గలవు
నాకు ఎమర్జన్సీ అమోఘ దివ్యశక్తులు గలవు
నాకు (దరిద్రుల) రక్త కన్నీసరుల దొంతరులు గలవు
నాకు అమూల్యమపూర్వ మానంద మొసగు
నిరుపమ నితాంత స్వీస్ బ్యాంక్ రహస్య నిధులు గలవు"

రాజీవ్‌గాంధీపై విమర్శనాత్మకంగా సాగే ఈ సుధీర్ఘ కవితపై అనేకమంది పూర్వకవుల ప్రభావం వుంది. శివసాగర్ గారే కవిత దిగువున పఠాభి, కృష్ణశాస్త్రి, తిలక్, బైరాగి మొదలైన వారికి క్షమాపణలతో అని రాశారు. ఆయా కవులు కవితా ధోరణుల్ని అనుకరిస్తూ ఈ కవితను రాశారు.

రాజీవ్‌గాంధీపై అధిక్షేప ధోరణిలోనే సాగిన మరో కవిత 'నేను జఫ్నాలో చనిపోయాను'. శ్రీలంక టైగర్లపైకి భారత సైన్యాన్ని పంపడం విషాదవంతమైంది. టైగర్ల దెబ్బకు అనేకమంది భారతీయ సైనికులు దారుణంగా చని పోయారు. శ్రీలంక పక్షాన మన సైన్యం యుద్ధం చేయటం సముచితం కాదని ఇందులో వివరించారు.

"ఆకాశం కర్మాగారంలో-నడిరాత్రి నక్షత్రాల
ఆకస్మిక సమ్మె లంగరువేసిన నావలో
విలపిస్తోన్న వందకళ్ళ కన్నీటి విస్ఫులింగాలు
జాఫ్నా పెదాల మీద పదాలు ప్రశ్నించే శవాలు
రాతిరి పీతిరి గెద్దలా ఎగిరేవేళ
నీవొక మందుపాతరవై పేలితే
నాకు తెలియకుండానే నేను చనిపోయాను
నేను జాఫ్నాలో చనిపోయాను"

ఇది ఓ రష్యన్ కవి రాసిన కవితకు అనుకరణ అని శివసాగర్ చెప్పుకున్నాడు. అయితే ఆ కవి పేరు ప్రస్తావించ లేదు. ఏమైనా శ్రీలంక ప్రభుత్వంపై పోరాడుతున్న టైగర్లలో భారతీయులు ఎక్కువమంది వారిపైకి తమ సైన్యాన్ని పంపడంలోని అహేతుకత్వాన్ని ఖండించారు.

ఈ విధంగా అనేక దృక్కోణాలతో పాటు అధిక్షేప అనవాళ్ళున్న కవిత్వాన్ని రాయడమేగాక వర్తమానాంశాలకు ప్రతిస్పందించడం కవి నైజంగా శివసాగర్ స్వీకరించడాన్ని అభినందించారు. వీరి కవిత్వం మొత్తాన్ని, పరిణామ క్రమాన్ని నిశితంగా పరిశీలిస్తే ఎప్పటికప్పుడు కాలాను గుణంగా నూతనత్వాన్ని సంతరించుకుంటూ వికాశదశకు చేరిందని అర్థమౌతుంది. ఈ మూడున్నర దశాబ్దాలూ పరిణామంలో తాజాదనానికి, నవ్య వ్యక్తీకరణకు, సౌందర్యానికి ఎక్కువ ప్రాధాన్యాన్నిచ్చినట్లు అర్థమౌతుంది. విప్లవ, దళితోద్యమ సాహిత్యాలలో ఆయన ఎప్పటికీ నిలిచిపోయే స్వరాన్ని అందించారు. అందుకే ప్రముఖ సాహితీ విమర్శకులు, పత్రికా రచయిత గుడిపాటి వారు వీరి సాహిత్యాన్ని గూర్చి "శివసాగర్ రాసిన కవిత్వం రాశిలో తక్కువే కానీ వాసిలో ఎంతో గుణాత్మకమైంది. నిత్య యౌవ్వనాన్ని సంతరించుకుంది. కాలాన్ని అధిగమించిన కవిత్వం ఆయనది" అని కితాబు ఇచ్చారు.

ఆధార గ్రంథాలు :

1) శివసాగర కవిత్వం-ఎదురీత పబ్లికేషన్స్
2) శివసాగర కవితా వైశిష్ట్యం-డా॥బి.టి.ఎస్.ఎస్.మూర్తి

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 6(2), June 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

"తెలుగు సినీ సాహితీ విశారదుడు – దాశరథి"

- మురళీ బొసా
అసిస్టెంట్ ప్రొఫెసర్, అస్సాం విశ్వ విద్యాలయం,
సిల్చార్, అస్సాం.

- సాయికృష్ణ రంగ
పరిశోదక విద్యార్థి,
ఉస్మానియా విశ్వవిద్యాలయం.

'దాశరథి కరుణాపయోనిధీ' అన్నది శ్రీ రామచంద్రుడి భక్తుడైన కంచర్ల గోపన్న మాట. ''దాశరధి కవితా పయోనిధీ'' అన్నది తెలుగు సినీ జనుల మాట.

అన్నపూర్ణ వారి ''ఇద్దరు మిత్రులు'' (1961) చిత్రం లోని 'ఖుషి ఖుషిగా నవ్వుతూ, చలాకి మాటలు రువ్వుతూ' అన్న పాట ద్వారా తెలుగు చిత్రసీమలో అడుగుపెట్టిన డా దాశరథి తన సినీ కవితా రంగంలో తరంగాల వలే ఉవ్వెత్తున ఊరికే ఎన్నో సినిమా పాటలు రచించాడు. అప్పటినుంచి తనదైన ఒక ప్రత్యేకనైమ ముద్ర ఏర్పర్చిన విలక్షణ రచయిత దాశరథి.

''సినిమా అంటే అన్ని రకాల పాటలు రాయాలి లేకుంటే కలం జేబులో పెట్టుకొని వెళ్ళిపోవాలి'' అని ధైర్యంగా తన భావాన్ని చాటి చెప్పిన ధైర్యశాలి దాశరథి. అందుకే తెలుగు సినీ సాహితి పయోనిధీ దాశరథి అని పెద్దలు అంటారు.

ఆధునికాంధ్ర సాహిత్యంలో , తెలుగు సినీ సాహితి జగత్తులో ఒక సుస్థిరమైన స్థానాన్ని సంపాదించినా దాశరథి, వరంగల్ జిల్లా చిన్న గూడూరులో (ప్రస్తుతం ఈ గ్రామం మహబూబాబాద్ జిల్లాలో ఉంది) 1925 జులై 22వ తేదీన జన్మించారు. తల్లితండ్రులు దాశరథి వెంకటాచార్యులు, వెంకటమ్మ. పూర్తిపేరు దాశరథి కృష్ణమాచుర్యులు అయినప్పటికీ అందరికి 'దాశరథి' గానే సుప్రసిద్ధులు.

బాల్యం అంతా ఖమ్మం జిల్లా మధిరలో గడిచింది. తండ్రి గారైన వెంకటాచార్యులు తన కుమారునికి తెలుగు కన్నా సంస్కృతం ప్రధానంగా నేర్పించేవారు, బహుశా ఇందువల్లనే ఏమో చిన్నతనంలోనే పద్యం అల్లటంలో ప్రావీణ్యం సంపాదించారు. ఉర్దూలో మెట్రిక్యులేషను, భోపాల్ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్మీడియెట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు సాహిత్యంలో బియ్యే పూర్తిచేశారు. అంతకుముందు నుంచి ఆంగ్ల సాహిత్యంలో ఉన్న పరిచయం డిగ్రీ తీసుకోవడంతో ఆంగ్లబాషపై వీరికి సాధికారత ఎక్కువైంది. ఆ రోజుల్లో ఉన్నత పాఠశాల నుంచి ఉర్దూభాష నిర్బంధంగ బోధింపబడేది. ఇలా అన్య బాషల పరిచయం వల్ల దాశరధికి తెలుగుతో పాటు సంస్కృత, ఉర్దూ, ఇంగ్లీషు, భాషల్లో బాగా అభినివేశం ఏర్పడినది.

ఉద్యమ జీవితం, రచనలు :

నిజాం ప్రభువుల పాలనలో రైతుల కష్టాలు, కూలీలా బాధలు దాశరథి చిన్నప్పటినుండి చూస్తూ వచ్చాడు. లోలోపల ఎంతో బాధను అనుభవించాడు. ఇవే కాకుండా నిజాం పాలనలో అణగతొక్కపడుతున్న తెలుగు జాతి, తెలుగు భాష పరిస్థితి దశరథిని ఏంటో కలవరపరిచాయి. ఆ నేపథ్యంలో వెలువడిన రచనలే అగ్నిధార, రుద్రవీణ లాంటి గొప్ప ఖండ కావ్యాలు.

అగ్నిధార (1949) అనే ఈ నామం ఈ ఖండకావ్య సంపుటికి ప్రత్యేకతను, రచయిత వ్యక్తిత్వాన్ని సూచిస్తుంది. ఇందులోని అధిక భాగం వీరు జైలు జీవితంలోనే రాసినవి. ఈ రచనలో ప్రధానంగా నిజాం నిరంకుశ పాలన, ప్రజల అగచాట్లు మనకు కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తాయి.

''ఓ నిజాము పిశాచమా! కానరాడు
నిన్ను బోలిన రాజు మాకు ఎన్నడేని
తీగలను తెంపి అగ్నిలో దింపినావు
నా తెలంగాణా కోటి రత్నాల వీణ''

అని ఎలుగెత్తి గొంతెత్తి చాటిన వైతాళికుడు దాశరథి.

'రుద్రవీణ' రెండో సంపుటం 1949 సం %××%లో ప్రచురింపబడినది. ఈ సంపుటికి రుద్రవీణ అని పేరు పెట్టడంలో కవి ఉద్రేకం, ఉద్వేగం స్పష్టంగా ధ్వనిస్తుంది. ఇందులోనే ఖండికలు శ్రామికుల అభ్యున్నతిని కాంక్షించేవి, నిరంకుశ నిజాం నవాబు పాలనను నిరసించేవి.

మా నిజాము రాజు జన్మ జన్మల బూజు. (ముక్తిభూమి - రుద్రవీణ)

రానున్నది ఏది నిజం
అది ఒక్కటే సోషలిజమ్
కల్పాండోయి భుజం భుజం
కడాలండోయి గజం గజం

అని ఆనాడే సోషలిజమ్ వస్తుంది అని చాటిన ఆశావాది.

దాశరథి సినీ గేయాలు :

సినిమా కవుల్లో సుప్రసిద్ధులు దాశరథి. సినిమా పాటల సరళకతకు, సౌమ్యతకు, పూర్ణార్ధానికి ప్రతీకలుగా నిచిచనివే దాశరథి వారి సినిమా పాటలు. వీరి సినిమా పాటల్ని పరిశీలిస్తే అందులోని ఎత్తుగడ, నడక, అక్షర రమ్యత, అల్లిక జిగిబిగి, అత్యద్భుతంగా వర్గీకరించవచ్చు.

అవి 1) ప్రణయ గీతాలు 2) విషాద గీతాలు 3) భక్తి గీతాలు 4) పిల్లల గీతాలు

ప్రణయ గీతాలు :

సినిమా పాటల్లో ప్రణయానికి ప్రణయ కవిత్వానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడింది. ప్రేయసి ప్రియులు కలిసి పాడుకొనే గీతాలు ప్రణయ గీతాలు. దాశరథి వారు రాసిన ఈ పాటలు చక్కటి భావంతో,చిక్కటి కవిత్వంతో, రంజింపచేస్తాయి.

ఖుషి ఖుషీగా నవ్వుతూ
చాలాకి మాటాలు రువ్వుతూ
హుషారు గొలిపే వెందుకే
నిషా కనులదాన (ఇద్దరు మిత్రులు)

నా కంటి పాపలో నిలిచిపోరా
నీవెంట లోకాల గెలవునీర
ఈనాటి పున్నమి, ఈనాటి పుణ్యమో
జాబిలీ వెలిగేను మన కోసమే (వాగ్దానం)

నన్ను వదిలి నీవు పోలేవులే - అది నిజములే
పూవు లీక తావు నిలువ లేదులే - లేదులే
తావులేని పూవు విలువ లేనిదే ఇదీ - నిజములే
నేను లేని నీవు లేనే లేవులే - లేవులే
(మంచి మనసులు)

ఈ విధంగా దాశరథి గారు రాసిన ఈ పాటలు వెన్నెల స్నానాలు చెయిస్తాయి, మల్లెల సుగంధం గుబాళించేస్తాయి.

విషాద గీతాలు :

దాశరథి తన గీతాల్లో విషాదాన్ని కరుణ రసాత్మకంగా చిలికించాడు.

నిజమైన కలయైన - నిరాశలో ఒకటేలే
పగలైనా రేయైన - ఎడారిలో ఒకటేలే
పదే పదే ఎవరినో - పరాకుగా పిలిచెను
నీనీదే నీ తోడై జగమంతా తిరిగేను (మూగనోము)

మంటలు రేపే నేలరాజా
ఈ తుంటరి తనము నీకెలా
వలపులు రేపే వీరులారా
ఈ శీలా పై రాలిన ఫలమేమి ?
ఆకాశానికి అంతుందీ
నా ఆవేదనకు అంతేది ? (రాము)

మల్లెతీగ వాడిపోగ మరల పూలు పూయునా
తీగ తెగిన హృదయవీణ తిరిగి పాట పాడునా
మనసులోని మమతలన్నీ మాసిపోయి కుములువేళ
మిగిలింది ఆవేదనా మల్లె (పూజ)

విషాదానికి సంబందించి అద్భుత భావ వ్యక్తీకరణ ఈ గీతాల్లో కనిపిస్తుంది.

భక్తి గీతాలు :

సినిమాల్లో దైవ భక్తిని ప్రభోదించే సినిమా పాఠలు ఎన్నో వచ్చాయి, కానీ దాశరథి వారు రాసిన పాటలు బహుళ ప్రాజాధారణ పొందాయి.

పాడెద నీ నామమే గోపాల
హృదయములోనే పదిలముగానే
నిలిపితి నీ రూపమేరా II పాడెద II
(అమాయకురాలు)

తిరుమల మందిర సుందర సుమధుర కరుణా సాగరా
ఏ పేరున నిను పిలిచేనురా ఏ రూపున నిను కొలిచేనురా II తిరుమల II
పాలకడలిలో శేషశయ్యపై పవళించిన శ్రీపతివో
వెండికొండపై నిండు మనసుతో వెలిగే గౌరి పతివో
ముగ్గురమ్మలకే మూలపుటమ్మగా భువిలో వెలిసిన ఆదిశక్తివో II తిరుమల II
(మేనకోడాలు)

ఇలా ప్రతి మనసులో భక్తి పారవశ్యాన్ని పెంచే ఎన్నో పాటలు వీరి కలం నుండి వెలువడ్డాయి.

పిల్లల గీతాలు :

దాశరథి వారు రాసిన పిల్లల పాటలు ఆధునిక బాల గేయాలు అనవచ్చు.

పుట్టిన రోజు జేజేలు చిట్టి పాపాయి
నీకు యేటేటా ఇలాగె పండుగ జరగాలి !
కళకళలాడే నీ కళ్లు దేవుడి ఇళ్ళమ్మా
కిలకిలానవ్వే నీ మోము ముద్దుల మూటమ్మ
(బంగారు కోడలు)

చిన్నారి పొన్నారి పువ్వు
విరబూసి విరబూసి నవ్వు
మన ఇంటి పొదరింటి పువ్వు
నినుజూసి నన్నుచూసి నవ్వు చిన్నారి (నాది ఆడజన్మే)

ఆలనా పాలనలో మమేకమైన ఇలాంటివి ఎన్నో పాటలు దాశరథి వారి కలం నుండి వెలువడ్డాయి.

ఇలా దాశరథి వారి గేయాలను పరిశీలిస్తే ఇంతింతై వటుడు త్రివిక్రమ స్వరూపుడైనట్టు, తెలుగు సినీ సాహితీ ప్రపంచంలో దాశరథి గొప్ప విశారదునైట్టు తెలుస్తుంది. తెలుగు సాహిత్యం తెలుగు పాట ఉన్నంత కాలం దాశరథి ఉంటాడనటం అతిశయోక్తి కాదు, అందుకే తెలుగు సినీ సాహితీ విశారదుడు - దాశరథి.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 6(2), June 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాశాల – పాలెం సుబ్బయ్య సేవలు

– సుభ్యా, పరిశోధక విద్యార్థి, తెలుగుయూనివర్సిటీ, హైదరాబాద్.

సంతానం, ఉద్యానవనం, అగ్రహారం, నిధి, దేవాలయం, జలాశయం, మంచి గ్రంథ స్వీకారం అనేవి సప్తసంతానాలని లోకోక్తి. ఒక వ్యక్తిగాని, సంస్థగాని, సంస్థానంగాని, రాజ్యంగాని, ప్రభుత్వంగాని ఈ మహత్తర కార్యాలను చేపట్టటంవల్ల గొప్పకీర్తిని పొందవచ్చు. విశాల హృదయం, దయామృత హృదయం, ఉన్నత వ్యక్తిత్వం గల వ్యక్తులు ఇటువంటి కార్యక్రమాలను సహకరిస్తే కలకాలం కీర్తి ప్రతిష్ఠల్ని, గొప్ప పేరు పొందుతారు. ఈ మార్గంలో మహబూబ్‌నగర్ జిల్లా పాలెం ప్రాంతంలో కనిపించే మహోన్నత మానవమూర్తి పాలెం సుబ్బయ్య.

పాలెం - విశేషాలు :

నిజాం రాజ్యంలో భాగంగా ఉన్న ప్రాంతాల్లో బాగా వెనకబడి ఉన్న ప్రాంతం పాలెం. మహబూబ్‌నగర్ జిల్లాకు 150 కి.మీ. దూరం హైదరాబాద్ మహానగరానికి 130 కి.మీ. దూరంలో ఉండి అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచిన ప్రాంతం పాలెం. దట్టమైన అడవులతో ఎలుగు బంట్లకు నిలయమై ఉండటంవలన ఎలుగు మందాపురం అనే పేరుతో పాలెంను పిలిచేవారు. ఇక్కడి మహామహుల సేవల వలన మరో దశలో గొప్ప అభివృద్ధిని చూచుతుంది. అభివృద్ధిలో విశిష్ట స్థానాన్ని పొంది, ఒకానొక వేళన పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉత్తమ గ్రామ పంచాయితీ బహుమతిని కూడా పొందింది. సామాన్యమైన గ్రామంగా ఉన్న పాలెం కేవలం 30 ఏండ్లల్లో పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయికి, పరిశోధన స్థాయికి ఎదిగిందంటే దాని వెనక సుబ్బయ్యగారి కృషి విశ్లేషించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పాలెం - పాలెం సుబ్బయ్య :

పాలెం అభివృద్ధిలో మొట్టమొదట ఆరంభమైన పరిశ్రమ శ్రీనివాస రైస్‌మిల్లు. పరిశ్రమల్లో యంత్రాలను ఉపయోగించి ఉత్పత్తి యొక్క అవశ్యకత పెంచడం సుబ్బయ్యగారికి ఎంతో ఇష్టం. ఈ ప్రక్రియ కోసం వారు ఎంతో నైపుణ్యాన్ని కూడా పెంపొందించుకున్నారు. ఇనుప పరిశ్రమల నుండి బీరువాల తయారి, మంచాల తయారి, అల్మారాల తయారి వంటి ఉత్పత్తులను పెద్ద పీట నిచ్చారు. 1965లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ వారి సహకారంతో కోళ్ళ పరిశ్రమను స్థాపించారు. 1965లోనే ముర్రజాతి గేదెలతో బర్రెల పరిశ్రమను స్థాపించారు. 1969వ సంవత్సరంలో కలకత్తా సెంటర్ గవర్నమెంట్‌వారి సహకారంతో గోశాలను స్థాపించి ఎన్నో మేలైన జాతి ఆవులను పెంచి పోషించారు. అంతేకాదు, పాలెం ప్రాంత అభివృద్ధి పరంపరలో మేకల పరిశ్రమ, శునక పరిశ్రమ, షుగర్ ఫ్యాక్టరీ, పద్మావతి ఇండస్ట్రీ, అల్యూమినియం ఫ్యాక్టరీ, బియ్యపు పరిశ్రమ, వంటివి వారి సేవా భావనల నుండి ఉద్భవించినవే.

విద్యా సంస్థలు - ఆయన కృషి :

1968 కాలం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా ఎన్ని సంస్కరణోద్యమాలు వచ్చినా, ఎంత చైతన్యం వచ్చినా పాలెం ప్రాంతంలో మాత్రం అమ్మాయిలకు పాఠశాలకు వెళ్లి చదువుకునే అవకాశం మాత్రం ఉండేది కాదు. సంస్కరణాత్మకమైన దృక్పథం ఉన్న ఈ వ్యవసాయ దారుని మెదడులోకి ఆడవారికి కూడా చదువుపట్ల ఆకర్షింపచేయాలి అనే ఆలోచన మెదలడంతో నాటి నుండి వారికి కూడా పాఠశాల ప్రవేశానికి బీజాలు వేసిన గొప్ప సంస్కర్త సుబ్బయ్యగారు.

1928 కాలం నుండే పాలెంలో "ఇమ్‌దాది మదరస" అనే ప్రభుత్వ సహాయంతో నడిచే పాఠశాల ఉండేది. 5వ తరగతి వరకే ఉన్న ఈ పాఠశాలకు గ్రామస్తుల సగం సహాయం అందేది. ఆ తర్వాత 6,7 తరగతులను ప్రవేశ పెట్టుటకు పాలెం సుబ్బయ్య కృషి ఎనలేనిది.

ప్రాచ్య కళాశాల :

1964లో రెండు మహత్తరమైన విద్యాత్మక కార్యక్రమాలను పాలెం సుబ్బయ్యగారు ప్రారంభించారు. అందులో ఒకటి శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాసాల కాగా, రెండవది శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల. ఒకేరోజు ఉదయం నుండి డిగ్రీ, సాయంత్రం ఓరియంటల్ ప్రాచ్య కళాశాల నడిచేలా ప్రణాళికలు వేయించారు. ఆ రోజుల్లో సిబ్బంది జీతాల కోసం, కళాశాల అభివృద్ధి కోసం 40 ఎకరాల భూమిని అమ్మేశారు. వారు స్థాపించి నిర్వహిస్తున్న పౌల్ట్రిపరిశ్రమ నుంచి గుడ్లు, వ్యవసాయ క్షేత్రం నుంచి కూరగాయలు, పాడి పరిశ్రమ నుంచి పాలు, బియ్యం వంటి వాటిని హాస్టల్ విద్యార్థులకు అందించేవారు.

1964 కళాశాల స్థాపన నాటికి, అధ్యాపకులు, ఉపాధ్యాయుల కొరత ఎక్కువగానే ఉండేది. అప్పటికే స్థాపితమై తెలుగు భాషాభివృద్ధికై సేవలు అందిస్తున్న ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం ప్రాచ్య కళాశాల నుండి భాషా, సాహిత్యాలు ఉటంకించిన ఉత్తమోత్తమ అధ్యాపకులను రప్పించి బోధన చేయించాలనే ఉద్దేశంతో ప్రణాళికలు వేయించి ప్రాచ్య కళాసాల స్థాపనకు పునాది వేశారు. ప్రాచ్య కళాశాలను, తెలుగు భాషను అభివృద్ధి చేయాలనే భావనతో ఓరియంటల్ కళాశాలలో మెరిట్ ప్రాతిపదికన ప్రభుత్వం నుండి సంవత్సరానికి రూ.600/- చొప్పున సుమారు వందమంది విద్యార్థులకు స్కాలర్ షిప్ సౌకర్యాన్ని కల్పించారు. కులమతాల బేధభావన లేకుండా జాతి వైవిధ్య వైరుధ్యాలు లేకుండా వీరందరికీ హాస్టల్ ప్రవేశం కల్పించేవారు. ప్రాచ్య కళాశాల విద్యార్థులకు కావలసిన సామాన్లు కొనడం కోసం దగ్గరలోని 'గూడెల్లి బలరాం' కిరాణంలో ఖాతాను ఏర్పాటుచేశారు. ఏడాది చివరలో స్కాలర్‌షిప్ వచ్చాక ఖాతాను కట్టేసేలా ఒప్పందం చేసారు. విద్యార్థులకు భాషా సాహిత్యాల అధ్యయనం కోసం గొప్ప గ్రంథాలయాన్ని కూడా కళాశాల కల్పించింది.

ఇలా అవకాశాలు కల్పించటంతో ప్రాచ్య కళాశాల ఎన్నో రకాల జాతీయ, ప్రాంతీయ కార్యక్రమాలను నిర్వహించింది. ఎంతో మంది ఘనా పార్టీలను తయారు చేసింది. ఇక్కడ చదివిన ప్రముఖుల్లో డా॥ గిరిజా మనోహర్‌బాబు, డా॥ వెల్దండ నిత్యానందరావు, డా॥కసిరెడ్డి వెంకటరెడ్డి వంటి గొప్ప గొప్ప విద్యార్థులు ఉన్నారు.

వాతరంజిత వాగ్దేవతా సంచార వైజయంతికా వాగ్ధాటి నైపుణ్యాభివర్ధక సభలు :

ఈ సభలను శ్రీ వేంకటేశ్వర బ్రహోత్సవాల సందర్భంగా నిర్వహించేవారు. ఈ సభల్లో ప్రాచ్య కళాశాల విద్యార్థుల ప్రవేశం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకునేది. విద్యార్థుల చేత నాటకాలు వేయించటం, సభలు నిర్వహించటం, సంగోష్ఠులు వేయించటం, అవధానాలు వేయించటం వంటివి చేయించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసేవారు. ఈ సభలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి చెందిన భాషా పండితులు, సాహితీవేత్తలు, ఆచార్యులు పాల్గొని విలువైన సందేశాలు, సాహిత్యోపన్యాసాలు ఇచ్చేవారు.

మొదటి సభ - 1967లో ఆచార్య బిరుదురాజు రామరాజు అధ్యక్షతన జరగగా, ముదిగొండ వీరభద్రశాస్త్రి, బడాల రామయ్య, నటరాయ శర్మ వంటివారు పాల్గొన్నారు.

రెండవ సభ - ఈ సభను ప్రాచ్య కళాశాల 1968లో నిర్వహించింది. రామకోటి శాస్త్రిగారు, కేశవ పంతుల నరసింహాశాస్త్రిగారు, కె.వి.ఎన్.సుదర్శనాచార్యులుగారు, విశ్వనాథ సత్యనారాయణ వంటివారు అధ్యక్షస్థానంలో ఉండి నడపగా గుంటూరు శేషేంద్రశర్మగారు, ముదిగొండ శివప్రసాద్‌గారు, దివాకర్ల వేంకటావధానిగారు, కప్ప గంతుల లక్ష్మణశాస్త్రి, కేశవపంతులవారు, ఉత్పల సత్యనారాయణాచార్యులు, జి.వి. సుబ్రహ్మణ్యం, ముదిగొండ వీరభద్రమూర్తి, తిరుమల శ్రీనివాసాచార్య, తిరుమల శేషాచార్య వంటివారు అష్టదిగ్గజాలుగా ఏర్పడి 'భువన విజయం' అను పేరుతో సభను నిర్వహించారు.

మూడవ సభ - 1969లో నిర్వహించగా పి.ఎస్.ఆర్. అప్పారావు, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, కె.వి.ఎన్.సుదర్శనాచార్యులు వచ్చి సభను నిర్వహించారు.

నాల్గవ సభను 1970లో నిర్వహించారు. జమ్ముల మడక మాధవశర్మ, వానమామలై వరదాచార్యులు, దివాకర్ల వేంకటావధాని, నిడదవోలు వెంకట్రావు వంటి వారు విజయవంతం చేశారు.

1971లో కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, వేలూరి సహజానందం, గోవిందుని రామశాస్త్రి వంటివారు పాల్గొన్నారు.

ఆరవసభను 1972లో నిర్వహించగా తిరుమల రామచంద్ర, బి.ఆర్.శాస్త్రి వంటివారు పాల్గొన్నారు.

1973లో ఏడవసభను నిర్వహించగా కొత్తపల్లి వీరభద్రరావు, దివాకర్ల వేంకటావధాని వంటివారు పాల్గొన్నారు.

1975లో 8వ సభలు ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం, ఆచార్య ఆర్వేంద్రశర్మ వంటివారు పాల్గొని ఈ సభలను విజయవంతం చేశారు.

సభలే కాదు పాలెం ప్రాచ్య కళాశాల సాహిత్య సాంస్కృతిక కళాశాల నిర్వహణతోపాటు, సంస్కృతోపన్యాసాలు, నాటకాలు, ప్రాంతీయ సభలు, జాతీయ సభలు, అంతర్జాతీయ సభలు నిర్వహిస్తునే ఉండేది. సమర్థులైన డా॥ శ్రీరంగాచార్య, శ్రీ వింజమూరి శేషఫణిశర్మ, శ్రీ ఎం.సీతారామశర్మ, శ్రీ తెల్కపల్లి విశ్వనాథశర్మ వంటి గురువుల నియామకంలో పాలెం సుబ్బయ్యగారు వ్యవహరించిన తీరు ఎంతో గొప్పది.

పాలెం సుబ్బయ్యగారు చేసిన సేవలు, ప్రాంతీయ రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల్లో పాలెం విద్యార్థులు విజయవంతంగా చేసిన ప్రసంగాలు మరువరానివి కాని, ఈవాళ పాలెం ఓరియంటల్ కళాశాల అత్యంత దయనీయ పరిస్థితికి చేరింది. ఈ సంస్థను కాపాడాల్సిన బాధ్యత సాహితీవేత్తలు, ప్రభుత్వాలపైన ఎంతో ఉంది.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 6(2), June 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

The Architectural Designs of Mosques in Delhi Sultans : A Study

- Dr. Surepalli Venkataratnam, Faculty in History, Nizam College, Osmania University, Hyderabad.

Introduction :

Art and Architectural took a new direction in the Delhi Sulthanate period. Fergusson describes it as a combination of Arabic and Indian styles. According to Sir John Marshall the genius of both Hindu and Muslim craftsmen blended to achieve a unique genre of art and architecture during this firm. Turks preferred plenty of designs arches and domes in their places. The arches carried teaching and floral patterns. A layer with lime, sand and water base was used in construction. The Sultanate period brought to India new styles of art and architecture which were soon absorbed into the existing set up. The existing Indian styles and the new ideas had many common features. For instance both the temple and mosque had large open courtyards. Also many Temples were converted in mosques by the foreign invaders and his created a blend of Indians as well as foreign styles. In my paper important mosques during sulfonates period.

Quwwat'ul-Islam Masjid :

The Quwwawt' ul-Islam (Might of Islam) Masjid was hastily built, obviously with the material of these temples. It is surprising that Hasan Nizami, a contemporary historian, only casually made mention of this great event, and that too in a few words, that Qutubuddin built the Jami Masjid at Delhi and adorned it with the stones and gold obtained from the temple which had been demolished by elephants and covered it with inscriptions. Jami Masjid was built in the year (1191-92 A.D.) by the Amir, the great and glorious Commander of the army, Qutub-d-daulat-wa-d-din, the Amir'ul-Umara Aibak Sultani, may God strengthen his helpers. The material of 27 temples, on each of which 2,000,000 Deliwals had been spent, were used in the construction of this mosque. May God the great and glorious have mercy on him who should pray for the faith of the good builder. As it seems, the plinth of the principal Hindu shrine was selected by Aibak for the site of the proposed Jami Masjid for Plan and Plate for its conjectural restoration. The inner colonnades were also not much disturbed. Material of the demolished temples was freely utilized.

The Muslims were, however, in an extremely dangerous situation and could not afford to waste time or resources on constructing a House of prayer. The indiscriminate way Hindu pillars were used and the escape of may a figure of Hindu deities from the Muslim hammer indicate that this work was done in great haste. Aibak commissioned the builders to construct an arcade, a screen of arches, on the western side, facing the courtyard, as a facade to the sanctuary. It is not possible as Raverty noted that most skillful Mussalman artisans were employed on the construction of this Jami Masjid. Aibak had no artisans in his entourage. As a matter of fact, he had only a few non-combatants in his retinue consisting of Mullas and clerks.

Ardhai-Din-Ka-Jhompra Masjid :

Ardhai-din-ka-Jhompra Mosque at Ajmer also stands on the site of a Hindu temple the Masjid built by Aibak. When Ajmer was oc-

cupied by the Muhammedans, it fell victim to their iconoclastic zeal and was demolished. Aibak does not seem to have built this mosque as it presently stands, as it would have required tremendous exertion on the part of the builder which could have been possible only under settled and secure conditions. Aibak, thus, seems to have demolished the existing Hindu temple – reduced it to an impoverished structure, in two and a half days than having built.

The record of the original humble mosque which Aibak could have hastily assembled at the site with the material of the demolished temple. This was most probably brought into its present form by Iltutmish as is attested by the inscription on the minaret above the main arch of the screen reading. It occupies a very high plinth in the middle of a valley, surrounded on all sides by hills and thus providing an ideal place for spiritual retreat and solace. It is entirely built of yellow sandstone. The bastions at the corners of the enclosure have a curvilinear plan having receding angles, with beautiful horizontal mouldings bearing traditional Hindu designs. Pillared cloisters originally surrounded the spacious central courtyard on three sides, the sanctuary occupying the western side of it. Hindu pillars have been used in the cloisters as well as in the sanctuary. The original Hindu ceilings too were replaced at a raised level obtained by placing sets of three columns one over the other.

The Jamatkhana Masjid :

The Jamatkhana Masijid is situated in the centre of the Dargah compound at Nizamuddin, just to the west of the tomb of Hazrat Nizamuddin Sultan'ul – Auliya (1325). In its vicinity lie such eminent historical personnel as Amir Khusro and Zia's Uddin Barni. Essentially it is composed of a square nave which has a broad archway and a flanking smaller arch on either side in the facade. The same type of arches, a fringe of spear-heads, nook – shafts and even the recessed planes have been used as at the Allai Darwaza. The archway also has carved inscriptions. All are Quranic verses. The nave is covered by a single semi-circular dome. The wings, which are attached to the nave on both sides, are not similar to the nave in spirit or in details. They are plain and unadorned. No doubt, are archways, which face them, harmonise with the central archway and remain as constituents of the façade as a whole. But the side compartments have no affinity with the nave and they do not seem to have been built together, at the same time.

Jami Masjid Jahanpanah :

Muhammad Bin Tughlaq founded a new city near Siri and, in accordance with his ideals, named it Jahanpanah. It was also enclosed and had a number of gates. It was in this city that be built his own palace of Hazar Sutun (Palace of Thousand Pillars) which now had become an institution in itself, with the growth of the principles and paraphernalia of polity. It was so famous that the ladies of the harem of Timur desired too see it. Though Jahanpanah has been destroyed, its description has survived in the accounts of eye-witness. "Siri is a round city (Shahr). It buildings are lofty. They are surrounded by fortifications built of stone and brick, and they are very strong. Old Delhi also has a similar strong fort, but it is larger than that of Siri. From the fort of Siri to that of Old Delhi which is a considerable distance, there runs a strong wall, built of stone and cement. The part

called Jahanpanah is situated in the midst of the inhabited city. "The fortifications of the three cities have thirty gates. Jahanpanah has thirteen gates, seven on the south side bearing towards the east and six on the north side bearing towards the west. Siri has seven gates, four towards the outside and three on the inside towards Jahanpanah. The fortifications of Old Delhi have ten gates, some opening to the exterior and some towards the interior of the city.

Begumpuri Masjid :

Begumpuri Masjid it is known a situated in the village of Begumpur. Begumpuri Masjid situated in the close vicinity of Vijaya Mandala, is assigned to the age of Firoz Tughlaq and, popularity, it is said to owe its origin to Khan-i-Jahan Maqbul Telingani. It is a big Jami mosque of superior order. Externally it measures 307 x 295 (93.57 x 89.92 metres) with a quadruple measuring 247 x 223 (75.29 x 67.97 metres). Three sides have cloister with a gateway in the middle of each, the eastern gateway being larger than the side ones. The arcades of cloisters are protected by chhajjas on either side, their bays having cupolas on the roof, one over each. Square stone pillars have been used to support the impressive three – centred arches. The sanctuary on the west side is divided into a nave in the centre and wings on its sides which resemble the cloisters with chhajja and cupolas over them. The nave is the most important part of mosque. It has a broad high pylon containing an iwan on the façade. Tapering turrets have been attached to its quoins. This pylon masks the dome on behind it which covers the nave and thus spoils the charm of the superstructure.

The Kalan Masjid :

The Kalan Masjid popularly known as Kali Masjid, situated near Turkoman Gate in 1387 at old Delhi area also belongs to this class of ekangana mosques. The inscription on its entrance, one the eastern side, records its construction by Khan-i-Jehan Junior in 1387. It is also built on an extremely high plinth, 28' (8.53 metres) in height, which is a full-fledged storey containing cells, which can be easily converted into shops. A regular income for its maintenance is thus ensured. The entrance on the east side is approached by a high flight of steps. It is flanked by tapering turrents and the corners of the mosque have conical bastions, which are characteristic features of the architecture of this age. The external walls have a determined batter. The whole composition gives the appearance of a fortress, imposing and gigantic, towering over its surroundings. It is more imbued with a sense of awe than of beauty. The central courtyard has cloisters on three sides, one-aisle deep, composed of square bays which are roofed by cupolas. There are four arches on north and south sides each, while five on the eastern side, towards the court. The sanctuary too has a five-arched façade. It is three-aisles deep, composed of square bays, each bay formed of four arches on the four sides, vaults in the phase of transition and each one individually covered by a cupola, there being no other dome on the superstructure which thus wholly consists of cluster of these cupolas. This does not make up an impressive superstructure. The arches are protected by a rotating chhajja towards the court. Square stone pillars have been used which are double at the comers. The western wall is of rubble and mortar, plastered over.

The Khirki Masjid :

The Khirki Masjid is exactly square against

the plan of the Kalan Masjid which is rectangular. This has facilitated a geometrical division of the whole lay-out into four equal square quarters, having four square courts each 30' (9.14 metres) side. As against the two main aisles crossing at right angles and a three-sides deep sanctuary of the former, the Khirki Masjid has three aisles on all sides and also running through the middle around the four courts, thus there being technically no such architecturally marked division as a sanctuary. All sides are equal. Proportionately it is more covered than the former. It is built on a lofty substructure about 10' (3.02 metres) in height. The mofing system also marks a deviation from the former. The whole interior has been, though, divided into square bays supported on double stone pillars, being four at the corners, all these bays are not roofed by cupolas one each as is the case at the Kalan Masjid. Instead, the aisles cupola-roofs on the corners of the mosque, on the middle of each of the four sides and in the exact centre nine in each case. Thus, it would be seen that out of 25 divisions of the terrace, four in the middle are open-through courts, 12 have flat roofs and 9 have cupola roofs, nine in one set there being 81 cupolas in nine sets on the superstructure.

The Atala Masjid :

Three mosque of Jaunpur belong to the reign of Ibrahim Shah Sharqi, the Atala Masjid, which is the most beautiful of the Jaunpur mosques and which was begun by Firoz Tughlaq in 1376 and finished by Ibrahim in 1408, the Khalis – Mukhlis Masjid and the Jhanjhri Masjid. The last two are now ruined. The Khalis-Mukhlis Masjid is built on the site of a Hindu temple. It is an extremely simple structure with a domed hall faced by a pylon which is the distinctive characteristic of the Jaunpur mosques and the wings. Only the pylon of Jhanjhir Masjid has survived. Both these mosques seem to have been built C. 1425 A.D.

The Atala Masjid stands on the site of a Hindu temple which, as its name fairly signifies, would have been the temple of Atala Devi. Firoz Tughlaq's initial attempts to convert it into mosque so vehemently provoked the Hindus of the neighbourhood that the project had to be given up. Ultimately, however, it was fully converted during the reign of Ibrahim Shah Sharqi. Large-scale Hindu material – pillars, brackets, lintels and flat-ceilings – has been used in its reincarnation. Essentially it belongs to the ekaguna class having a central courtyard with cloisters on three sides with gateways, one in the middle of each side the eastern one being the largest, and sanctuary on the west. The cloisters are five – aisled and double –storeyed formed of square pillars, bracket-corbels and flat-ceilings of Hindu extraction. Entire construction is in grey sandstone and granite. The sanctuary consists of the nave and wings, each wing composed of an oblong room and two low rooms in two storeys in each corner. Double shafts of pillars have been in these wings to bring about a high ceiling which is supported on beams resting on bracket corbels which project from the capitals. This is essentially the trabeate system of the Hindus. Each wing has a small pylon in the centre of its façade, concealing a dome behind it, with arched niches having a fringe of flower – buds and ornamental panels.

The Lal-Darwaza Masjid :

The Lal-Darwaza Masjid was built during the reign or Mahmud Shah Sharqi 1440-56

A.D. It closely follows the plan of the Atala Masjid, though it has been conceived on a much smaller scale. It has been built on a raised plinth and the eastern gateway accordingly has a series of steps. It has also been built largely with the appropriated Hindu material consisting of pillars, lintels, bracket-corbels and flat-ceilings. Though the details have been simplified, its features have been refined. Thus, cloisters are only two-aisles deep and single-storeyed. The nave and wings of the sanctuary and are four-aisles deep. Double shafts have been used to obtain a high ceiling which is altogether flat. There is only one dome, over the nave but here too no squinch has been used; instead diagonal massive beams have been employed on the pattern of the Jaina mandapa to convert the square hall into an octagon above. The whole construction is in grey sandstone and granite. Omamentation is chiefly in carved designs consisting of typically Hindu motifs as lotus, and geometrical patterns. The Islamic talisman for Strength the Victory has been abundantly depicted on mihrab and arched niches. A panel over the principal mihrab also bears, curiously, a heptagonal motif. The ogee curve in these arches is significantly noticeable. This form is altogether different from the typically Islamic arch of pointed and three-centred conformation. The pylon, which is used here as characteristically as in other mosques of Jaunpur, is 48'-6" (14.78 metres) high and measures 49—9" (13.64 m) in width at base and 43'(13.11 m) at the top thus having batter of 10½ (26.67 cm), on either side. It also constitutes the most effective part of the façade and in fact of the whole mosque and, like its predecessor, conceals the dome equally conspicuously.

